శ్రీ

శ్రీరామార్పణమస్తు.

సంగీత జగన్మోహినీ నాటకము.

పామర్తి బుచ్చిరాజుచే

రచియింపఁబడి ప్రచురింపఁబడియె.

మొదటి కూర్పు 1000 ప్రతులు.

రాజమహేంద్రవరము.

ప్రాన్ ఇండస్ట్రియల్ మిషన్ ముద్రాక్షరశాలయందు

ముద్రింపఁబడియె.

1912

అంచెకూలి గాక
వెల 12 అణాలు.

అత్యంత పవిత్రుడును, సకల ప్రాణిప్రియుడును,

సర్వశక్తుడును, సర్వవ్యాపకుడును, సర్వసామాన్యుడును, అగు

శ్రీరామ దేవునకు,

గంగిరెడ్డి బ్రహ్మయ్యగారి స్వర్గసౌఖ్యమునకై

మిక్కిలి భక్తియుక్తముగా

వాని సూతిసూతి

గ్రంథకర్తవలన,

సంకితమొనర్పబడియెను.

TO

The most sacred, beloved, omnipotent,

omnipresent and omniparity

GOD SREE RAMA,

FOR

Gangiredla Brahmayya Garu's eternal bliss

THIS WORK

is

most reverently dedicated

by his grandson

THE AUTHOR



Photo by N. RAMAROW.

Gamarty Butchiraju.


జననము: విరోధినామ సం॥ ఫాల్గుణ శు ౧ గురువారం

Date of Birth: 20th February 1890

శ్రీ

శ్రీరామార్పణమస్తు.

సంగీత జగన్మోహినీ నాటకము.



పీఠిక.

ఆర్యులారా! భాషాభిమానులారా!

చిన్ననాటనుండియు నది యేమియో యాంధ్రమున నాకధికాభిలాషనై యుండె. దానం జేసి నేను శృంగారాది కావ్యనాటకంబులు జదువఁజొచ్చితి. ఇట్లే నైదవఫారము [V. Form] లోఁ జదువుచునుండ నొక కొన్ని దినములు మహారాజశ్రీ వఱాది సుబ్బారాయాంధ్రోపాధ్యాయుఁడుగారు పాఠకుల కవశ్యమగు ఛందశ్శాస్త్రమును గొంత చెప్పియుండిరి. అయ్యది శ్రద్ధతో నాలించి యప్పటి నుండియు నేను నాయల్పజ్ఞానముతోన దానదీనఁబద్యములల్లుచు నాగురురాయని కగుపఱ్చుచు వచ్చితి. అనంతరము కొంత కాలమునకు 1909 వ సం॥ అక్టోబరు మాసంబున నొక్కనాఁడు గౌతమీతీరంబున నేను నామిత్రరత్నంబులతో సుఖాసీనుండనైయుం ప్రసంగవశమున నా నెచ్చెలి శ్రీయుత మానాప్రగడ వేంకటనరసింహారావు నాతోఁ జెలికాఁడా? మానవతీచరిత్రంబునంగల దొంగలభాగము హాస్యరసమొలుకునట్లు గ్రామ్యమున వ్రాయుము చూతమన సరియే యని మరునాఁడే నిందుగల చతుర్థాంకము పంచమరంగము తుదివరకు వ్రాసి వానియొద్దం జదివితి. అది విని యాతఁడు సోదరా? ఐన నది యెట్లుండునో చూతము ఇది యొక కల్పితకథానాటకంబునం బొందుపర్చి పూర్తిగ వ్రాయుము పాత్రమంతయు ననబాల్యకౌతూహలంబున నాయసమగ్రత నైనఁదలఁపక దీని వ్రాయఁదలఁచితి. ఇందలి తొలిరంగమును రచించితి. కాని ప్రవేశపరీక్షకేఁ జదువవలసి యుంటచే నాకాతరుణము వ్యర్థపుచ్చ

నిష్ఫలోదమని దీని నొక మూలఁ బెట్టితిని. అనంతరము కార్యావసరంబున దీని నే నం
టనంటకుండఁగాంచి శ్రీయుత చిలకమఱ్ఱి చిన వేంకటకృష్ణమాచార్యుఁడను నామి
త్రుఁడు నీరీతి నుపేక్షించుట యుచితము గాదు. తప్పక యీ సెలవుదినముల నిది ముగిం
పవలయునని ప్రోత్సాహింప నాతని కోరిక ప్రకారంబున నేను దినంబున కొక్కొక
టియు రెండు మూఁడును రంగముల వంతున వారము దినములలోఁ ద్వితీయాంకము
నకుఁ దక్కుఁడ కొన్ని చిన్నచిన్ని భాగములును దక్క మిగిలిన దెల్లయు వ్రాసి
వినిపించితిని. అంత సావధానచిత్తులై నాస్నేహితులు నాపొత్తమున దోష
ములు గలవు లేవు అనియైన గణింపక నన్ను బురికొల్పుచునే యుండిరి. ఐనను
మాతామహుని మూలమునకుండే విడిచియుండుమి నొంటరినై యుంటిమిఁ గ్రంథ
గాయము లలవాటునసే దీని ములుల యున్నది కట్టివెట్టి మూలఁబెట్టినయ్యె. నాసంగ
డీల యాకాలతికి నెంచింపనయ్యె. ఐనను వారలు విసువుఁ జెందక తమతమ
గ్రామంబులనుండి సఖుండా? నాటకము పూర్తియైనదని వినిపింపఁదలంపక యుం
టివా? కూనఁగాసి నక్కలవాలోనట్టుమా? యనుచు నుత్తరములు వ్రాయుచుండిరి.
గాంగా అంతవడిన భాగంబు లేను దీర్చి 1911 సం॥ ప్రారంభమున నాగురుగారాయండు
వద్దాది సుబ్బారాయని హస్తపద్మంబుల నిడితిని.

ఆహా ప్రియసఖుల ప్రోత్సాహబలము ఎట్టి దుర్బలులనైన నెట్టి దుస్సాధ్య
మునైనఁజేయ సమకట్టించును గదా? ఇట్టి యపారకృపాపారావార హృదయులు
నాచిరతర స్నేహితులు శ్రీయుతులు మామిడ్రగడ వేంకటనరసింహారావు, చిలక
మఱ్ఱి చిన వేంకటకృష్ణమాచార్యుఁడు, ఆమంచి హనుమంతరావు, వేమూరి శివరా
మయ్య, బలిజేపల్లి లక్ష్మీనరసింహమూర్తి, బలిజేపల్లి కుటుంబరావు, ఖండవిల్లి రామ
చంద్రరావు, టంకసాల శేషగిరిరావుగారు మున్నగుఁగలవారికిని, నాయందుగల
పుత్రవాత్సల్యంబున నవ్యయానందంబున నీగ్రంథంబునందందు కప్పవడిన తప్పులొప్పు
లుగమార్చిన గురువరునకును బూర్ణాయురారోగ్య ధనధాన్య కనక వస్తువాహనసంప
త్తులు ఇచ్చి సంతోషసాగరంబున నోలలాడింపఁ జేతులుకట్టి యాశ్రీవరుని, ద్రౌపదీ
మానరక్షకుని, గరివరదుని, కుచేలాత్మసఖుని, సదా స్తవ మొనర్చుటదక్క ప్రత్యు
పకారమే నేమియొనరుపఁగలను.

కరుణామయులగు చదువరులారా? జ్ఞానమో యల్పము; ప్రాయమా యిరువది
వత్సరములు; అనుభవమా నాస్తి; వంగడమా నాలుగవది; విద్యార్థిని; పొత్తమునఁ

బహుమైన విషయములందోన నాశాస్త్రము పూర్ణము. అహో? ఇందు తప్పులుదప్పులుగఁ బడి యుండక యెట్లుండును. ఐనను దీని కంతయుఁ గారణ మానా నోటఁబలికించిన వాణియే గాని యేనుగాను. కాన దీనన్న యెడల గుణములనె గణింప సర్వజ్ఞులు ప్రార్థితులు.

కం॥ ఎఱుఁగను ఛందోశాస్త్రం
బెఱుఁగను వ్యాకరణమింత ♦ గానియుమఱి నే
నెఱవగు పా ములు జదివి
యెఱుఁగనయిన దీని నే స ♦ హించితి న్రాయన్

కావున

ఉ॥ అవమతముఁగనంబరుష ♦ కాత్మజువోలె మదిందలంచి నా
కవనమునం బ్రయోగములఁ ♦ గానఁగనయ్యెడు తప్పులేర్చి నా
కవిరళభంగిఁ దెల్పుఁడవి ♦ యన్నియు రెండవకూర్పునందునే
సవరణజేసికొందు బుధ ♦ సత్తములార! యనుగ్రహింపరే

ఈనాటకమున వచ్చు పాత్రముల పేర్లు.

పురుషులు.

జయంతుడు:—పాంచాలనాథుడు; కథానాయకుడు

సుబుద్ధి:—పాంచాలనాథుని మంత్రి

విక్రమసింహుడు:—సింధుప్రభుడు

ధనపాలుడు:—శ్రీనగరపుర వైశ్యుడు

ఇద్దరు రాకొమరులు:—కాశ్మీర రాట్పుత్రులు

సుధర్ముడు:—నేపాళ భూపాలుని ప్రాడ్వ

సుబ్బావధాన్లు — పాంచాలపుర
వెంకావధాన్లు — బాడబులు

యోగి:—జయంత జగన్మోహినీపాణిగ్రహణ సంధానకర్త

బల్లిగాడు:—జగన్మోహినిని చిక్కులు పెట్టిన చోరుడు

స్వామిగాడు:—ధనపాలుని సేవకుడు

స్త్రీలు.

జగన్మోహిని:—సింధురాజు కొమరిత; కథానాయకి

చిత్రరేఖ — పంచాలపురియువతులు
మంజువాణి — జగన్మోహిని చెలికత్తియలు

గుణవతి:—నేపాళపాలకుని పట్టి

ఇంకను సందర్భానుసారముగ నిద్దరు ముగ్గురు పురుషులు సేవకులు వత్తురు. అయిన నీనాటకమాడ పన్నిదరు చాలుదురు.

చాలుచాలు నుడులు నునే ♦ సందియము నొందగ నలుగడంత యము

నటి:—బళీ! బళీ!

మేలమాడుటకు నన్ను బిలచి ♦ మూసన్న మందు మానిదేల

సూత్ర:—మేలమాడుటకును గాదు ♦ నాలితో నిన్ను టరుగ బిలచుట

నటి:—ఏలనన్ను టరుగ బిలచితిరిట

సూత్ర:—తాళితాళు నెప్పెదనో వాను

నటి:—జాలమేల తెల్పుడు వేగ రా

సూత్ర:—బాలనేల తెల్పెద నిదిగో [అని సంకేతపూర్వకముగ నాగకొనను]

నటి:—[భర్తృ మొగము జరికించి] నాగుబాగ నగుమంచిగా నా కెలఁగింపక

మెలుమేలు తెల తలపోలుతె నినావా ♦ మేలమాడుటకుఁ బిలచితివి

[అని ముఖము త్రిప్పుకొని పోవును]

సూత్ర:—చెలీ! త్వరపడేవు [అని దండను చేసి పట్టును]

నటి:—ఊఁ చాలును మీ నగలయు నన్ను విడుపుఁడు [అని దండను విదల్చుకొనఁ బోవును]

సూత్ర:—ప్రియసఖీ! ఇంత తొందరపాటేల?

మేలినాటకము నాడఁబిలచి ♦ మెలతనన్ను టరుగ బిలచితి

నటి:—[చిరునగవున] ఈ వాక్యము తొలుత నే వచింపరాదా?

సూత్ర:—ప్రమదామణీ! మీయాడువారి యోర్పెంతయో చూతమనియిట్లొనరించితి.

నటి:—అవునవును ప్రత్యక్షప్రమాణమైకనఁబడు మీ పురుషు తాళిమి యెరుకయు స్త్రీ జాతికుమ నెఱుంగ నెంచితిరి కాఁబోలు?

సూత్ర:—నటీ! నీవింతకు నెఱజాణవు గదా? నీవచించిన తెఱంగున నీసభ్యులోర్పు వహింపమియే నీసహాయమపేక్షించితి.

నటి:—ఓర్పుగల్గిన మగవారికి మా మగనాలి తోడేల?

సూత్ర:—మాటలకేమిలే కర్తవ్యమాలోచింపుము

నటి:—కర్తవ్యమేమి?

సూత్ర:—అప్పుడే మరచితివా? కాదుకాదు నాచేమటల చెప్పింపవలెఁచితివి కాఁబోలు, అయినఁ దప్పేమి మటల తెల్పెద వీనులొగ్గి వినుము. నేఁడీ

చాలు చాలు నునుపు కునుకే ♦ సందియము నొందగ నలిగించకుము

నటి:—బళి! బళి!

మేలమాడుటకు సమ్మతి ♦ మానక పొందుము నా నవల

సూత్ర:—మేలమాడుటకును గాను ♦ నాలతనిన్ను టకుం బిలచితి

నటి:—ఏలనన్ను టకుం బిలచితివి [illegible]

సూత్ర:—తాళితాళి తెల్పెదనో [illegible]

నటి:—జాలమేల తెల్పుము వేగ మా

సూత్ర:—బాలనేల తెల్పెద సరిగా [అని పాండిత్యము నాగరికముగ]

నటి:—[కోపముగను బలికెంచి] [illegible] నాకు తెలియగింపక

మేలు మేలు [illegible] నాలతనిన్నాను ♦ మేలమాడుటకుం బిలచితివి

[అని ముఖము త్రిప్పుకొని పోవును]

సూత్ర:—చెలీ! త్వరపడకుము [అని చెంగుపట్టి పట్టును]

నటి:—ఊఁ చాలును మీ సరసము నన్ను విడువుఁడు [అని చెంగును విడిపించుకొనఁ బోవును]

సూత్ర:—ప్రియసఖీ! ఇంత తొందరపాటేల?

మేలినాటకము నాడించలంచి ♦ నాలతనిన్ను టకుం బిలచితి

నటి:—[చిరునగవున] ఈవాక్యము తొలుతనే వచింపరాదా?

సూత్ర:—ప్రమదామణీ! మీయాడువారి యోర్పెంతయో చూతమనియిట్లొనరించితి.

నటి:—అవునవును ప్రత్యక్షప్రమాణమైన కనఁబడు మీపురుషు లెట్లేమి యెఱుఁగుదురు స్త్రీజాతికుమ నెఱుంగనెంచితిరి కాఁబోలు?

సూత్ర:—నటీ! నీవింతకు నెఱజాణవు గదా? నీవచించిన తెఱంగున నీసఖ్యలోర్పు వహింపమియే నీసహాయమపేక్షించితి.

నటి:—ఓర్పుగల్గిన మగవారికి మా మగనాలి తోడేల?

సూత్ర:—మాటలకేమిలే కర్తవ్యమాలోచింపుము

నటి:—కర్తవ్యమేమి?

సూత్ర:—అప్పుడే మరచితివా? కాదుకాదు నాచేమఱల చెప్పింపఁదలఁచితివి కాఁబోలు, అయినఁ దప్పేమి మఱల తెల్పెద వీనులొగ్గి వినుము, నేఁడీ

మనంబు లానందాంబుధి నోలలాడ లలిత మృదు మధుర వచోదాయకంబగు నాటకమే దేనిఁ బ్రదర్శింపవలయు. అట్టి సంతోషాజనకంబగు నవీన నాటకము స్ఫురణకుఁ దెచ్చుటయే కర్తవ్యము.

నటి:— నాథా? నీపలుకు లాశ్చర్యజనకములగుచు నుండె

జంఝూటిరాగము: రూపకతాళము:

వేరెనాటకములకై యహా ♦ వెదకుచుంటివా
ఆరయుము నీకెగోచర ♦ మానుప్రియసఖా 1
పచ్చపట్టునణంగఁ ద్రొక్కు ♦ పచ్చికయనెడు
పచ్చచీర కట్టికనుల ♦ పండువుగాఁగన్ 2
భ్రమరాళియనెడు నీలకురుల ♦ భారముతోడన్
కమలంబులనెడు కన్నులతోఁ ♦ గనకనాసతోన్ 3
శుకపికశారిక రవముల ♦ సొంపుపల్కులతో
వికసితసుమతావి మేను ♦ బ్రిదులు తావితో 4
పలువన్నెలతోఁ జిన్నెలతో ♦ బాలప్రాయముతోఁ
బాలుపోగు జవ్వంతురాముఁ ♦ బోలుసొంపుతో 5
జగానమున్న జాగచోరులఁ ♦ జాలవేచుమన్
జగన్మోహిని నాం భుని పిలసిలు ♦ సమ్మోదమున్నన్ 6

సూత్ర:— వహ్వా! తరుణీ! బహుబాగుగ జెప్పితివి నీ కుశాగ్రబుద్ధి కెంతయు మెచ్చవచ్చుఁ గదా!

నటి:— ఆర్యా! నేనేమి తెలుపుదును చెప్పుత

సూత్ర:— జగానమున్న జాగచోరులఁ ♦ జాలవేచుమన్
జగన్మోహిని నా భుని పిలసిలు ♦ సమ్మో సమ్మోనన్

అని నుడివితివే దానినే మనమీరోజు ప్రదర్శింతము.

నటి:— ఏమీ జగన్మోహిని నాటకము నాఁటకు నొకటి రచియింపఁబడెనా? నాథా! ఆకవి నామధేయ మేమి?

సూ॥ :—కాంతామణీ! ఈకవి యొక్క యోతితేటిన పండితుఁడు కాఁడిదియే ప్రథమ ప్రయత్నము. అయినఁ జెప్పెద నాలింపుము.

॥ గంగాధరుని కటాక్షములుపైఁ బ్రసరింప
గిరిపుత్రి ప్రేముడి చెలఁగు కతన
రెచ్చుఖిలులఁ పాలి రిపుఁడు హరికృప నొం
ప్లెకుసిరియొసఁగెడి లక్ష్మికరుణ
బ్రహ్మ ప్రసాదము ప్రాప్తిచేకురుటఁ బ్ర
హ్మాసతి యనుబరమ సుచరిత్రి
యాదిమాంబకును శౌర్యయుతుఁడౌ నాగనా
ఖ్యునకును వ మొందినట్టి

ఆ॥వె॥ కూర్మిబిడ్డ జనకు గోత్రోద్భవుఁడు సుకవి
తుచ్ఛులయొడనుదన యిచ్ఛవింత
కోమన లేకయుంచి గుణులనోనర్చువాఁ
డు గురులఁగని మ్రొక్కెడి గుణగణుఁడు
కుతుక మానసమున సతతమాశ్రితులఁగా
పాడు గంగిరెడ్డి వంశవిధుఁడు

నటి:—మనోహరా? గంగిరెడ్డి బ్రహ్మయా ఁడా?

సూత్ర:—అవునాతఁడే యాతని నెఱుంగనివా వ్వరు
మహీఁదనువుతొఁ అగిన మానఘనుంసుకీ
ర్తివరుఁడనఘుఁడు

నటి:—కట్టా! అది యెప్పుడు?

సూత్ర:—హూణశకము 1909 వ సంవత రము మేయినెల ఒకటవ తేదీకి సమమైన సౌమ్యసంవత్సర వైశాఖశు ఏకాదశ స్థిరవారమున

మ ల వసుధ జల
బుద్బుదజననములు పొందకుంటకునుల
చ్చిమగనికి ఘనునకుఁ జిన్మయునకు
రామునకుఁ గృతినిడి పామర్తి బుచ్చిరా
జు రచియించె రమణి సురుచిరముగ

నటి:—ఏమి? ఆతని దౌహిత్రుఁడా యీకృతికర్త?
సూత్ర:—ఔను

ఉ॥ తాతను నెమ్మనంబున న ♦ తంబును దాస్మరియించుచుంటకున్
నీతిఁదొలంగి సజ్జనుల ♦ నిందకుఁ జోటునొసంగకుంటకున్
వ్రాతల నేర్చినట్టి*వ॥సు॥ ♦ రాయని శిష్యుఁడు బుచ్చిరాజె యీ
నీతులుగల్గు పాత్రమవి ♦ నీతులు నీతులు నేర్చి వ్రాసెనూ

నటి:—పాపము పుట్టిననాటనుండి పోషించి పెద్దఁజేసి విద్యాసుబుద్ధులు కలిపిన మాతామహున కిట్టులైనఁ గృతజ్ఞత నెరవేర్ప నెంచెఁగాఁబోలు నీబుడుతఁడు
సూత్ర:—అట్లనే చూఁడు మంత్రిశేఖరుఁడగు సుబు యెడఁ దనను పోఁరక్షించి గద్దెపై నిడినందునను జయంతమహారాజెట్టి గౌరవ— గనంబుగచుచు నున్నవాఁడో వినను

తే॥గీ॥ ఎన్ని యున్నను మోదము ♦ సున్న నరున
కందుమారుఁ బోలునవవ ♦ యన్యు—నకిఁక
నెన్నఁదరమె యేరికినైన ♦

అది యెటు చేయరనందువేమో యేదియాడుటకు నెలుంగక చింతిలిన నాకు నాటకము నొకటిఁ దెలిపి నీవామోద మొడగూర్పవా? అట్లనే

నిన్నుఁబోలి
వలచివలపించు చెలి యుండ ♦ వలయుఁగాక

నటి:—అట్టి చెలి లేదుకావున నీరాజున కెల్లప్పుడుఁ జింతయే కాఁబోలు?
సూత్ర:—అయో మరచితి విచారమేల? నేఁడు పేరోలగంబున రత్నసువర్ణ ఖచిత సింహాసనంబున జనానందంబుగఁ గొలువుతీరియుండును. ప్రసంగవశమున నటకుఁ బోవనున్నకాలము మఱచితి. నీవిఁక లోనికరుఁగుము నేనేగెద.
నటి:—చిత్తము. [ఇరువురు చెటియొకవైపున కరుఁగుదురు]

ఇది ప్రస్తావన.

---

*వ॥సు॥ [రాజమహేంద్రవరపుర రాజకీయ కళాశాలాంధ్రోపాధ్యాయుఁడును వేణీసంహారాది గ్రంథకర్తయునగు వడ్డాది సుబ్బారాయఁడుగారు]

శ్రీ

శ్రీరామార్పణమస్తు.

సంగీత జగన్మోహినీ నాటకము.

ప్రథమాంకము — ప్రథమ రంగము.

పాంచాలమున జయంతుని యాస్థానము.

[ప్రవేశము:—జయంతుఁడు; సుబుద్ధి;]

జయం:—మంత్రివరా!

సీ॥ తల్లిదండ్రులు పసితనమునందునఁ బోవఁ
బితమాత్రకొఱలేక పెంచినావు
ప్రభులోటు లేకుండఁ బ్రజలనెల్లర నీవు
సిలుగులు బాపి రక్షించినావు
రాజ్యంబునకుఁ గీడు రాకుండుటకుఁ గాను
శత్రువర్గమునెల్ల జఱచినావు
ప్రజలెల్ల సౌఖ్యంబుఁ బడయఁగా బాటలు
వనములు పెక్కేర్పఱచినావు

తే॥గీ॥ కరుణావిద్యాసుబుద్ధులు కఱపినావు
పట్టణములెల్ల బహుబాగు పఱచినావు
నలువ చిలువలకైనను దలఁప నీ వ
రగుణములు పొగడను లేదరసిన లావు

సుబు:—రాజకుమారా? నీవింతగాఁ బల్కుటకు నాయందెక్కుడేమియు లేదు. మీవల్ల జీవించుటచే నేఁజేయవలసిన కృత్యముచేసితి.

జయం:—సచివాగ్రణీ? అట్లనకుము

ఆ॥వె॥ న్యాయవంతులైన నన్యాయమొనరింత్రు
ధనము దక్కునంచుఁ దలఁతురేని

ఇంతియే గాక

ధనము గలిగినను ♦ దక్కదు సౌఖ్య
మింక నధర్మ్మత్రి ♦ నేమి చెప్ప

ఇయ్యది యబద్ధమా? మనము మన కన్నులారఁ [illegible] చూచుచునుండ లేదా.

సుబు:—సత్యమే. అయినను న్యాయాన్యాయంబుల విచారింపవలదా? ఒరులకుం గీడొనరించిన దైవము తమ్ముఁ దండించును గనుకనే [illegible] వలదా? కతిపయహృదయులకు ధనాపేక్షచే నిట్టులుం [illegible] గాక యనుమానములు పెక్కు- [illegible] గదా?

జయం:—పాలింపఁబడు [illegible] సత్యవంతులము గాని దురాచారాత్ములగు దుష్టుల కట్టి వివేకంబుండునా! ఇట్టి యన్యాయముల నెన్నుటకుఁ గష్టమే గదా? మఱియు "రాజ్యాంతే నరకం ధ్రువమ్ము"ని పెద్దలు శాసించిరి.

తే॥గీ॥ రాజ్యసుఖములు మనుకొని ♦ రంజిలి తుద
నరకవహ్నిని బడుటకే ♦ న్ని నిముసంబైన
మన సుఖమే మేలని తలఁతు ♦ మనమునందు
కాసవోలుతఁ గష్టంబు లే ♦ కలుగ నిమ్ము

సుబు:—[చెవులు మూసికొని] హరిహరీ? గాపమా! ఏల యిట్టి యమంగళవాక్యము లాడుచు నుంటివి? నీ వె వంటివారుఁ గాననంబున నుండఁగోరినఁ బ్రజలం బాలించు ప్రభువు లెవ్వరు. దైవ మెవ్వరి కెట్లు విధించిన నట్లొనర్పక యితర మొనర్ప నరులతరమా? అదియునుం గాక

తే॥గీ॥ బాలుఁడవుగాన నెఱుఁగక ♦ పల్కుచుంటి
వెంద రెందఱు రాజ్యంబు ♦ లేల లేదు
వార లేరైన నిట్టివి ♦ చారమునకుఁ
బాత్రులై రేమొ తెల్పు భూ ♦ పాలతనయ

జయం:—సుబు ? నేనేమంటిని? అన్యాయ మొనర్చుచు రాజ్యమున సుఖపడుట కన్న నడవుల జడదారినై యిడుమలు పడుటయే కడు శ్రేయస్కరమని నుడివితి దాని కింత వగపేల నీకు?

సేవ:—[ప్రవేశించి] మహాప్రభూ? తమ కడకు రా నొక భిక్షుకుఁడు ద్వారమున వేచి యున్నాఁడు. దేవర శెలవైనఁ బ్రవేశ పెట్టెద.

జయం:—[మంత్రితో] అమాత్యవరా? అతఁడే నిమిత్తమై యిటు వచ్చియుండెనో? కానిము తెలసికొందము. తినఁబోవుచు రుచులడుగ నేల. [సేవకునితో] సేవకా వానిని నిరాటంకముగ లోనఁ బ్రవేశ పెట్టుము.

సేవ:—చిత్తము. [నిష్క్రమించుచున్నాఁడు]

జయం:—మంత్రిపుంగవా? వాని కెట్టి యిక్కట్టులు ప్రాప్తించెనో లేనిచో నాతఁడియ్యెడకు రాఁబనియేమి? కావున నే

తే॥గీ॥ ప్రజల ప్రజలనువోలె కాఁ ♦ వంగవలయు
వారివారి యిక్కటులెల్ల ♦ బాపవలయు
నట్లుగాక స్వలాభమే ♦ యరయుచుండు
రాజునకు బిరుదులేలను ♦ రాజ్యమేల

[ప్రవేశము:—భిక్షుకుఁడు పాడుచు]

హిందూస్థానీసురట రాగము: రూపక తాళము:

అహా! నేఁడరసితిని-జోహార్-జోహార్-జోహార్
మహా-రాజా-జోహార్ 1
కన్నులకు నానందము ♦ ఘటియిల్లెనుగా
మన్ను-తేఁడ-మన్నిం-పుమా 2
కాంచితి మిమునా-కబవ్వుదీఁగను-గన కాసనమునను
కాంచ-నాంగా-పంచ-శరరూప 3

మేదినీవరా? నాదియొక్క చిన్నిమనవి గలదు శ్రద్ధతో నాలింపవేడెద. మీజననమాదిగఁ గొన్ని నాళ్ళవరకు మీదాస దాసీజనములు మిమ్ము నే పీడయుఁ బొందకుంటకుఁగాను గొన్ని నాణెములు ముడివైచి దిగఁదుడిచి సౌధమున కావలఁ బారవైచుచు వచ్చిరి. అది కని నేనాకాసుల గ్రహించుచు వచ్చుచు నుంటి. దాన నాదారిద్ర్యమొక్కింత నన్నుఁ బాసె. అందునకుఁగానో ధరాధిపా? నాశక్తి చాలినంత పర్యంత మొక సంగతి మీకెఱింగించి ప్రయత్నించి ఋణవిముక్తుఁడఁగా నుంటి.

ఉ॥ ఒక్కటి తెల్పవచ్చితిని ♦ నో నరనాథ! ధరిత్రి నింక మీ
కొక్కటి లోటు గల్గె నది ♦ యున్నను లోపము తీఱదేదనన్
జక్కని చుక్క నొక్కతెను ♦ జాయగఁ జేకొనుచే సుఁడీ

అట్లు చేయ నాకేమి లాభము నా విచారము మెండగుటకా యనెదరేమో కాదుకాదు. ఆ నారీరత్నము

సదా

చక్కెరమాటలం దెలిపి ♦ శ్రాంతినిదో లెడు సౌఖ్యమిచ్చెడున్

సుబు:—[తనలో] బళిరా? ఈతనికి నాయూహయే స్ఫురించెను.
జోగి:—ఆమె యెక్కడ లభించునందురా తెల్పెద వినుఁడు

కం॥ కంటెని బలుమాఱును నే
నొంటరిగా నొక్కయువిద ♦ నుర్వీనాథా!
తుంటవిలుకానినైనన్
బంటునుగాఁ జేయును బలు ♦ పలుకులి కేలా

సుబు:—వహ్వా! అట్టి కలికియే లభించిన నిఁకఁ గొఱంత యేమి?
జోగి:—మఱియు

మ॥ మొగమా చంద్రునిగన్ను లాతొగలనా ♦ మోవిక్షుమాధుర్యము
న్నగవా వెన్నెల శంఖమున్గళము స్వ ♦ ర్ణంబున్ శరీరాభయున్
గగనంబున్నడుమూరులాకదళి చు ♦ క్కల్ గోరులుం గేరెడున్
దగుదీవా పెకు నాపెనీకునుదగున్ ♦ దథ్యంబు రాజోత్తమా

వేయేల?

ఉ॥ చూడఁగ లేదు నేనెచట ♦ సుందరిఁ బోలెడు ముద్దుగుమ్మలన్
జూడఁగలాఁడనంచు మది ♦ సుంతయు నెంచను రాజశేఖరా!

జయం:—ఆలలితాంగి యెవ్వతెయొ ♦ యాపెను గన్న జనంబు లేరొ యె
వ్వాడలనుండెనో యెఱుఁగఁ ♦ బల్కుము నామము దేది యోత్సరన్

కన్నడ రాగము: రూపక తాళము:

జోగి:— దేవా! తెల్పెద వినుఁడ ♦ ద్దేవి చరిత మెల్ల మీకు
జగతి క్షత్రియవంశమున ♦ జననమయ్యె నా ♦ మగువను
జగన్మోహిని యందురు ♦ జగమునందలి ♦ జనులెల్లరు 1

జయం:— బళిరే! పేరికిఁ దగి యుండును గాఁబోలు?

జోగి:— జనన మయిన వెనుక జనని ♦ చనిపోయెను నాటనుండి
జనకుఁడా పెను ♦ సాకుచుండె ♦ మనయూర నె ♦ మనుచుండిరి 2

జయం:— కట్టా! మాత కఱవయ్యెనా? ఐనను నాకొక్కటి తోఁచుచునుండె వినుము

చం॥ వనితను జూడకే ధర వి ♦ వాహము చేసికొనంగ రాదు చే
కొని యటుపిమ్మటం జెలిని ♦ గుందఁగఁ జేయఁగ రాదు మోహము
న్య నళినసేత్రలందుననె ♦ నాటఁగఁ జేయుచు భార్యపీడి; గా
వునఁ జెలిఁజూచుమార్గమును ♦ బూనియొనర్చెదఁ జెప్పుమెట్టులో

సుబు:— రాజపుత్రా? కడుఁ జక్కఁగఁ బల్కితివి!

జోగి:— ఏలికా? నాకొక్క యుపాయము మాత్రము తోఁచుచున్నది. కాని దానిఁ జెప్పుటకు నాకే సిగ్గు వొడముచున్నది. ఐనను దేవరకార్యమే కావున చెప్పెదను. అది యుక్తమైనచో నొనర్పుఁడు. లేనిచో నన్ను క్షమింపుఁడు.

జయం:— అట్లే. దానఁ దప్పేమి వినిపింపుము.

జోగి:— ధరావల్లభా? ఈరేయి నావెంటను మీరుకూడ నావలెనే భిక్షుకుని వేషము ధరించి వత్తురేని నాపె మీకొంటరిపాటునఁ గంటఁబడును.

జయం:— సరే నీవీ సాయంకాల మిచ్చోటికి రమ్ము. నేఁ బ్రచ్ఛన్న వేషమున నీ వెంట వత్తును.

జోగి:— చిత్తము. [నిష్క్రమించుచున్నాఁడు]

జయం:— మంత్రిసత్తమా? ఇఁక మనము కొలువు చాలింతము

[నిష్క్రమింతురు. తెరవ్రాలును]



ప్రథమాంకము:— ద్వితీయరంగము.

స్థలము:—ఉద్యానవనము.

[చిత్రరేఖ పాడుచు జగన్మోహినితోఁ బ్రవేశించును]

రాగము జంఝాటి: తాళము రూపకము.

చిత్ర:—ఎంతో ♦ వింత ♦ కాంత ♦ యీవ ♦ సంత ♦ కాలము
అంతమగును ♦ జింతలీ వన ♦ మంతయుఁ గనినన్ 1
చాల ♦ గా వ ♦ సంతు ♦ పెండ్లి ♦ లీలఁ ♦ బోలి వృ
క్షాల ♦ వ్రేలు ♦ నీ ల ♦ తల్ తోర ♦ ణాలు ♦ ప్రోలె హా! 2
బాల ♦ మేలి ♦ పూలు ♦ చాల ♦ రాలి ♦ యుండెఁగా
తలఁ ♦ బ్రాలు ప్రోయు ♦ వేళ రాల్ ము ♦ త్యాలు ♦ ప్రోలె హా! 3

జగ:—చెలీ! నీచెప్పిన చొప్పుననే యీవనము కడు మనోహరముగ నుండె [అని నడచుచు] ఆహా? ఇటు చూచితివా? ఈలతామతల్లిక

ఉ॥ బాగుగఁ బెంచి పాలకుఁడు ♦ ప్రాయము రాఁగనె యందమైన పు
న్నాగముతోడఁ జేర్పఁ దను ♦ నాతిరో! కాలక్రమంబునన్వానిన్
బాగులునోగులుం గలుగఁ ♦ బాల్పడునెంచదు వీడ

చిత్ర:— మాలతీ

బాగుగఁ గొమ్మలెల్ల నినుఁ ♦ బట్టి చరించిన వారివర్తనల్

జగ:—[ఒక సరోవరముపైఁ జూపు నిగిడించి] నెచ్చెలీ! ఇటురమ్మిటు ఇటు [అని యామె భుజముపై దన వామహస్తంబిడి కుడిచేతివ్రేలితోఁ జూపుచు] ఆకొలఁకున నొక మలినజంతువు

చం॥ పలు తెగవన్ని యల్లలుగు ♦ పద్మములోఁగల తేనెఁ గ్రోలఁగాఁ
దలఁచుచు నప్పులన్మునిఁగి ♦ తల్లడమందెడిఁ జూడుమో చెలీ!

చిత్ర:—తెలియక సాధ్య సాధ్యములు ♦ తీపగుదానిని గోరు దుష్ట జీ
వులు పడు పాట్లివే సుమి ప్ర ♦ ఫుల్లనవాబ్జముఖీ! సఖీ! ధరన్

జగః—[మెల్లఁగ వేఱొక యెడకుఁబోయి] ంగారవచోమణీ? ధీమణీ? భామామణీ? ఝుంఝుమ్మని మారుటంకార ఝంకా మున

ఉ॥ కాంచితె యెల్ల తావులను ♦ గల్గు పదార్థము తస్కరించుచున్
గాంచనగౌరవంబు సరి ♦ గాంచఁగ ఁజాలని యీ మలిమ్లుచున్

చిత్ర:—మించును మించుమేనుగల ♦ మెల్తుక మెప్పులఁ బొందునట్టి యీ
కాంచనగౌరవంబతఁడు ♦ గాంచఁగ నెంచిన చేటు మూడెడున్

జగః—(మఱియొక చోటునకుఁ దీసికొని యేగి పైనఁ జూచుచు) ఆహాహా? ఆపలుగాకు లెట్లు కక్షవహించి పోరెడినో యందరసితివా?

హిందూస్థానీ బేహాగ్ రాగము: ఆది తాళము.

ఓ మీననేత్ర యొక ♦ మీనునకై తమ ♦ మేనులు తొఱగను
బూని యుండె ర ♦ క్తాననములఁ గను ♦ మానని పోరలుకన్

చిత్ర:—బళి! బళి! కనుఁగొంటిని.

జగః—తుదకేమైనదో యెఱుంగుదువా యీ విసారము?

తెలిపెదఁ జెలి కొలఁకునఁగనవే ♦ యలలను జలములు చలింపవే

చిత్ర:—అవునవునరసితి నతివా ♦ యదిగో నదిగో నచ్చో మగువా

జగః—ఆ వనముఁ జొచ్చె నూ ♦ వాలుగంటి యీ ♦ పలుగాకుల పెను
బారి తొలఁగి వే ♦ బాములు పడిపడి ♦ ప్రాణములు వడంకన్

చిత్ర:—ఔను విసారమగుపడమి నిప్పుడు చూడు మాపలుగాకులు దీనాననములఁ బోరాటము మాని యీదారిని బోయెడిని.

జగః—తీవఁబోణీ! ఈవింతనరయుము ఈలత తన చెంత నున్న యీ లతామతల్లికను తనవంటి తీగ యని తెలియక యెట్లు దానిఁ బెనఁగొనుచున్నదో!

చిత్ర:—లతాంగీ! ఐన దానికేమి వెఱ్ఱి యబ్బె. దానితోనఁ దాను నా పున్నాగము నలముకొని శోభిల్లుచుండెను.

జగః—ఆఁగుమాఁగుము; యీకడ నేదియో కంఠస్వరము విన నయ్యెడిని.

చిత్ర:—[చెవి యొగ్గి విని] జగన్మోహినీ? అది మన మంజువాణి కంఠము గాదా?

[మంజువాణి పాడుచుఁ బ్రవేశించుచున్నది.]

నవరోజు రాగము: ఏక తాళము:

ఆహా! వనంబు మేల్ ♦ లతలతో మెండుగా ♦ సొగసుగ నుండెఁగా
పొలతుల రండు గా ♦ ధా-నంద-మొంద-నిందు-నని పిలచెడు
ధ్వనిఁ-బనుపుచు
కీరశారికలతోడన్ ♦ బూవుతావులతోడన్ ♦ తేనెసోనల తోడన్
వాతగీతములతోడన్-సొంపు-పెంపు-నింపు చుండె

చిత్ర:—[మంజువాణి కెదురేగి] చెలీ? ఏమింత యాలస్యము?

మంజు:—ఇప్పటికి తీరుబడి యైనదే

చిత్ర:—అటులా? దాని కేమి గాని మంజువాణీ? నేఁడేమియో కాని మన సఖి జగన్మోహినిమునుపటివలెఁగాక చింతచేనున్నట్టులామె ముఖము సూచించుచున్నది.

మంజు:—ఏమికారణమైయుండునో రమ్మ మనము త్వరలో దానిఁగనుగొందము

[అని నడచి వచ్చుచు నుందురు]

జగ:—[తనలో] ఆహా? ఆమారసుందరవిగ్రహుఁడు నాకు లభించునా? నాయట్టి యభాగ్యురాలిని గోరునా? ఇట్టి కలలోఁగన్న పురుషునకై యేను బరితపించుట యుచితమా? అట్టివాఁడీ భువి నిక్కంబుగా నుండునా? ఒకవేళ యుండినను ఆతండే కులజుండై యుండునో? మనోహరమగు మేడికాయంగనియుఁ దావిలేని పూవుంగనియు భ్రమించుట వెఱ్ఱితనము గాదా? రూపంబునుంబోలి గుణంబులుండునా? ఇది తెలియకయ నే నెట్లు వరింతును?

చిత్ర:—మంజు:—(జగన్మోహినిని సమీపింతురు)

జగ:—నెచ్చెలులారా? మన మీ ఛాయాద్రుమము కడ నింత విశ్రమింతమా?

చిత్ర:—మంజు:—ఆ అట్లే యొనర్తము. [అని మువ్వురు కూర్చుందురు]

చిత్ర:—[కొంత యాఁగి] ప్రియసఖీ? నామనంబు నొక సంశయము బాధింపుచున్నది. అయ్యది నిన్నడిగి తీర్చుకొన వచ్చునా?

జగ:—ఏమది?

చిత్ర:—నేఁడేమియో కాని నీముఖంబున వెల్లందనంబు తోఁచుచున్నది. వనవిహారంబొకింత యొనర్చినను నీమనంబున నలజడి యుపశమిల్లినట్లు తోఁచదు. కారణమేమై యుండును?

మంజు:—ఔనౌను చిత్రరేఖా? బాగుగా గ్రహించితివి. నాకును నేఁడీపె వదనంబారయ నట్లే కాన్పించెను.

జగ:—అంగనలారా! నన్ను హాస్యమాడు తలంపున నిట్లు పల్కుచుంటిరే గాని నాకేమి చింత?

చిత్ర:—చింతయే లేకున్న నీకిట్లుండఁ బోవుటకుఁ గారణమేమి? మఱియును బ్రతిదినము దేదీప్యమానమై వెలుంగు నీ ముఖచంద్రుఁడు నేఁడు దుఃఖజలముక్తాలంబుల మాటువడి యున్నట్లేరికి దెల్లము గాదు?

జగ:—[ఊరకుండును]

మంజు:—కాంతామణీ! ఏకోదరల వలె మెలఁగు నీ యనుఁగు చెలుల యొద్దనా నీ దాఁపరికము? ఇష్టసఖులకొకానొకపట్టున నేదియైన విపత్తు సంభవించిన నయ్యది తోడిచెలులచేఁ దీఱునని యెఱుంగవా? వేరెవ్వరికైన నీగుట్టు బయల్పుత్తుమనియా నీ యుద్దేశము?

జగ:—అట్లెన్నటికినిఁ గాదు.

చిత్ర:—కానిచో నిఁక నీ దాఁచుట లెందుకు?

జగ:—ఇందు దాఁచుట కేమున్నది? మీకును నాకోరిక దీర్చుట దుర్ఘటమే.

చిత్ర:—మమ్ముల నడిగి తెలిసికొనకయ మా కసాధ్యమని నీవెట్లెఱుఁగుదువు! మాచేతనైనంత వట్టు నీకోరిక నీడేర్పఁ బ్రయత్నింతుము. వేగిరము వాక్రువ్వుము.

జగ:—నన్నింతగా బలవంత పెట్టుచుంటివి కావునఁ దెల్పెద వినుము

ఉ॥ నిక్కము దాఁపనేల నిఁక ♦ నీరజనేత్రలరా! నిన్న రాత్రి నేఁ
జక్కరవింటినాయకుని వ ♦ సంతజయంతులఁ జందమామనున్
జక్కదనంబునందుఁ దన ♦ సాటికిఁ దేరఁగనీనివాని నా
చెక్కిలి నొక్కి మారసుఖ ♦ చేష్టలు సల్పినవానిఁ గంటినే

చిత్ర:—కాంతామణీ! ఇంత మాత్రమునకై నీకింత వగపేల? నీవు చూచిన మోహనాకారుని రూపంబు లిఖియింపఁగలవా?

జగ:—అయ్యో తియ్యఁబోణీ! నేనెట్లు వ్రాయఁగలను. ఎన్నఁడుఁ బరపురుషులఁ గన్నైన నెత్తి చూడని నన్నా నవమోహనుఁడు తమకంబునఁ దరిఁజేర్చుతఱి ముదువునఁ బరవశనై యొడలెఱుఁగక లజ్జాభయంబు లాక్రమింపఁ బూర్తిగఁగన్నైన విప్పి చూడనైతి.

మంజు:—అట్లైనఁ గష్టమే కదా? చెలీ? నిక్కముగ నిన్నా మదనసుందరవిగ్ర హుండు మారుపేరున ముంచెననియే యెంచి యుబ్బితివి కాఁబోలు [అని చిఱు నగవునఁ గ్రేఁగంటఁ నామెను జూచును]

జగ:—కలికీ! నేఁ దొలుత నే మీరిట్లు హేళన చేయుదురని లజ్జించి చెప్పనైతి. అట్టి యెడ నన్ను నిర్బంధించి యిట్లాడుచుంటిరి [నిట్టూర్పు విడచి] అహో! మిమ్మన నేల? నన్నే యనుకొనవలె లేకున్న

ఉ॥ అందని మ్రానిపండ్లకొఱ♦కఱ్ఱును జాచెడు వెఱ్ఱి ప్రాలె నేఁ
బొందఁగ నెంతుఁగా యతనిఁ♦బోల్పఁగ నింతటి ముగ్ధులుందురే
సుందరుఁడంగ నాజన ప్ర♦సూనశరుండయి నన్ను గోరునే
ముందటిబాముసందతని♦మోవికి ప్రూజలొనర్పకుండినన్

ఓయువతులారా! వేయి యేల? ఆ నవయువతీభావజుఁడే క్షత్రియుఁడై నన్ను వరింపనిచో ఖడ్గరజ్జువిషానలోదకంబులఁ బ్రాణంబులనైన వోనాడు దానఁ గాని యన్యునిఁ గోర [అని విచారించును]

చిత్ర:—ఉ॥ చింతిలకమ్మ నీవిటులు♦ చిత్తవికారము పొందకమ్మ సీ

మంజు:—

వంతను వీడుమమ్మ బల♦వంతము ప్రాణము వీడకమ్మ ఆ

చిత్ర:—

యింతటి మాత్రనే సమసె♦దే యిఁకఁజాలును జాలు దైవమా
కాంతునకై సృజింప నినుఁ♦గాక మరొక్కరిఁ బెండ్లియాడునే!

దీనికేమి కాని నే నొక్క యుపాయము దెల్పెద దానిని జేయుదమా?

జగ:—అది యేది?

చిత్ర:—నావలయు రీతి నీ భూలోక రాజశేఖరుల చిత్రపటంబులు వ్రాసి చూపెద. నీ యందగాఁడందున నుండునేమో చూడుము.

మంజు:— సుదతీ! ఇది మంచి యుక్తియే.

జగ:—మేలు మేలట్లే యొనర్పుము [ఒక్కింత సంతోషమును జూపును]

చిత్ర:—సరే యిటు చూడుము [చిత్రపలకంబుల నొక్కొక్కటిఁ జూపుచు]

సీ॥ ఇతఁడు ఘూర్జరప్రభు♦ వింతిరో యితనినా♦ యీవు గన్గొంటివి

జగ:—[మూచి పెదవి విరచి] ♦ ఇతఁడు కాఁడె

చిత్ర:—ఇతఁడు మాళవనాథుఁ♦ డింతిరో యితనినా♦ యీవుగన్గొంటివి

జగ:—[అనిష్టమును సూచించుచు] ♦ ఇతఁడు కాఁడె

చిత్ర:—ఇతఁడు విదర్భరా♦ జింతిరో యితనినా♦ యీవు గన్గొంటివి

జగ:—[అసూయతో] ♦ ఇతఁడు కాఁడె

చిత్ర:—ఇతఁడు వంగ ప్రభు♦ వింతిరో యితనినా♦ యీవు గన్గొంటివి

జగ:—[పెడమొగమున] ♦ ఇతఁడు కాఁడె

చిత్ర:—ఇతఁడయోధ్యకునాథుఁ♦ డింతిరోయితనినా♦ యీవుగన్గొంటివి

జగ:—[ఆకసముం గనుంగొనుచు] ఇతఁడు కాఁడె

చిత్ర:—ఇతఁడు నేపాళరా♦ జింతిరో యితనినా♦ యీవు గన్గొంటివి

జగ:—[నేల జూచుచు] ♦ ఇతఁడు కాఁడె

చిత్ర:—ఇతఁడు కాశ్మీరరా♦ జింతిరో యితనినా♦ యీవు గన్గొంటివి

జగ:—(చేయి నూపుచు) ♦ ఇతఁడు కాఁడె

చిత్ర:—[తనలో] ఆహా! వీరెవ్వరు కారని వచియించుచున్నదే యతఁడు మానవ రాజో దేవరాజో కదా? ఐన నామెఱింగిన వీరలఁగూడ చూపెద

చిత్ర:—ఆ॥వె॥ ఇతఁడు సింధునాథుఁ♦ డింతిరో యితనినా

యీవు గనుఁగొనినది

జగ:—[నిట్టూర్పు విడచి చెక్కిటఁ జేయిజేర్చి] ♦ ఇతఁడు కాఁడె

మంజు:—బాగు బాగు వీర లెవ్వరుఁ గాకున్నచో వేఱుగ నీకొఱ కాతని సృజింప వలెనని తోఁచెడిని

చిత్ర:—వారిరుహాక్షీ! వేఱెవ్వరు నామెఱిఁగినంతవఱకు లేరు. ఈ కడ వానిం జూడుము

ఇతఁడు మన యధిపతి♦ యింతిరో యితనినా

యీవు గనుఁగొనినది

జగ:—[సంతోషాతిశయమున దేహము గగుర్పొడువ] ♦ ఇతఁడే యితఁడే (వక్షమునఁ బటము చేర్చుకొని యదేపనిగఁ జూచుచు నానందబాష్పములనించును

మంజు:—అమ్మయ్య యిప్పటికైన మా యలజడి యుపశమించె నంతే చాలును. ఏ యొక్కసారి నీ చిత్తచోరుని నను జూడనిమ్మా. ఇదివఱ కాతని నేను చెప్ప వినుటయే కాని చూచి యెఱుఁగను

జగ:—[పటము నిచ్చును]

మంజు:—(చూచి) మేల్ మేలంగనా? నీ పుణ్యవశమున నీతఁడు నీ కంటఁబడెను. ఇతనితో నికఁ గాలంబు గడపుము సుమ్మీ క్రేఁగంటనైనఁ జూడవు కాఁబోలు! ఒడిని బ్రతిమ నిడుకొని పుడమినంతయు వెదకినట్టీతని కొఱకెన్ని యవస్థలు పడితివే? ఎంత కాంతివంతుని వరించితివే!

చిత్ర:—లేక సామాన్యపురుషుఁ గోరెననుకొంటివా యేమి? చూడుమీ సొగసీ చూపీ యొయ్యారము

మ॥ తెలిజొన్నల్దొలుకాదు మోముశశిస ♦ త్కీర్తిం బ్రశంసించుఁగా
చలువల్గ్రమ్ము సుధాప్రహ్లాదంబులఁ గటా ♦ క్షంబుల్ ప్రశంసించుఁగా
చెలువున్ధైర్యము శౌర్యమున్ హృదిప్రశం ♦ శించున్ హాయల్ విహారరా
జిలు వీనిం గెలువం గలారెవరు రా ♦ జీవాక్షి యే నూ సఖీ

చెలియా! నీవు జన్మసాఫల్యమును బొందితి విఁక నీకేమి కావలయు!

జగ:—అమ్మో నెచ్చెలులారా? మీరు నన్నిట్లూపి చూచుచుంటిరే కాని యీవద నవిజితసోముని గలియు నంతటి భాగ్యవంతురాలనా? ఈ పురుషసింహుఁడు నన్ను వరించునా?

చిత్ర:—ఇవి యేటి మాటలు

తే॥గీ॥ అతివ నినుఁ జూడ మానుల ♦ కైన వలపు
జనసమగుటలు నిక్కమీ ♦ యినుఁడ వెట్లు
వలపఁడీ లేడు జగములఁ ♦ బోలఁతి నీదు
కాలిగోటికి సరివారు ♦ గానరారు

జగ:—ప్రియసఖీ! ఇది నిశ్చయముగ నతిశయోక్తి సుమీ?

చిత్ర:—నీవట్లనుకొనెదవుగాని యిందెంతమాత్ర మతిశయోక్తిలేదు. నీవెట్లా సుం
దరగుణరత్నాకరుని జూచి వలపునఁ బొక్కుచుంటివో యట్లే యాతఁడును
నిన్నొక్కసారి క్రేఁగంట సరసె నేని మారాగ్నిదందహ్యమానమానసుండౌ గా
కుండునా?

మంజు:—నెచ్చెలీ! అదియుఁ గాక నీ గుణరత్నాకరుఁడు కొలది కాలంబు క్రింద
టనే రాజ్యభ్రష్టుఁడయ్యె. వలపన్న నిదివర కెట్టిదియో యెఱుఁగని నవ
వయస్కుఁడు

జగ:—మీమాటల మూలమున నీతఁడు సుగుణుఁడనియుఁ దేటతెల్లమాయె. కాని
నేనీ మానినీనవమన్మథుని వరించినట్లు మాతండ్రి కెట్లు తెలియును. నేనెట్లు విన్న
వింతును.

చం॥ తనువున భూమిపై వరలు ♦ దర్పకుసన్మహాససోమునిన్
ధనమున యక్షరాట్టునిఁ బ్ర ♦ తాపమునందున విష్ణుమూర్తిభూ
జనములనెల్లఁ బ్రేమఁగను ♦ చారుమనోహరు మేరుధీరునిన్
జనకున కేను గోరుట య ♦ సమ్మతమో మఱి సమ్మతంబో హా

ఇంత వరకేమి కతంబునమో నాకుద్వాహంబు గావింప కున్నవాఁడు నా
మూలంబుననే నాయనగారి రాజ్యంబు పోయెననియుఁ గడునిడుములబడి యడలు
ననియుఁ బుడమిజనులు పల్కువిందు. అది యెంత నిశ్చయమో కారణమేమియో
యేనెఱుంగ. కాంతామణులారా! నాయందనుగ్రహమున మీరెఱింగిన నాకాయు
దంతం బెఱింగింపఁ గోరెద

మంజు:—అది యేమో నిక్కము మేము నెఱుంగము. కాని నీజననకాలలగ్నములు
నీకనుగుణములుగ లేవట. అందుననే నీజననమయిన యనతికాలమున నీజనని
పరలోకప్రాప్తిఁ జెందెనఁట. ఇంక నేమేమో వినియుంటిమి కాని చెప్పనోరా
డకున్నది. రాఁబోవు దానికై వగవనేల? కాఁగలది కాక మానదు కదా?

చిత్ర:—చెలీ! ఈపె వచించినట్లు గతాగతంబులకై చింతిల్లుట వెఱ్ఱితనము. దాని
కై వగవక ధైర్యమానసురాలవై యనాథలను సాకెడి రమామనోహరు సుంద
రపాదారవిందములు డెందంబునం బాదుకొల్పి యేయామంబులు నిమం బొంద
కుండ నిరతంబు స్మరియింపుచుండుము.

జగ:—ఎన్నెన్ని జన్మంబులఁ జేసిన కర్మంబో యీ పుట్టువున ఫలింపనున్నప్పు డెవ్వ
రు మాత్ర మేమి యొనరుపఁ గలరు. అయినను

ఉ॥ మానము గాచుకొంచు నలు । సూను _ రింపఁగఁగా దెప్పార్థ్యమా
జానకియున్ మదాలసయుఁ । జంద్రమతీసతి యాజ్ఞసేనియున్
దానవవైరిసత్కృప స । తంబును బ్రోవఁగఁ బడ్డ వారహా
యోను నదే విధిన్ హరిని । నేను కెప్పుడుఁ గొల్చెదన్ మదిన్

ఈ సతీమణులెల్లరు నాకిక్కష్టకాలము గడువఁ బక్షివాహనుని పాదపద్మ సేవయను దారిద్ర్యంపు?క్షింపుచుండ నీ వెఱుపేల? సుందరీమణులారా? సాయంసమయ మయిన దిఁక మనము మన మందిరములకు నరుగుదము రండు.

చిత్ర:— మంజు:— అట్లే   [మువ్వురు నిష్క్రమింతురు]

తెర వ్రాలును



ప్రథమాంకము: తృతీయ రంగము.

[ప్రవేశము: జోగియుఁ, బ్రచ్ఛన్న వేషమున జయంతుఁడును]

హిందూస్థానీ బేహాగ్ రాగము: రూపక తాళము:

జోగి:— బళీ-యీనా-మనం-బానంద । వార్ధిలో-మునింగెఁగా ॥బళీ॥
యిలా-పతిన్-నాతో నీ యింటికి । కేను గొని యే తేరఁగా ॥బళీ॥
ఔ, । విలాసవిమల ప్రతీతనుతగాత్రిన్ । మిళింద వేణినుత్పల
మనోహర విశాలనేత్రిన్, । గలంచి చూడఁ బదునాలుగులో-క ।
ములందు నెందు
నెన లేని మా । నినీరత్న । మును వే తిల-కిం-పను బళీ ॥బళీ॥

దేవా? అల్లదె యా గజగామిని నివాసస్థానము [చూపుచున్నాఁడు]

జయం:—[తనలో] ఈవచనంబున నే లోని సంతోషము వెల్లివిరిసి పైకి పొంగనా రంభించినది. అన్నా? ఇఁక నాకన్నెలమిన్నఁ గనుఁగొన్న నెటులుండునో?

జయం:— కల్యాణి రాగము: రూపక తాళము.

తొందరను • జెందఁబోకు • డెందమున-యిందు

ఇందుముఖి నా • కందెనుగా • పొందననుంచుచు 1

కాంచనాంగినీ • గాంచఁగా నే • కొంచమైనను

జంచలించి వల చిక్కినే • వంచనను బొందెదవు 2

అంచయాన • సంచరించఁ • బొంచి చూడుమిం

ఇంచు విలుకాఁడు • వంచెను • పంచశరముల పోలుగాక 3

[ఇట్లు వచ్చుచు జగన్మోహినీనివాసస్థానమును సమీపించును]

హిందుస్థానీతో రాగము: ఆది తాళము:

జోగి:— ఓరె మొసంగుము మాతా-మాతా. ఓరె

ఆజును బ్రాణము • లారగింపను నేఁ- ॥ఓరె॥

కూరిమి మీరఁగఁ • గూరల త్రోడ నా

హారమొసంగ జో • హారులొసంగెద- ॥ఓరె॥

త:—[అని కేకవైవ జగన్మోహిని చేత నన్నముతోఁ బ్రవేశించి సందిని బట్టిన జోగికిడి పోవుచున్నది.]

జయం:—[విస్మయమునఁ దనలో]

హిందుస్థానీ భైరవిరాగము: త్రిశ్రజాతి ఏకతాళము:

ఏరీ లేదు లోకముల • నారిఁ గేరు • చారుసుకుమారాంగనల్ ॥ఏ॥

సన్నుతాంగి మోము • పున్నమచంద్రుని • వన్నెలు తగ్గించుఁగా-
హాయ్-హాయ్ 1

చేడెకన్నులు • చేరలకు మించి తొగ • లీడు రావని పించుఁగా-
బళిరా 2

కీరవాణి • కెమ్మోవి • కెంపుచక్కెరల • నీరసములఁ జేయుఁగా-
వహ్వా- 3

తొల్కారు మెరుఁగును • గల్కిదేహము చాల • చుల్కన చేయు
చుండె-మేల్-మేల్ 4

జయం:—(ప్రకాశముగా) ఓయీ! నేనీ నారీరత్నంబును బూర్తిగఁ జూడనైతి మరలఁ గప్పించుటకేదైన నుపాయ మున్నదా?

జోగి:—చిత్తము మహారాజా! లేకేమి. ఇదిగో గప్పించెదఁ జూడుఁడు [ప్రకాశముగా] అమ్మా!-నేఁడు నాతోఁగూడ నొక మహనీయుఁడు వచ్చియుండె. తల్లీ

జయం:—[లోలోన] మనమా! తొందరఁ జెందకుము. హా స్తంభాలారా! ఆతరుణీయనుగ్రహమునకుఁ జాగినంతనె మీకు హీనత కాదు సుఁడీ! దేహమా! జలదరిల్లక దృఢముగ నుండుము.

జగ:—(తిరుగఁ బ్రవేశించి జయంతుని సంచినన్నమిడి చనును)

జయం:—(తనలో) వహ్వా! ధన్యుఁడనైతి. నన్నుఁబోలు పుణ్యులెవరు

చం॥ బళి!బళి! పూర్వజన్మమున ♦ భాగ్యము లేమియొనర్చియుంటినో
తళుకు తళుక్కున న్నరయు ♦ తన్విని గాంచఁగ నాదునేత్రముల్
ఇంతవర కదృష్టవంతుఁడనే యిఁక సందేహ మేలన
చెలి యిఁక నీదు సొమ్మనుచుఁ ♦ జెప్ప వినంగ మదీయ శ్రోత్రముల్
కలికిని బ్రక్కఁజేర్చుటకు ♦ గాత్రము చేసెను లేదొ పుణ్యముల్
(ప్రకాశముగా) యోగివర్యా నీకుఁ బ్రత్యుపకార మే నేమి యొనర్తును.

జోగి:—దేవా! మీపరిపూర్ణ కటాక్షముండిన నంతే చాలును. నాకొఱఁతవాసె నే వీడ్కొనియెద.

జయం:—మంచిది యన్నమును వస్త్రములను దీసికొని పొమ్ము [ఇచ్చును]

శంకరాభరణ రాగము: ఆది తాళము.

జోగి:—ధన్యుఁడ-ధన్యుఁడ-ధన్యుఁడనో ♦ మాన్యచరిత ♦ మన్నింపు మిఁకన్
గన్నుల కామోదము గూర్పన్ ♦ వన్నెమిటారిని జూపుట చేన్
కన్నెల-మిన్నను-గైకొననో ♦ మన్నుతుఁడ! మీకార్యమెగా
ఎన్నఁగ నాకొద వాసెఁగదా ♦ మన్నిలయంబునకే గెదఁగా
ధీవరా! శెలవు (అని జోగి నిష్క్రమించును)

జయం:—[కొంత దూరము నడచి]

చ॥ పడతుక హస్తపద్మముల • బంగరుపళ్ళెము దాల్చి సూక్ష్మమౌ
నడుమసియాడ మత్తకరి • నాఁగను గజ్జెలు మైడిహంసక
మ్ములు గలు గల్లు గల్లు మని • మ్రోయఁ గనుల్గన లేని దేహచం
చల చలియింప నన్న మిడఁ • జక్కన వచ్చిన రమ్య మెన్నెదన్

ఔరౌరా! ఆరుచిరాకారము నా యెడంద నెడఁబాయదు కదా!

బళిరా! ఆతొలుకారు మెఱుఁగును బోలి మెఱయు నాసురుచిరాంగి తన యంగసౌష్ఠవలావణ్యాతిశయంబు లొరులకంటఁ బడకుండునట్లు మేలివస్త్రంబుల మాటు వెట్టి మాఱు మూలల సంచరించుచుండె గదా

కం॥ ఆ రమణీమణి మారుని
యారవ సాయక మటంచు • నాత్మఁ దలఁతుఁగా
యారయ యటు గాక యుండిన
నా రమణీయత విలాస • మమరునె యెందున్

ఉ॥ ఆ యబలామణి న్గదిసి • యంగజసంగరరంగమందునన్
హా యని మోదముం గనని • యాతని పూరుషజన్మమేలొకో
ప్రాయమదేలొకో యధిక • రాజ్యము లేలొకొ భాగ్యమేలొకో
తోయజగంధు లేలొకొ కు • తూహలమేలొకొ కీర్తియేలొకో

వేయేల? రేపకడ నాపె జనకు డగ్గరి నా రాజ్య సర్వస్వంబు లొసంగియైన నే నా దివ్యసౌదామినీగాత్రిం బరిణయ మాడువాఁడ

[పోవుచున్నాఁడు. యవనిక దిగజారును]

ఇది ప్రథమాంకము



శ్రీ.

శ్రీరామార్పణమస్తు.

సంగీత జగన్మోహినీ నాటకము.

ద్వితీయాంకము:—ప్రథమరంగము.

స్థలము:— పాంచాలమున నొక వీథి.

[ఒక ప్రక్కనుండి సుబ్బావధాని పాడుచుఁ బ్రవేశించును.]

ఆనందభైరవి రాగము. ఏకతాళము.

ఔరా!అవురా! పొగడ-నేరికి తరమగు నీధరపై హాయ్ హాయ్
ఆ గారెల-బూరెల-సొరు-హా!-హాయ్!-హాయ్!- - - -గారెల 1
బళిర!-యప్పాల రుచి-ఆహా!-యప్పాల శుచి-తలఁపునకే వ
చ్చుఁగా-హాయ్!-హాయ్!-తలఁపునకే వచ్చుఁగా.
మఱియు-వడల-నామ-వడల-పెద్ద-యట్ల-నొ-బ్బట్ల-ప్రశం - శింప
నింతయైన-వాణీకాంతునకె యలవిగాదు 2

ఔరా! విన్నవారికే నోరూట లూరించు నాయన్నాదులు తిన్నవాని న
న్నారకుండ నిచ్చునా?

ఉ॥ ఎక్కడి కూరగాయలో మ ఱెక్కడి పప్పులు నూరుగాయలో
ఎక్కడి వంటలక్కలో బళీ! బళి! వారల చేయి చల్లగాఁ
జక్కఁగ శుద్ధిజేసి భువిసంతస మందఁగ విస్తరిన్దొలిన్
జక్కని పాయసాన్నమిరు చేతుల జుఱ్ఱఁగ నుంచి నారహో!

వెంకావధాని:—[మఱియొకప్రక్కనుండి ప్రవేశించి] ఏమిరో! మధ్యాహ్నము
భోజనంబు లింకను మరపునకు రాకుండెనా యేమి?

సుబ్బా:—కాదటరా? మఱి, ఆపప్పు, ఆనెయ్యి, ఆవూరలు [బ్రేవ్ అని త్రేణిచి]
ఆహా! ఏమి వంట! ఏమి రుచి! ఏమి దాతృత్వము!

వెం:—మఱి యీసాయంకాల మైదుగంటలకే బంతియే యెట్లు తినెదవు మఱల?

సుబ్బా:—అయిదుగంటలకైన నేమిరా? ఆమామిడి, పనస, యరటి, నారింజ ఫలా
గ్రములతో నిండియుండు విస్తరికడకుఁ జేరునరికి కడుపువెలితి యివ్వక యుండునా?

వెం:—ఆ-అదియుఁ గాక మరల మనము రమ్మన్న వచ్చునవి యా యేమిటి? ఆజ యంతజగన్మోహినీలు కారడవుల నిడుమలు పడ నడచు వారలు కారే

సుబ్బా:—ఔన్రా! అప్పుడే యిదేమి విపరీతమురా? ఇదెక్కడి న్యాయమురా? మనము పుట్టి పెరిగి యీ యిలాతలమున నిట్టి యన్యాయము కని విని యెఱుఁగుదుమురా?

వెం:—ఏమి?

సుబ్బా:—

చం॥ పరుఁ జెవఁడైనఁ జేయుటకుఁ ♦ బాల్పడఁగాకదిగాసితండ్రి యీ
సరణిని గూతుఁ బొమ్మనిన ♦ సంగతి వింటిమె కంటిమే కటా!

వెం:—ఎఱుఁగక పల్కెదేల యిటు ♦ లేమియుఁ గారణ ముండకుండునే
సరసిజజన్ముఁడీ విధము ♦ చాసకు వ్రాసినఁ దప్పునే సఖా

సుబ్బా:—[కోపముతో] ఛీ-నీ వెన్ని యన్న నసుసు దుష్టాత్ముల కిది ఓ వీరు బంధువు లిది సత్య మిది యసత్య మిది న్యాయ మిది యన్యాయ మను లంపుం డదు గదా? కీర్తి నపకీర్తి నైనఁ దలంపక విత్తమునకై యొకరిఁ దత్తర పెట్టిన నాయుసురూరక పోవునని కాఁబోలు వీరి యూహ. చూఁడు మెన్నెన్ని జనము లెత్తినను సరే యా యబల యేడ్పితని మాత్రము కట్టి కుడుపక పోదు సుమీ పాపము!

తే॥గీ॥ తల్లి కలివయ్యె సోదరి ♦ తలఁప నున్న
యన్నదమ్ములా యంతకు ♦ మున్నె లేరు
వెనుక దక్షుఁడు లేఁడు సూ ♦ జనకుఁడొకఁడె
యట్టి యొకఁడె బాపమునకుఁ ♦ గట్టె నొడిని

వెం:—ఇంతకు నీ యుద్దేశ మేమని?

సుబ్బా:—ఏమనియా? ఇంతవరకుఁ గారాబమునఁ జూచుచుండెను గాని యిట్టి కృత్య మెఱుంగఁడు. పోనీ సవతితల్లి చేసెనేమో యనుకొన నైనఁ గాదు. ఇఁక నేమని యనుకొననగు. నిశ్చయముగ నీతనిఁ గొన్ని గ్రహములు ధనమును నెరనిడి యిట్లు చేయించుచుండెనే కాని వేరుకాదు. ఇతఁడిదివరకెంత సుగుణుఁడని పించుకొనియెనో. యిప్పుడంత దుర్గుణాలవాఁడనిపించుకొనుచుండె. తన పూర్వార్జితకీర్తి కళంకపు నిట్టి యపనీతులు లొనర్చుచుండెను గాని వేఱుకాదు

వెం:—ఔను నేను సహించలేకున్నాను నిజమే? ఐనను దీనమంతా రహస్యమే నెట్టిం గింటు నాలింపుము. ఇవి యన్నియు నీమె ప్రాక్కృతకర్మములే గాని వేఱు గావు సుమీ? పిచ్చి వాఁడా? వారు చేసిరి మేము చేసితిమి యను వెఱ్ఱిభ్రమ నొందుటయే గాని సుంత చిత్తశుద్ధి నీమానుసులు చేయ నేర్తురటరా?

సుబ్బా:—ఏమి? ఇది నిక్కముగ దైవప్రేరణమే యగును నేమి?

వెం:—ముమ్మాటికి యింకను దానికి సందేహమా?

సుబ్బా:—అది నీ వెట్లెఱుంగుదువు?

వెం:—నాకెట్లు తెలియునా తెలిపెద వినుము. నిన్నరేయి నే నాతనితో నెంక సంగతిఁ బ్రసంగింప నరుగగ అది నాతోఁ జెప్పుటరిగ నింటి నొక చోటఁ గూర్చుండి తనలోఁ దాను దలపోయుచుండె. నే నామరుఁగున నుండి వింటిని

సుబ్బా:—ఏమని?

వెం:—పాప మాతఁడా సుందరి పుట్టిన వెనుకఁ గాలజ్ఞులఁ బిలిపించి యామె యా యురారోగ్యముల నడుగ వారలు

చం॥ జనవర యేమి చెప్పుదుము ♦ చందనగంధి మనోహరాంగి న
న్ను నెపమకన్ను నద్దముల ♦ నూతనపుష్పగుళుచ్ఛసంతతిన్
ఘనమును శారికీరములఁ ♦ గాంచనము న్నిరసించునట్టి యీ
గుణమణి దుష్టలగ్నమునఁ ♦ గుంభినిఁ దా జనియించియుండెఁగా

ఉ॥ దానను జేసి యీపె వసు ♦ ధావరచంద్రమ కొన్ని యేఁడులే
స్థానమునందు నున్ననట ♦ సౌఖ్యము గల్గదు మాతపోవు న
య్యో నిను శాత్రవుల్గెలిచి ♦ యూరెడఁబాపుదురంత నాపె సు
జ్ఞానుని బెండ్లియాడి ధవుఁ ♦ జయ్యన పీడి వియోగబాధచేఁ
గానలయందుఁ గష్టములు ♦ కాంచును కాంచును కాంతుఁబిమ్మటన్

ఎట్టులైనను తండ్రి కావునఁ బరితాపంబున నయ్యో! ముద్దుబిడ్డా! నేనుండఁగ నే నీకిట్టి యాపదలు తటస్థించె మూఁద నెట్లగునో యని తలపోసి తలపోసి చింతిల్లుచుండె. వేరువాని లేఁయిన దుర్మార్గమునలంకరించుటయు గాక కన్నతండ్రి కట్లుండునా?

సుబ్బా:—కటకటా?

ఉ॥ త్రోడెడఁ జేసి పిమ్మటను ♦ శోకముతో ముదమందు తల్లిసిం
గూడ గోఅంత జేసి యది ♦ కూడను జాలదటంచు నాపెకు
స్నేహుకలెల్ల బాపి యతి ♦ వేదనలందున నున్న వ్రాయఁగాఁ
బాడియె మానసంబునను ♦ బాపమటంచుఁ దలంపవే విధీ

మిత్రమా? ఒక వేళ విరించి యట్లే వ్రాసెననుకొనుము. వీనికైన రవ్వంత కరుణ యుండఁ గూడదా? ఆపె ధనాదులను సైతము పుచ్చుకొని వీని మన మెట్లొప్పె. విన్నంతనే యెట్టి రాతిగుండెనైన నీరు చేయు నీతలంపాతని కేల జనించె? ఇంతకును మూలము ధనము

మ॥ ఇదియన్యాయమె యిద్దిన్యాయమిదియే ♦ మీకూడునా? కూడదా?
యిదివిన్నన్నగ రేమి? బంధువులుగా ♦ రేవీరలం చుక్కవుం
డెదలోన న్దలపోయఁ జాలఁడు గదా ♦ యెంతేని హా! యింతకే
మిదిగో! కారణ మా ధనంబు సుమి నీ ♦ వేలా పల్కు దీరీతిగన్

ఆహా! దురాశ యెట్టివివేకినైన క్షణములో నవివేకి నొనర్చుఁ గదా!

వెం:—చెలికాఁడా? అది గాదు వినుము. ఈతరుణీమణి కెట్టులైన నిక్కట్టులు దప్పవు గదా? అట్టి యెడ నీరాజ్యంబును వీరియొద్ద నుండెనేని యేరైన నపహరింతురేమో యను భీతిచే నిట్లుడిగి వెడల నడిపించుచుండెనని నాయెడఁదఁ దలంతు.

సుబ్బా:—అంత దయగల వాఁడైన వారి నావల కంపుటేల? అంత యాశగల వాఁడైన నారాజ్యము తానే గ్రహించి వారి నింట నుంచఁ గూడదా?

వెం:—నేఁ జెప్పియుండ లేదా యాపె కొన్నినాళ్ళచ్చట నుండిన నచ్చటనే చిక్కులని?

సుబ్బా:—సఖా! ఇడుమలు గుడుచుట నిశ్చయమని యెట్లు తెలియుట?

వెం:—అయ్యో! ఆతని సతీమణి దివికేగుటయు రాజ్యసంపదల కాతఁడెడ్డైన యిడుమలు పడుటయుఁ దార్కాణము కాదా?

సుబ్బా:—ఔరా! ఇఁక నాతని నన్న నేమి ఫలము? ఓదయామయా! పరాత్పరా! రమామనోహరా!

మ॥ ఇది న్యాయంబౌకొ? యూరకుండెదవసి ♦ వేవేళ నిన్నెల్ల నో
సదయాత్మా! మదిజాలి బొందవయొయా ♦ సాధ్వీమణిన్ వఁగా

వెం:—ఓయీ! నీకుఁ జెప్పిన దంతయుఁ జెవిటిముందు సంకూదినట్లాయెు

పద యీపాటికిఁ గట్టిపెట్టి తిగవా ♦ పల్కంగ నీరీతిగ

న్నుదుటన్ వ్రాసినవ్రాతదీయుదుమె నే ♦ నున్నీ వుచింతించి రా

[అని తీసికొని పోవును. యవనిక పడును]

ద్వితీయాంకము: ద్వితీయరంగము.

[స్థలము: విక్రమసింహుని యంతఃపురము]

చిత్రరేఖ, మంజువాణి, జగన్మోహిని, తలపట్టి

విచారించు విక్రమసింహుఁడు గానవత్తురు

చిత్ర:—[తోడి చెలితో మెల్లన] చెలియా? మన వంత యనుకొంటిమో యంత

యు నయ్యె.

మంజు:—అయ్యో! దయ్యమా! ఇంతవఱ కభిలషించిన రాజాగ్రేశరుఁ బాణిగ్రహణ

మొనర్చి మాచెలి యిడుమలు కడముట్టెనా యని వేయి విధంబులఁ దలపోసి

సంతోష సాగరంబున నోలలాడు మమ్ము నిప్పట్టున నీ విచారపారావారమునఁ

గూలఁ ద్రోసితివా?

చిత్ర:—ఇంతకు దైవజ్ఞుల పల్కు లబద్ధమగునా? [నిట్టూర్పు విడిచి] ఆహా! వేయి

జన్మము లెత్తినను మన కిట్టి సుగుణసౌందర సతీమణి లభించుట సున్న. ఇది మన

పాపపరిపాకంబే [ఇరువురి సంభాషణ మంద్యమగును]

జగ:—తండ్రీ? ఏల యిట్లు విచారమగ్నుండవయ్యెదవు? చింత దగ్గియుండుము

విక్ర:—శా॥ హా! నాముద్దులబిడ్డ స్త్రీ జనమణీ ♦ హా! నా జగన్మోహినీ

యేనాఁడున్నినువీడి యుండుటలయో ♦ యెంతేనియున్నే ర(గా

యీనాఁడా విధి నిన్ను బాపఁగను నే ♦ నీక్షించుచుండన్గటా!

యీ నా ఫాలమునందు వ్రాసె నిఁక నే ♦ నెట్లుందు నాజీవమా!

జగ:—అయ్యో! జనకా? ఏమిట్లజ్ఞానివలె నాడుచుంటివి? ఒకరిసుఖదుఃఖములకు

వేఱొకరు కర్తలు కారు గదా! అదియుఁ గాక

ఉ॥ వంతల ముగ్గఁ జేయు విధి ♦ వ్రాతలవెంతటివారినైనఁ గా

సంతయువ్రాలు దాటఁ దర ♦ మూనెకో

విక్ర:— అయ్యయొ రాజరాజశ్రీ

మంతుని జేతువాక్కుతుణ ♦ మాత్రన భిక్షుగ భిక్షునస్త్రై శ్రీ
మంతుని జేతువార! నిను ♦ మాటికి మెచ్చఁగ వచ్చుఁగా విక్ర

తల్లీ! నీవెన్నియన్న నిన్నెడఁబాసి యుండుటెట్లు కొంత కాల ముద్యానవనమున నీవున్నఁ దొట్రుపడు నేను నీవు కానలఁ గష్టజాలాస్పదవై కొన్ని యేండ్లు గడపెదవని తెలిసియు నెట్లు పరితపింప కుందును.

ఉ॥ అందముగానొనర్చి నవ ♦ సాన్నములన్ భుజియింపఁ బెట్టుచున్
సుందరమైన మాటలను ♦ శోకము మానఁగఁ జేయుచున్నదా
ముందఁననిల్వ నీవు కడు ♦ ముచ్చటలొందెడు నిన్ను బాసి యె
ట్లుండునిఁ కేదిమార్గమయ ♦ యోమెయిఁబ్రాణము లెట్లునిల్పుదున్

జగ:—తండ్రీ? నీవిట్లు ప్రాణంబులు వోనాడెదనన్న నే నేమి యందు. నా కష్టసము దాయము నెల్ల భరించి నీశక్తి యున్నంత పర్యంతము నన్ను జేపట్టి రక్షించితివి. నేఁడో నీతరము దప్పియున్నది. ఈవ్రాత నానుదుట వ్రాసి యున్నది. పోని మ్మ పూర్వము

ఉ॥ తమ్మెడఁబాయ సౌఖ్య ములు ♦ దారుణకానల భూములందు క
ష్టమ్ముల నొందు ద్రౌపదిని ♦ జానకిని న్దమయంతిని న్సితా?
యుమ్మలికంబులం దోలఁప ♦ నోపిరె తండ్రులు కాన వీటికిన్
గ్రమ్మఱ వచ్చుదాఁక నెద ♦ బాయినిఁ జేసి స్మరింప మానుమా?

విక్ర:—కట్టా! ఎన్ని యిడుమలు దరియింపవలసె?

చ॥ ఘనమగు రాజ్యసౌఖ్యములు ♦ గాంచనరత్నలసత్కిరీటమున్
జనములు వాయనోర్చితిని ♦ జారుమనోహర న్యాయశీల నీ
జననియుఁ బాయనోర్చితిని ♦ శత్రులు పాఱఁగఁదోల నోర్చితిన్
నినునెడఁ బాసిమాత్ర మిఁక ♦ నేనుసహింపఁగఁ జాలనే సుతా

జగ:—నాయనా? సర్వజనాహ్లాదమగు పురుషకార్యంబు నెడఁ జేసి బేలవైననే నే మనఁగల? దైవము త్రిప్పుడుల కోర్వక త్రోసివేయుటకు మన వశమా?

విక్ర:—నాయనుఁగు కుతురా? రాజ్యచు తియానను భీతిచేఁ జేయి సేత మీరా ష్ట్రింబూడఁ బెఱుకుకొని మిము వెల నడువనయ్యె. ఇంతకన్న నెక్కుడు దుష్కార్య మీ కువలయంబునఁ గని విని యుందుమా!

జగ:—తండ్రీ! అల్లదె! కనుంగొనుము? చండకర ప్రభాకరుండు తీక్ష్ణ వీక్షణంబులు ప్రసరింప మాని ప్రతీచీవనితలలాటంబున సిందూరతిలకంబు చందంబున నున్నవాఁడు కాలాతీతంబగుచుండుటచే వేగిరింపవలసి వచ్చె. మున్నెన్నఁడు నిన్ను వీడి యెఱుఁగనైన నిప్పట్టున [అను నర్ధోక్తిని]

విక్ర:—[దుఃఖమాపఁ జాలక]

చ॥ కినుకను బొందకమ్మ ననుఁ ♦ గాంచుచుగా మదినెంచకమ్మ నీ
జనకుఁ దలంపకమ్మ యయొ ♦ చచ్చెడినో యని దీర్ఘచింతలో
మునుఁగక యుండుమమ్మ కను ♦ మూసుక కాలము పుచ్చుమమ్మ నీ
కొనరుతు రేని కష్టముల ♦ నుక్కివులా యెడ విష్ణుపాదముల్
మనమున నుంచుమమ్మ ధృతి ♦ మానము జ్ఞప్తిని బెట్టుమమ్మ నా
యనకయి యేడ్వకమ్మ నిల ♦ యంబు రయంబునఁ జేరుమమ్మ మీ
దను త్వర నీకు మారుఁడగు ♦ దక్షునితోడఁ దిలోదకంబుల
న్గొనకొని యిమ్మ

జగ:—హా! పితా! అసమాన్యరూప తేజోధీవిలాసపరాక్రమోపేతా! పురుషసింహమా! [స్మృతి దప్పును]

విక్ర:— నాపయిని ♦ గోరికలక్ష విడనాడుమమ్మరో!

జగ:—[లేచి] అనఘ యిదేమి నన్ను ♦ భువినార్తను జేతువె వీడిపోదువే

[చరణంబులపై వ్రాలుచున్నది.]

విక్ర:— లెమ్మ లెమ్మ నాయమ్మా! నీకు మఱింత దుఃఖభాజనములగు పల్కులను బేలవును, నిదివర కిట్టి యాపదల నెఱుఁగని దానవును గావునఁ జెప్పచుంటి.

జగ:—కనుమిది కష్టసౌఖ్యములు ♦ కావడికుండలు గావె కాన నో
జనక యివెన్ని నాళ్ళవల ♦ సౌఖ్యము గాంతువు

విక్ర:— ఇఁకేటి సౌఖ్యముల్

జగ:—అయ్యో? నీవే యిట్లన్న
వెనుక నిఁకేరు మాకు

విక్ర:— అరయ ♦ బేలవు దైవమె సాయ మింకనున్

గానముల ప్రోగు సౌఖ్యములు ♦ గూర్చెడిసీ సుకుమారుఁడుండఁగా
వనసీమనుంగ నేల

జగ:— పసి ♦ వారల నొంటిని విడి పోదువే

విక్ర:—[తనలో] కటకటా! నాపుత్రికారత్న మింకను నాపై బాళి వీడకున్నది. నన్ను నిలువెల్ల దహించు ఈ నా లోని కష్టమెఱుంగదు. నేనేమో ప్రాణపరిత్యాగము నిశ్చయించుకొంటినని యనుకొనుచున్నది. హా! హతవిధీ! నా నోటనే యీ మొకు నూరడింపు పల్కులు జెప్పింప నుంటివి గదా! [ప్రకాశముగా] బిడ్డా? భూమిపై ఋణము చెల్లకయ యేరును జావనేరరు గదా? దైవ మొసంగిన యాయువెన్నాళ్లో యన్నాళ్లుండవలసినదే. మూఢులెఱిఁగియుఁ బలుతెఱంగుల నోటికి వచ్చినట్లెల్ల బలుదురు. కొందరెఱుఁగమి నాతఁడిట్లు చేసెనుపో యందురు. కాని కల్లనిజములు లాభాలాభములు దెలియ నేరరు గదా?

జగ:—నాయనా! ఎవ్వరేమనుటను నీయందపక్రమమేమి

విక్ర:—ఉ॥ ఆపరమేమి లేదనుచు ♦ నాడుచునుందురుగా దెభూజనుల్

జగ:—నిలుకడమీద నిజమంతయుఁ దేటపడును. మఱియు

లోకులు కాకులో యనిరి ♦ లోపము లేదటులన్న మాత్రనే
నీవు కలఁతపడక ధీరమానసుండవై యుండుము.

విక్ర:—బిడ్డా?

వ్యాకుల మొందువాఁడనొకో ♦ యజ్ఞులెఱుంగమి నాడినంతనే
యాకటి వేల్పుఁ బుణ్యమయు ♦ నార్తశరణ్యుని బుణ్యు నెంచెదన్

జగ:—(తనలో)ఎన్నఁడు లేని నామానసంబున నేఁడేమియో యాందోళనముద్భవించుచున్నది. ఇఁక నాతండ్రిని జూచు భాగ్యము నాకున్నదో లేదో

చం॥ ఘనకులజుండు, మేదకుఁడు, ♦ కల్లలనాడెడివాఁడు కాఁడు, పా
వనచరితుండు, పెద్దలను ♦ భక్తిని గొల్చెడివాఁడు, బీదల
న్గనికడు ప్రీతి నాదరణఁ ♦ గాంచెడి వాఁడు, జితేంద్రియుండు, వీ
నిని బెనుబాము నుండి త్వర ♦ నిర్జరులార? విముక్తుఁ జేయరే!

[ప్రకాశముగా] తండ్రీ? మంత్రి భటవర్గంబుతోఁ దమ ప్రయాణంబు దెల్పనేగిన మన్మనోహరుండెయదేరు సమయమయ్యె. వేయేండ్లు చింతించినను వాని

జాసనుని వ్రాత తప్పింప వారి వీరి వశేషముగాదు. ఎట్టులో శోక మాపుకొనుము

విక్ర:—ఇట్టి క్రూరకర్మనకికఁ జింతయా?

ఉ॥ పున్నమచందమామ సరి ♦ పోలెడు నీ ముఖమందుఁ జూపి యా
వెన్నెలనవ్వు వే పరిథ ♦ విల్ల జలావృతమైనకన్నులన్
జెన్నగు కల్వపూల్వగవు ♦ చీకటి పోఁ గృపఁ గేలుదోయి ద్రో
హిన్నను గౌఁగిలింపు మిది ♦ యే తుదికౌఁగిలి ముద్దుకూతురా॥

[ప్రవేశము: జయంతుఁడు, సుబుద్ధి.]

జయం:—అమాత్య శేఖరా?

ఉ॥ పిన్నటనాటనుండి కడు ♦ ప్రేమను బెంచినువిద్యనిచ్చి నే
మొన్నను రాజ మివ్వఁగను ♦ మోహినికన్నెనుజూపనయ్యయో!
క్రొన్ననవిల్తుం ల్తలకుఁ ♦ గోల్పడి మామకు సర్వమిచ్చి తా
నెన్నక నాదు వాక్యముల ♦ నేగెనటంచెద నెంచఁ బోకువమా?

సుబు:—ఉ॥ ఏలతలంతునట్లు వసు ♦ ధేశ్వర! ఏఁదెలియంగఁ జాలనే
కేలను నిన్ను నెత్తి తిల ♦ కించుచు సాకిన దాదిగాఁగ నీ
మేలిగుణంబులన్ రవిని ♦ మించెను తేజము శక్తి యుక్తి నీ
లీలను గష్టపెట్టెడు ని ♦ లింపుల చెయ్దము లెంచుచుంటిఁగా!

జయం:—ఇఁక నావచనంబులుగా బ్రాహ్మణోత్తముల కెల్లరకు

ఉ॥ ఇంతలు పుట్టె నేటి కయొ! ♦ యీతని తండ్రి జనాళి నెంతయున్
సొంతపువారిఁ బోలెఁగని ♦ స్వర్గము జేరఁగఁ గుజ్జుచేతిలో
నంతయు నుంచ నీతఁడవి ♦ యన్నియుఁ బోవిడెనందలంపు మీ
స్వాంతములందు వీడనయి ♦ సాగిలి మ్రొక్కితినంచుఁ దెల్పుమా

అనంతరము

తే॥గీ॥ నన్ను సర్వకాలంబెద ♦ నమ్మి కొల్చు
భృత కోటికి ముదమందు ♦ వీటిజనుల
కెల్లర రాజు తన కృత్య ♦ మింతయు నెన
రింపఁడని తెల్పి నన్ను క్ష ♦ మింపఁ దనుము

మఱియు నీకిదే సారి పల్కు లాలింపుము సచివాగ్రణీ! అత్యంతానురాగమున నా జనకు సేవించి యాతఁడు చనిన వెనుక సత్యవ్రతమునకుఁ గట్టుపడి నను వృద్ధి పొందించి రాజ్యాభిషిక్తుఁ జేసిన యనురాగము యిఁక నీ నా మామగారి యెడఁ జూప నామనవి

సుబు:— హా! విధీ నిన్నే మనవచ్చు [అను నర్థోక్తిని]

విక్ర:— నాయనా! మార సుకుమార శరీరా!

ఉ॥ నీమము నీడి భ్రాంతతను ♦ నీ ఘనరాజ్యములన్ గ్రహించి ని
న్బాములు బెట్టనెంచిన కృ ♦ పారహితుండను, శౌర్యశూన్యుఁడ
న్బామరుఁడన్, విపత్సుఁడను ♦ బాపుఁడ, హీనుఁడఁ, బల్కరింపఁగా
మోమోటుచెల్లు

జయం:— [విస్మయమున] అయ్యయ్యో యిపయేటి మాటలు!

మామ మము ♦ ముంతువె దుఃఖమునస్మరింతగిన

విక్ర:— కట కటా! ఈశ్వరా!

ఉ॥ అల్లుని గూతుఁగీమునకు ♦ నర్మిలిఁ దోడ్కొనివచ్చి సొమ్ములన్
గొల్లలుగా సదా యొసఁగు ♦ కోవిదులుత్తములున్న వారలి
ట్లల్లునిరాజ్యసంపదల ♦ నన్నియుఁగైకొని కానలోనికిన్
బిల్లను గొంచుపొమ్మనిన ♦ వెంగలి మామను గంటిమే భువిన్

జగ:— జనకా? అయ్యది మాయందలి కరుణాతిరేకంబునం గాని ద్వేషంబునం గాదు కదా?

జయం:— [తనలో] నెచ్చెలీ! నిజము పల్కితివి (మామగారితో) మామా! మీకింత విచారమునకుఁ గారణము మేమరయకుంటిమి.

ముఖారి రాగము: రూపక తాళము.

విక్ర:— హా! ననుఁబోలు క్రూరులే ♦ రైనను నిఁగలుగువారె ॥హా!॥
మనెదనెట్లు భూతలమున ♦ వనితా ♦ మణితాఁ ♦ జని-ఘున-
వనమ్ముల ♦ వన్యమృగమ్ములున్నఁగ ♦ ఘనమ్మునొసఁగి ♦ పన్నిచ్చిద్యు ॥హా!॥

జగ:—హా! ననుఁ గొంత కాలము-నే-♦మానసమున మరువం దలంతు॥హా॥

ఏ-మనుకొన్న నేమిఫలము♦జనకా-జన కా♦నన-మున-

వసటను♦మునుఁగు-మనుచు♦వనజ-భవుఁడు♦వ్రాయఁగ ॥హా!॥

చిత్ర:—ఔరా! కన్న తండ్రి కడుపుమంట!

జగ:—[చెలుల కడ కేగి] ప్రియసఖులారా? ప్రాణంబు లొక్కటిగ మెలఁగు మి
మ్మెడఁ బాయనయ్యె. విధికృత మలంఘ్యమే గదా! అయినను

ఆ॥వె॥ కాన లోన నున్నఁ♦గష్టంబులో నున్నఁ

బట్టణముల నున్నఁ♦బల్లె నున్న

మీననేత్రలార!♦మిమ్ము నే మరువను

గాన నాయెడఁ గృప♦బూనరమ్మ

హిందూస్థానీ భైరవి రాగము: రూపక తాళము.

చెలులు:—ఓ సఖీ! సఖీ! సఖీ! మము♦బాసి పోదువే-యెంత-వంత-

చిత్ర:—నోన మేమి♦చేసియుంటొ♦గాసిపెట్టఁగా♦శ్రీశా-ర-మేశా-

యీసునన్ జలిన్- 1.

మంజు:—పూర్వచరిత♦సీతఁ దనం♦ప్రీతిఁజూడవా♦ధాత్రి-పిత-నయుఁడ

నైతివా- 2.

జగ:— కోరిము నెన్ను నచ్చినయీ♦నేరములకు♦నారి-సిరి-దూఱి-మేర

సారసాక్షిరో- 3.

చిత్ర:—పరమాధవా♦పరమాధవా♦ఆరయ వెరయు♦య్యారి-నారసిన్

జగ:—ఆహాహా! సఖులారా! ఇది యేమి?

తే॥గీ॥ సిరుగాలిలోనను దీప♦ముంచి న్నాడు

నా సుహాత్మ్యము చూపు మ♦నిన విధంబు

ఫాలమున బ్రహ్మ వ్రాసిన♦వ్రాత లెఱుఁగి

మీరు లేరీతి నడలుట♦నారులార!

మరియు మంజువాణీ?

చం॥ అమవసపున్నమల్ భువి ర♦యంబున వచ్చుచు పోవుచుండ నే
కమలదళాక్షి! కష్టములు♦ కాపురముండును లేక భూజనుల్
క్రమమును దప్పకుండకల♦ కాలము సౌఖ్యము కాంచుచుండు నే
భ్రమయుచునుంటివిప్పానకీయ♦ పైంగల క్షేమను బల్కుచుంటివో

మంజు:—చెలీ! నీవింత గాదిక నింత చెప్పుము

జంఝూటీ రాగము: ఏక తాళము.

ఏవిధమున ని♦ వేగినవిమ్మాట♦ కినము నిల్పుదు మోా
పావని!-దైవం♦బీ వసుధను మ♦న్మానిధి నుంచు నహా!

చిత్రి:—నిను నెడఁబాసిన♦ నిముసముయుగువితా♦ మనుట మొభారిణా
వనజముఖీ!ని♦న్ను నయముఁ♦గనుఁగొను♦కను లెంతాలుంటినో హా

జగ:—సుధీమణులారా? సర్వ మెఱింగియు నింత యేనా!

చిత్రి:—సీ॥ శ్రీలెడఁ బాపెనన్♦ఇంత లే దింతి ని
న్నెడఁ బాయుటకు నింత♦ మోహ్వనయ్యె

మంజు:—సింహావలగ్నమధ్య! నీ♦ స్నేహంబు నెడఁ జేసెఁ
గరుణ దైవము నీడ♦కరుణఁదగుచు

జగ:—కల్యాణులార! యే♦కార్యంబు మీరిట్లు
కనులకింపొందలు♦గాని నేడ్వ

చిత్రి:—భూపాలపుత్రీ! నిక♦భూస్థ్రు కిచ్చి నిం
మ్మోగుమును నటుంచు♦ నెఱుఁగ మకట!

మంజు:—తే॥గీ॥ న్యాయము! నిను డరుంటకు♦ నోమమునెయ్యె!

జగ:—తోడిసకియల మిము నేఁడు♦ నీడ నయ్యె

చిత్రి:—మోహనాకార మరియక♦ మోదమున్నె

జగ:—అయ్యో! తడవగు మండ నాకునై కాంబోలు నానాధుఁ డెదురు చూచు
చుండె

నీరజాణి! క్షమింపు నా♦ నేరములను [అని పోఁబోవ మంజువాణి]

మంజు:—జగన్మోహినీ! ఈ నా తుదివాక్యములు నాజ్ఞాపకార్థమై నీమనమున ప్రతిష్ఠించుము. సావధానవు కమ్ము

ఉ॥ తానములన్ జపంబుల వ్రతంబుల నెన్ని యొనర్చి యున్న న
ద్దాన ఫలంబు లేమ నను దం బతియంఘ్రులు నెమ్మనంబునన్
మానక కొల్చుచుండి తన మానము బోవిడకున్న స్వర్గమా
మానిని చేతనుండు నిను మానక నుమా జనుమా సుమాంగినో

చిత్ర:—(అనంతరము చేబట్టి జగన్మోహినిని నిలిపి) మఱియు

ఉ॥ మానము కల్పభూరుహము మానము నాకిక పెన్నిధానమున్
మానమె శ్రీ మహీ దయును మానమె రత్నసువర్ణభూషలున్
మానమె నిత్యసౌఖ్యయు మానమె యాపదనోర్చుదిట్టయున్
మానమె మోక్షదాయకము మానమె సర్వము మానినీమణీ!

జ:—ప్రియసఖులారా? మీ దివ్యోపదేశంబుల నామానసకరండంబున నెల్లప్పుడును భద్రపఱిచెద. పోయి వత్తు

మంజు:—మాయమ్మా! అట్లే యుండుము. చిత్రా! పోవుదమ రమ్మంటివి

జ:—చిత్రా! నెచ్చెలులారా! ఇదె మేమరుగుచుంటిమి [జనుడు:—జగ:—పోదురు]

[అందఱు వారి వైపునకు దృష్టి నిగిడించి]

ముఖారి రాగము: రూపక తాళము.

పోవుచుంటిరే పుణ్యాత్ములార! కాన కీడు ॥పో॥
మా జీవముల నెల్ల గొని ॥పో॥
జీవచ్ఛవంబులుగను జేసి మమ్ము విడిచియిటుల ॥పో॥

చిత్ర:—హా! సతీపతులార! మా యాసలెల్ల నీఱు జేసి
గాసిపడెడి పితాసమునగ హా! హా! హా! హా! [మూర్ఛపోవును]

ఇది ద్వితీయాంకము.



శ్రీ

శ్రీరామార్పణమస్తు.

సంగీత జగన్మోహినీ నాటకము.

తృతీయాంకము: ప్రథమ రంగము.

[స్థలము: శ్రీనగరపుర ప్రాంతమున నున్న సరస్సు. ప్రవేశము: జయుం: జగ:]

సింధుకమాచి రాగము: రూపక తాళము.

జయం:—కానంగానక ♦ గాసిపడక ♦ గా నను జేకొంటివి ♦ కాంతా! ॥కా॥

జగ:—ధనమును ♦ జనముల సుఖముల ♦ వేరు జేసి హా! ॥కా॥

అయ్యో! నన్వరించితివా ♦ దయ్యాన వెతఁ జిక్కితివా

జయం:—మానినీమణీ! యు దెట్లు

జగ:—మానవతిలకా! ఆనలువ నానుదటను వ్రాసె నిట్లు

జయం:—నన్నెటు త్రిప్పు నీదు వ్రాత

జగ:—నన్నుఁ గూడి యుండు చేత

జయం:—చక్కరబొమ్మరో! నమ్మను

జగ:—నిక్కము పల్కితి నింకను ♦ పెక్కు లేటికి ॥కా॥

ఎన్ని జన్మముల నున్న నేమి? నిన్ను నాయందె నుండ నిచ్చి నా యండజ వాహనుండు నాకంతియే చాలు.

జయం:—కలికీ! ఒక్కచోఁ గూర్చుండనీక కొండ బండలం ద్రిప్పు దు నాహారమిడ నశక్తుండనగు నావలని ప్రయోజనమేమి నీకు? చెలియా? అలసినటులుంటివి సీ చెట్టుకడ నింత విశ్రమింతువు గాని రమ్ము (పోయి కాసారముదరినున్న చెట్టు కిందఁ గూర్చుందురు)

జగ:—మానవాధీశా! సమస్తమామూలాగ్ర మెఱింగియు నీవిట్లన్న నే నేమి నుడివెద. అయో ! అడవినడయాడ నీవు నన్నొనర్పలేదు కాని నేను నిన్నొనర్చితి. దాని కేమి? హారమలవడఁ జేత నేమియు లేదని విచారింపకుఁడు. నాతండ్రి కడ నుండి నేఁ గొనివచ్చిన వరహాలలో నింకను గొన్ని వరహాలు నాచే మిగిలియుండె. ఈ నా సొమ్ములచే నెన్నాళ్ళు పొట్టబోసికొందుమందురా యందునకే నొక్క యు

క్తి దెల్పెద నాలింపుఁడు. శీని గాని కెపకడ మీరే పట్టణముఁ జొచ్చి మేలైన పట్టుగుడ్డను, సరిగను, ముత్యములను, చిత్రవర్ణంబులు నిర్మింప వలసిన యుపక రణములను, తెచ్చితిరా నేనొక శృంగార కంచుళికను నిర్మింతును. దాని హె చ్చు వెలకు దాని నమ్మి మనము కాలము గడపుదము.

జయం: మానినీతిలకమా వచనాతీతమగు గుణములకు నాయొప్ప నుండ నా కొక కొఱంతయుఁ గలుగదు. ఉపాయము నట్లె యొనర్పవచ్చు. నీవొక్కింత నిదురపొమ్ము.

జగ:—[భూమిపైఁ బరుండి] జీవితేశా! ఆ గానము నే సేయవలచితినే గాని నాకు నిదుర రాకున్నదే

జయం:—(తనలో) ఏమి? పరుండి యున్న యీ పడతికోడలెల్లను నిదుర రా వలయునే నొందునది గాదొక్కో? [ఆలోచించి] జేను చిత్తము మిగుల తత్తరిల్ల మనోవ్యథాయత్తమైన యుత్తమాంగి కిట్లనే కదా! కాని మా కెట్టి సరోవర సౌందర్యాదులైన వర్ణించి చిత్తశాంతి నొనర్చెద [ప్రకాశముగా] సుందరీ! ఒకమాఱు గనీ!

ఉ॥ ఆగమునందు నాడు కల ♦ హంసల సొంపును విచ్చుచున్న క
ల్హార చయంబు సొంపును మ ♦ దాళులు పోవుచునున్న చందము
న్నీరము మీఁది తెమ్మెలును ♦ నిగ్గులు దేఱెడు పద్మ పత్రముల్
నీరజనేత్రి! యేరికి జ ♦ నింపదు మోదము దీనిఁ జూచినన్

అహా! ఏమి యీ సుధాకరచ్చంద్రుని తేజము!

శంకరాభరణ రాగము: ఏక తాళము.

తుంగ ♦ భంగ-చయ-ముంగలిగించిని ♦ సింగను పట్టెడి ♦ నంగనయా
యంగ-జుని-మామ-పొంగు ♦ లం గనింపఁగ నాతరమే!
నింగి ♦ నిం గల వాని కాంతులు ♦ ముంగ ♦ లం గనుపించునుగా॥నా॥

జగ:—[నిదురించును]

జయం:—కాంతా! ఇంత సొబగున్న నేమి?

ఉ॥ జక్కవవైరి లోనలుపు ♦ చాయ నశింపఁ గరంబు లాశమై
మిక్కిలి జాపి నీ కళల ♦ మ్రింగియు నంతటఁ దృప్తి జెంద కీ
ముక్కుర రూపున న్గదిసి ♦ మోవిసుధం గడు గ్రోలుచుండెఁగా

ఇన్ని పాట్లు బడితిని

చిక్కెనె నీముఖంబుకళ ♦ చిక్కెనె యాతని లోఁగళంకముల్

ప్రేయసీ? [అని పిలువఁ బలుకమి] ఈ మానవతికి నిదురపట్టినది. ఇఁక నేన ప్రమత్తుండనై కాపుండెద (అని జగన్మోహినిని బాగుగఁ దిలకించి) మదిరాక్షీ! నీ కెంత దురవస్థ వాటిల్లెనే!

సీ॥ కుటిలాలక నీదగు ♦ కుంతలంబుల సర
కత శాఖాజంఘు ♦ లంబులాయెఁ

గనుపొంపు నీమోము ♦ ఖంబుల యందము
గాసనలుపు నీము ♦ కచములాయెఁగదా

సౌందర్యమును నీదు ♦ చక్షుర్ద్వయమునఁబోఁ
పూరాంధ్యము నీదగు ♦ నయనములఁగదా

శిరాస్త్రా పదములు ♦ స్థూలత నీ యురో
జములను గట్టిప్రదే ♦ శములఁ యుంచెఁ

తే॥గీ॥ ఖాంఁదా పనుచునప్పుడు నలు ♦ మోము సామి
నన్ను నాటు వ్రాసెఁ గాంబోలు ♦ నన్ను నిన్ను
నెక్కలిక్కట్ల నిక్కానఁ ♦ జిక్కి సాక్కి
పొక్కుమని శోక కుములనే ♦ యక్కటకట!

మఱియు నెయుట వాఁడి నంచుకొని నిను స్పృశింప మొదలిడిన మహోన్మత్తు నను యుక్తాయుక్తవివేచనజ్ఞాన మొందుందునా! తన కాకాసము నడపించున ట్లొల్ల నడచె. తొలిచెడుగు లన్నియు నీయెడ మేలివై నీసౌందర్యమును నసమెంత నన్నెఁ దెచ్చె. ఈకట్టకడపటిది మాత్రము నిను పట్టి పల్లార్చుచుండె.

హా! నిర్భాగ్యజయంత! నిన్ను పరిణయమాడి యీ పదషట్కదాంబుగుసహాకో మలపకొంగి యనుభవించు సౌఖ్యము లిన్నియేనా! ఏమి! మనమా? హరిశ్చంద్ర రామనలాదు లనుభవింపరా?

ఉ॥ నీ తల నేఁడు క్రొత్తగఁ జ ♦ నింపఁగ లేదు జయంత చూడుమీ
నీ తలఁ దన్ను భూవరుల ♦ నేకులు చెందిరి పెక్కుపాట్లను

న్నాతని చేతలకా

అని నన్నూరడించు చుంటివా? కానిదియు నిక్కమే! [అని క్షైనము నుద్దేశించి]

విధీ! యహహా! బహుచిత్రవిచిత్ర వన్నా.

తీతము లయ్యె నదు పెను త్రిప్పుడు లెవ్వరి కెప్పుడో యో!

ఈ మేదిని నేది నిలుకడయో నాకు గోచరము కాక యుండె. హా హా! నిన్నటి యష్టాధీశతుల్యుని నేడు భిక్షాధీశతుల్యు నొనర్చితి. నా యభాగ్యమున నేమి నా యత్యంత సుగుణశీల, నాయంతఃపురోద్యానమున హూంబట్లాళయ్యలంటల రకు బాల, యీ లీల, నేల వ్రాల, గాలి మూలి, యెట్లు తీక్షించుదు. హా! నూతన రాగసాలకిసలయకోమలాంగి? చేయిడినంతనే గందనకు నిన్నింయునను గానలంటు నెన్నాళ్ళని త్రిప్పుచు నూరకుండెంపదు. అకటా! మహాఘోరము! మహాఘోరము! [అని మూర్ఛపోవును]

తెరపడును.

తృతీయాంకము: ద్వితీయ రంగము.

స్థలము: శ్రీనగరపుర రాజవీధి.

[ప్రవేశము. జయంతుండు చేత రవికతోఁ బాడును]

జేహాగ్ రాగము: రూపక తాళము.

శ్రీనగరపుర శ్రేష్ఠులారా!—నే నీ రవికను బూనితి నమ్మను ॥శ్రీ॥

వెల హెచ్చని మదిఁ దలఁపఁగఁ బోకుఁడీ—యిల లేదిట్టి పన్నెలు
గల రవిక ॥శ్రీ॥

ఆణిముత్యములతో సలరెడినదిమీ—రాననానసముల రాణింపఁజే
యును ॥శ్రీ॥

అయ్యో! ఇచ్చట దీనిఁ గొన నిచ్చగించువారు కానరారు. ఇంకొక మార్గము పట్టెద [అని పోవుచున్నాఁడు]

[విపణివీధి: వైశ్యమందిరము. ధనపాలుని ప్రవేశము.]

ధన:—ఔరౌరా! జనసత్త్వంబు లుడుగక మున్నె ముప్పు గడియ ధనము కుప్పలుగ గడన

సేయుమని గదా పెద్దల పల్కు «నిసపురుషా శేప్యసమానం» మ్మని యున్నారు కావున నేదో యొక విధమ్మున [అని తలంచుచు నుండ జయంతుని ప్రవేశము]

జయం:—శ్రీనగరపుర ♦ శ్రీసాధులార!- నేనీరవికను ♦ బూనితినమ్మను॥ శ్రీ॥

కలుములుగలిగిన ♦ కులకాంతలమది-పలువిధములరం ♦ జిలఁ జేసెడినిది

దీని వైచిత్ర్యము ♦ బూనిపొగడ చతు-రానన శేషుల ♦ కలవిగాదనుఁడి

ధన:—[జయంతుని స్వరము విని] అయ్యా! ఏమిటది?

జయం:—ఆరోత్తమా! సరిగతీవపూవుల నలరెడి నీమేలిరవికనే సమ్మదలంచితి.

ధన:—అట్లనా ఏది యిటులిండు. (రవిక నివ్వఁబరీక్షించి కన్నులు నులుముకొనుచుఁ దనలో) అరరే! ఇది నిక్కువముగ ముమ్మాటికి మానవమాత్రనిర్మితంబు కాదు కాదు కాదు. సురయక్షగరుడకిన్నరకింపురుషులకైన నిట్టి యసమానతేజోవిలాసరత్నశుక్తిమణిభాసోపమానవర్ణయుతానందదాయకంబగు కంచుకంబును నిర్మించుట కలవిగాదని నొక్కి వక్కాణింప వచ్చు. ఆహాహా! ఏమిది? చూడం జూడఁ గన్నులుమిరుమిట్లుగొల్పు తేజఃపుంజము నలుగడలఁ ముంచుచు నాశ్చర్యాంబుధి నోలలాడించుచున్నదే! ఇది యెవ్వరిచే నిర్మితము? దీని కెట్లిదివచ్చె? [అని జయంతుని జూచి ఈతని ముఖవర్చస్సును సామాన్య పురుషుఁడు కాఁడని తెల్పుచున్నది. అడిగి చూచెదను [పైకి] అయ్యా! ఇటు విశ్రమింపుఁడు. [రత్నకంబళము జూపును జయంతుఁడాసీనుఁడగును] మిమ్ము జూడ గొప్పకుటుంబములోనివారుగను రాచవారుగను నున్నారు. మీరిట్లు కాలినడక నేల గ్రుమ్మరుచుంటిరో నే నెఱుఁగవచ్చునా?

జయం:—ఊరుజా! ఔను

తే॥గీ॥ తాను దలఁచిన క్ష్మాధర ♦ శేరమఃఖరు
మానుఁడను క్షత్రియుఁడను నూ

ధన:—అట్లనా? మానవోత్తమా? మీకేలుబడకె రాజ్యములు లేక పోయెనా లేక శత్రుమూఁకలంబునఁ బరాజితులై యేతెంచితిరా?

జయం:—అగ్ర్య! రాజ్యము లేక గాని యరికోఁడి గాని కాదు
♦ మారు భ్రాత
యేరికెటు లిఖియించెనో ♦ వారి నుదుటి
గీఁతలెటు త్రిప్పకుండునే ♦ యూరకున్న?

ధన:—ధీవరా! ఆమాట్యది సత్యమే. అయ్యో! మీరేకాకిమై యరుదెంచితిరా? కష్టా! విధివ్రాత లెట్టి వారికైన నవుల్లంఘ్యమే కదా! సుగుణసౌందర్యామృతవచోనిధులరగు మిమ్మెన్ని విచారముల పాలుచేసె మురారితనూజుఁడు!

జయం:—వణిగ్వరా! ఎంత భ్రాంతి నొందుచుంటివి! పూర్వజన్మ కృతపుణ్యాపాపఫలంబులగు మేలుకీళ్ళకును సౌందర్యాదులకును సంబంధ మేమి

ధన:—లేదు. మానవశిరోభూషణా! మీరేల యడవి నిడుములు గుడుచుచు నడయాడవలె. మా గృహమున నుండుఁడు మీరు—

జయం:—ఉ॥ ఒక్కటి తెల్పనే మఱచి ♦ యుంటిని నొంటరినై వణిగ్వరా
యిక్కడి కేను రాను విను ♦ మీపుటభేదనప్రాంతమందునన్
జక్కని వారిజాకరకు ♦ జంబుల నీడలయందు నొంటి నా
చక్కెరబొమ్మ మానవతి ♦ సారసనేత్రను డించి వచ్చితిన్

కావున మీరు దీనిఁగొన మనస్సై యుంటిరో లేదో వేగ వినుపింపుఁడు.

ధన:—పురుషోత్తమా! దీనినినే నిశ్చయముగఁ గొందు. అణుమాత్రమును సంశయింపకుఁడు. నరశార్దూలమా! నాకింకొక్కటి విఁదలంపై యుండె. ఇది యా నాకశిరోమణీబుద్ధిక శాకాశలమే నా? ఆ సుశీలదివ్యనామాక్షరముల నొక్కింత నా చెవినిడి నాకు బాపపరిహార మొనర్తురా?

జయం:—ఆర్యా! తమ పేరేమి?

ధన:—ధనపాలుఁడు.

జయం:—ఓ ధనపాలా?

తే॥గీ॥ ఆపెనిర్నామమే విను ♦ మాపెనంద
రును జగన్మోహిని యనెద ♦ రు

ధన:—[తనలో] బళి! యూపె
నెట్టులో సని కన్నులఁ ♦ గొట్టి మన్న
మేఁకరుం జెప్పి సుసుకేళిఁ ♦ గూ ఎలయు.

ఆస్యాకాంగనా మదీప్సితము నెరవేరు. ఔరా! అచేతనంబగు నీ కంచుకంబు యూపె కల్పనాచాతుర్యము వెలిపుచ్చుచు నింత మనోహరరూపంబున రాజిల్లుచుండెనే యింక నాపె యెట్లుండెనో. ఏమీ! ఇట్టి ధీమణీభామామణి కొఱ

నా అంతటివాఁ గల్గునా? మరియు జనములెల్ల నావనితను జగన్మోహిని యనెదరట. ఆరమణి యెంత సురూపమున విరాజిల్లుచుఁ బరులహృదయములు మరులు పెట్టకుండున నాపై కట్టి పేరిడుదురు?

జయం:—ఆర్యా! మీరేదియో యాలోచించుచున్నట్లుంటిరే?

ధన:—ఆలోచన యేమియు లేదు. దీని వెల యెంత?

జయం:—మూడువేల రూప్యములు

ధన:—అబ్బ! అంత ధరయా?

జయం:—వణిగ్వరా! అంతకు నొక్క చిల్లిగవ్వయైనఁ దగ్గదు. మీకిష్టమో కష్టమో తెల్పుఁడు

ధన:—[తనలో] మూడుగాదు మున్నూరువేలైనను నాకు లెక్కయా! ఆ టుకులాడి నాచేఁ జిక్కుటే నాకోరిక. (ప్రకాశముగా) పుణ్యపురుషా! అట్లే మీరు నుడివిన విలువకే నంగీకరించితి. కాని—

జయం:—ఏమట్లూరకుంటిరి?

ధన:—మరేమియు లేదు క్షత్రియకులపావనా! మీకొక్కింత శ్రమను గల్పింపనుంటిని

జయం:—అది యేదియో వినఁ గోరెద

ధన:—వినవే మున్నది. ఇతర మేదియుఁ గాదు. నేనిప్పుడు మీయొడిని రెండువేల రూప్యములిడెద. సిమ్మట మీరొక్క గడియ తాళి వత్తురేని మిగిలిన రూకలొసఁగెద.

జయం:—శూరుజా! మీరు న్యాయశీలురుగనే పొడకట్టుచుండిరి. అట్లనే యుండు

ధన:—ప్రతికాల మిచ్చటనే యుండుఁడు. [అని లోని కరుగును]

జయం:—[తనలో] ఈ ద్రవ్యమును గొంపోయి యేదేని యొక్క దవ్యభవనమున నివాసముండి యేరాజానుగ్రహమునైన నొక్క కొల్వునఁ బ్రవేశించుచూ మన కష్టములు గట్టెక్కినట్లే

ధన:—[రూకల సంచులతోడను స్వామి గాని తోను బ్రవేశించి] పార్థివోత్తమా! నా యాలశ్యము మన్నింపుఁడు. ఇవిగో! మీరూప్యములు లెక్కగొనుఁడు.

జయం:—[వానిఁ గైకొని] వీని లెక్కింపనేల. నేఁ బోయెద.

ధన:—చిత్తము. మీరొక్క జాముండి వత్తురా మీరావలసిన రూక లొసఁగెద

జయం:—అట్లనే [అని నిష్క్రమించును]

ధన:—[కొంత యోగి జయంతుని పరీక్షించి] ఈతఁడ దత్తుఁడయ్యెఁ గదా? ఓరి స్వామిగా? నీవు నేఁడు నాకొక్క కార్యము నెరవేర్పవలసి యున్నది

స్వామి:—సిత్తం సిత్తం సెప్పండి బాబూ అదేదో

ధన:—మరేమియు లేదురా? ఇప్పుడు వచ్చిన వానిఁ జూచితివా?

స్వామి:—అయ్యా! సూశానండి. యిప్పుడు రూపాయల్సంచులు తీసికెల్లినవాడ్నే కాదండీ బాబూ?

ధన:—ఔనతఁడే. ఓరీ! అతని సంగతి నీకుఁ గొంత తెల్పెద వినుము. ఆతఁడేదో దేశపు రాజఁట

స్వామి:—[వింతతో] ఆయ్యాండి మరి రాజైతే ఆలాగున్నాఁడేఁవండి బాబూ?

ధన:—ఇప్పుడు రాజ్యము పోయినది. ధనహీనుఁడైనాఁడు

స్వామి:—[ఆలకించుచు] అయ్యొ

ధన:—రాజ్యనాశనమున దేశాటనము ప్రారంభించినాఁడు కాని

తే॥గీ॥ అతని కొక భార్య సుందరి ♦ యౌవనవతి
కలదఁట మనయోగి కొలను ♦ కడనె యాపె
యున్నదియఁట యొక్కరితయే ♦ యోగి

స్వామి:—[తనలో] సరి సరి యీయన్న కాయమ్మమీద మనసు పోయింది కాఁ బోలు అదా యేంయి కాలంగ భగవంతుఁడా! యింకంతఁటైన పెల్లాలుంటే యిలా టోల్లు బతకనిత్తారా? నన్నెమ్మంటాఁడు కాబోలు నాయన్న నాకిదేంయి సొద ఆయమ్మేంయి పతివ్రతో యేంయిటో? తీరా తీస్కెళ్తే నన్నేంయి శపిత్తదో యేంయిటో యిప్పుడు చేయ్నంటే యీయన్న పొమ్మంటాఁడు పొమ్మంటే నాకింక బ్రతుకేది? ఛీ ఒకని దగ్గ నౌక్రీకుంటే యిట్టే పాట్లు. పానాన్కి తెగించాలి ఆళ్ళు సెప్పిన యెధ్వాపనల్లా సెయ్యాలి. పోనీ యేదెలాగోపోతే మనకెందుకు? యీయన్నదగ్గ డబ్బు బాగా లాగడాన్కిదే సమయం [ఊరకుండును]

ధన:—ఆలోచించెదవేమి? యాష్ఠ

ను మన మేడకుఁ దేవలె ♦ ను సుమీ నేఁడు
నీకు వలసినంత ధన మొసంగెద నెట్టులో శ్రమపడుము

స్వామి:—అయ్యా! మరాయన్నంటాఁడు గాఁబోలు నే నెలాగ తెత్తం?

ధన:—దానికి నేనీ యాలోచన చేసి యుంటిని. మనము రాజునకుఁ గొంత సొమ్మి
వ్వ వలసి యున్నది. ఆ ధనమున కొఱఁదు వచ్చినప్పుడు నే నేదో యొక వస్తు
వాయనది కైకొని నీకిచ్చెద. అద్దాని నీవీ పెరటిదారిం గొంపోయి యా చం
ద్రానన కొనవాలుగఁ జూపి యామెను దీసికొని రమ్ము

స్వామి:—[చంక లెగరవైచుచు] అమ్మ! యిది మాటలే యుపాయమండి

ధన:—కావున నీవు వేవేగ లోని కరిగి మన పల్లకిని బోయలను సిద్ధ మొనర్పుము

స్వామి:—సిద్ధం (అని లోని కరుగును)

ధన:—కం॥ య్యది నెర వేరిన నా
య్యది యిఁకఁ గోరఁ దగిన ♦ దిద్ధర మేల్ మే
లయ్యాతివఁ గూడి నే మను
కయ్యంబున నింద్రపదవిఁ ♦ గాంతు నిచట నే

[ప్రవేశము: జయంతుఁడు.]

భూవల్లభా! వచ్చితిరా? ఇట విశ్రమింపుఁడు [జయం:—విశ్రమించును]

ధన:—ఇదే మీరావలసిన రూక లొసంగువాఁడ. [అని లోనికరిగి తెచ్చి యిచ్చి]
ఇఁక మీకంత నము ముట్టినట్లే గదా?

జయం:—అయ్యా! ముట్టినది

ధన:—[జయంతుని బరికించి] స్వామీ! ఆ మీ ప్రే[illegible]?

జయం:—అవును

ధన:—ఏదీ యొక్క సారిటు చూడనిత్తురా? (జయం:—ఇచ్చును)

[ప్రవేశము: స్వామిగాఁడు.

బేహాగ రాగము: రూపక తాళము.

ధన:—ఆహా! ఈ జగానఁ గాన దీని ♦ కెనయగు దానిన్-సొగసున
నా-యగసాలిని మెచ్చనగు ♦ నగు మొగంబులన్ ॥ఆహా॥
దేవా! నే దీనిఁ గంసాలికడ కిప్పుడే పంపించి తెప్పించెద
దీనిఁ బోలుదాని నేను ♦ పూనఁ గోరితిన్-వ్రేలునఁ
గాన నో నరాధిపా! ప ♦ ప్పూని దీనిఁ బంపనిండు ॥ఆహా॥

జయం:—వేగము తేవలయు నా ప్రేయసి యొక్కటియే యచ్చోటనుండ

ధన:—చిత్తమొక్క సడియ. ఓసీ స్వామిగా! యింటికా? నీవు చక్కనిబొమ్మ యొక్కతియ యిక్కడ నుండెనట. ఈ యుంగరము కొనిపోయి నాపె యొక్క తండ్రిగారితో నీటపుఁ దీసికొనిరా

స్వామి:—సిత్తం [అని యుంగరము గైకొని పోవును]

ధన:—అయ్యా! దీని నిర్మించుట కెంత కాలము పట్టెనో. దీనికై మీ కెంత ధనము వెచ్చించితిరో

జయం:—నాకా విషయ మంతగాఁ దెలియదు. ఇది మాపూర్వులు చేయించినది కాని నేఁ జేయించినది కాదు

ధన:—అట్లనా! అయ్యా! ఆ పనివాఁడు బహునేర్పరిగాఁ బొడకట్టుచుండె

ఉ॥ ఉన్నవి రత్నముల్పసిఁడి ♦ యున్నది భూపవతంసమా! ధనం
బున్నది కాని దీనివలె ♦ నుజ్జ్వలమౌ పనికల్గి యింపుమై
నున్న కరాంగులీయకమె ♦ యుండదు కావున దీనిఁ జేయు నే
ర్పున్న రసజ్ఞుఁడై తనరి ♦ యుండెనుఁ జాల్క నుసాలి యంతయో

జయం:—ఔను కాని నాకు తడవగుచుండె

ధన:—ఇదిగో! మాటలోన నేతెంచెను [స్వామిగాని ప్రవేశము] ఏరా స్వామిగా?

స్వామి:—అయ్యా సూపించానండి సూచాలోసిత్తుంటే యెల్లాగైనా తను కోర్క తీర్చాలని నేననేకం సెప్పాప్పించి తీస్కొచ్చానండి

ధన:—ఐన నాకోరిక తీరినదనుకొనవలసినదే. భూపా! ఇదె మీయుంగరము

(జయంతుఁడుంగరము తీసికొని నిష్క్రమించును)

ధన:—[సంతోషమున] ఓరీ స్వామిగా! నీవు వెళ్ళి యేమొనర్చితివి? ఆపె యేమనియెను. నీవు రమ్మనఁగానె వచ్చెనా?

స్వామి:—అయ్యా! లేదండి. అమ్మో! అలాగొత్తే యింకేఁవండి. నేను బోయాల్ని పల్లకీని తీస్కెల్లి నిలపడగానె ఓయబాబో అదేంయిటీ లేడిపిల్ల బెదురుద్ది సూశారాండి అలాగే బెదిరి నిల్సుందండి నోటమాట లేక అప్పుడ్నేనమ్మా! బయ్యం లేదండి మీ పెన్మిటి గారు మాసావుకారుగారింట్లో కాప్రముంటూరంటండి అందు కోసం మిమ్మల్నిక్కడికి తీస్కురమ న్నారండి తచ్చనం అని అన్నానండి. అంటే యేసావ్కారేంయిటుందండి ఆఫ ంగానే నాయ్న సాలాగోప్పోరు అనీ మీసంగతంతా సెప్పానండి. యిందండి. యిని నామొగుడొత్తేనే గాని

నేన్ రానంటండి. అప్పుడా వుంగ్రం సూపించి ఆయ్నె యిది సూపిస్తే వత్తాద న్నారండి అంటే కొంత నేపాలోచించి మరీ యెక్కిందండి పల్లకీ నేతీస్కొచ్చానండి తల్పులేసేసి

ధన:—బళిరా! సామిగా! నిన్ను మెచ్చవచ్చునురా కాని ఓరీ! ఈసంగతి నెవ్వరికిం బయలుపు కుండ నా భోయలను కట్టుపర్చితివా?

స్వామి:—అమ ! అని గుండెమీదఁ జేయిడుకొని] అంతేనండీ నేపనే స్త్రీ మరి గూడా చెప్పానండి. ఆల్ల బాబు సాము లాగే తీస్కొన్నారేయిండి నా రెట్లు కూలి. అక్కడ్నే ఒరేయి యీ సంగతెక్కడైనా తెల్సిందంటే మిమ్మల్ని మా శెట్టిగారు లంజకొడుకుల్లాలా బుఱ్ఱలెగేయిత్తారన్నానండి. మాకేంయి బాబు సెప్పేదాకొకరితో నన్నారండి.

ధన:—సరియే [తనలో] అహో! నెమ్మదిని బతిపై నంత కూర్మిగల యీమె డికము విల్తు సమరమ్మున నన్ను గూడ సమ్మతించునా? [ఆలోచించి] కా మిమ్మప నిదో నా ధనాదులు—

స్వామి:—అయ్యా! యింకా ఆలోసిత్తారేవండి అన్నీ పోతయ్సడండీ

ధన:—[కోపదృష్టితో] ఆ-ఏమిరా?

స్వామి:—అయ్యా! సీకు చింతేగా నింకేవన్నా వుంటే సన్నడగండి బాబూ. హోహో! యేమందమండే మందమండి! యాయమ ని సూడని కల్లెందుకండీ

ధన:—అహో! ఇదియా త్యాగగా నేనేగి నా కార్యము—

స్వామి:—మరిగల్తే వట్టైదే నండి (అను నర్థోక్తిని)

ధన:—ఛీ-మూరా!

స్వామి:—[గుండెలు బాదుకొనుచుఁ దొందరతో అహో అయో బాబో నాకి త్తానన్నారు గాదండి. తీస్కొచ్చింతరలోతిత్తాని అమ అమ్మ నాపనయిందని నాచేము —

ధన:—ఓరీ? నమా? దానికేమి కొదువ? లోనికి రమ్మిచ్చెదను.

[ఇరువురరుగుదురు: యవనిక దిగజారును]

తృతీయాంకము—తృతీయ రంగము.

స్థలము—ధనపాలుని శయనాగారము.

(జగన్మోహిని ప్రవేశించి భీతిల్లి తల్లడిల్లుచుఁ బాడును)

హిందూస్థానీభైరవి రాగము: ఏక తాళము.

కష్టా! ఏమీ నేని-చ్చోటికిందే బడితిని-నా కిం-కేదిమార్గంబో-
హా నా కిం-కేదిమార్గంబో ॥క॥

ఈ సుగంధం♦బీ సువర్ణం♦బీ సిరాజీ-ప్రతిమలీ
భాసమానం♦బౌసమస్తం♦బీ సెజ్జ హాం-బట్టులున్-నావహాన
సం-జేచవా ॥౩॥

మోసమో, నా♦చేసినట్టి♦దోసమో, హా♦నాసఖుం
డీ సమీపా, నన్♦వసింపం♦డీ స్వాంతమె-ట్లోర్చునో
అయ్యయో, చయ్యనన్, ప్రయ దా, ప్రయ దా ॥౪॥

అయ్యో! ఇది పరుని శయ్యామందిరమని స్పష్టముగఁ లుపుచున్నదే నాథుఁ డే నన్నిచ్చోటికి రానంపిన నీసుందరమందిరంబు లెట్లు నివాసంబయ్యెడిని. ఇదిగో! ఈతండొక్కరుండేలాకో మందహాసమున నిటువచ్చుచున్నాఁడు.

ధన:—[ప్రవేశించి] ఔరా! నేనూహించినంతకన్నఁ బదింతలెక్కుడుగ నున్నదే

సీ॥ సారంగములఁ గేరు♦సారంగముల మీరు
నతివకన్నులు కుటి♦లాలకములు
కనకమును హసించుఁ♦గనకము న్నిరసించు
నళినాక్షి దేహంబు♦నాసికంబు
పవడంబులను మించు♦పవడంబులను నొంచుఁ
బూఁబోఁడికరపదం♦బులధరంబు
పున్నాగము భ్రమించుఁ♦బున్నాగము నడంచుఁ
గాంతపెన్నెఱివేణి♦గమనరీతి

తే॥గీ॥ రంభ నెకసక్కెమాడుఁ గు♦రంగనేత్ర
యూరుయుగ్మము రూపవ♦యోవిలాస
మీ మదాళివేణీమణిన్♦గాముకేళిఁ
గూడనట్టి జన్మంబేల♦కువలయమున

అయ్యారే!

చం॥ దినదినవృద్ధి గాంచుచును♦దెంపున వెల్వడుచున్ గ్రమంబునన్
గనకపృశైలరాజముల♦గండడగించెను దీస ముందు హా!

కనఁగలవో కొ్కా లేదో యను ♦ కొనునకేమి విపత్తు వచ్చునో
యని తనదైకలోన నస ♦ యంబు గుదించెదు చన్నుదోయి జా
మ్మునఁ గదియింపకేను మరు ♦ పోరుల కోటవ నేర్తునే యికన్

జగ:—[ధనోత్కంపితమానసయయ్యురెండడుగులుముందిడి] ఇతఁడేలొకో కులుకుచు నిలచియుండె. పరమేశ్వరా? దురుద్దేశమునఁ గాదు కదా? దురుద్దేశమున నేదైన యెడల నీతంబు దురితంబుల నరికట్టు పరమాత్మని స్మరణ తప్ప నరయ నింకొక తెరవు దొరకదు. ఇసీ! పరులహృదయం బెఱుఁగకే యేనిట్లు పరితపించుట తగునే? కావున వెరపుఁ దొఱగి యీతని దరిఁ జేరి సరగున నాకలతెఱఁగెల్ల నరసెద [పైకి]

శా॥ అయ్యా? యెవ్వరు మీరు?

ధన:— వర్తకుఁడను

జగ:— అ ♦ న్నా? నీదు పేరేమి?

ధన:—[తనలో] ఇసీ! తేని పోని పేరులతోఁ జేఁబుచున్నదే [పైకి] ఓ
యొయ్యారి! ధనపాలుఁడందురు సుమీ!

జగ:—నట్టడవులఁ జెట్టుగుట్టలం బట్టి యిక్కట్టుల కెల్ల నునికి పట్టయి యున్న మాయార్తిఁ బోకార్చిన కరుణామూర్తివేనా?

♦ ఓ సోదరా! తెల్పుమీ
శయ్యామందిర మేమి? రమ్మనిన నా ♦ సంగాతి లేఁడేమి?

అని యేమియో యిది యంతయుఁ జూడఁ దమ్మిపత్రమ్ములలోని నీరమ్ముల ట్లు నామనమ్ము నెమ్మది లేక యొక విధము ననుండె అ
య్యయ్యో! నా కెఱిఁగింపు నాకలవిధం ♦ బాద్యంతము న్వేగమే

ధన:—మత్తమరాళగమనా! ఏల తత్తరపడెదవు? నీవృత్తాంతమెల్ల నీపతిచే నెఱింగి కట్టా! యెట్టిచెట్టులఁ జెట్టుచుండె నిన్నారాయంచపిట్ట మెట్టిపట్టుగట్టిగళముగలదాని మగండని తలపోసి యుత్కేలను గట్టిపట్టుపట్టి నీమగనిఁ గిసురువెట్టి యాయంగుళీయముం జేపట్టి పల్లబోయలం బెట్టి నాసేవకునిచే నాయొద్దకు నిన్ను దేనంపితి. ఇంత వరకు నాకోరిక నెరవేరె. మీద నీయనుగ్రహము నా ప్రాప్తము.

జగ:—హా! జగదీశా! [యని మూర్ఛ మునిఁగి నేలను వ్రాలును]

ధన:—ఔరా! ఈకుంభరదన యమందానందమున నాపొందు నొందకింకను దొంద
ర వహించుచున్నది. కానిమ్మింకెందు పోవును. నాచక్కఁదనంబుఁజూచి మోహి
గ్రహాంబానం జిక్కియున్న యిక్కమలాక్షికే నొక్కఁడనే గాక యిక్కడ ని
క్కన్నెవ్వరు? ఎట్టులైన బుజ్జగించి యీమెని నెట్టిపట్టి నావశంజేసికొన్న మజ్జీవ
ములు నిలుచునే? [చేరంజని] కమ్మవిల్తునేసాయకమ్మా! యిఁక లెమ్ము లెమ్ము
[లేవనెత్తఁ బోవును]

జగ:—[అత్రోమున లేచి చింతాభయాక్రాంతయై వెనుకకుఁ దగ్గి] అన్నా?

కం॥ అంజలి ఘటియించెద నీ
కంజలి నన్ జంపనేల ♦ నీకిది తగునే?

ధన:—పలువన్నెలచిలుక కోతు
సం జలమున నీదరిఁ ద్రో
యం జెలి నను బ్రోవ వీవ ♦ హా! యిది తగునే

పంచ చామరము

అనంగమోహనాస్త్ర మా య ♦ యా రె యంచనంగ నిన్
గనంగఁ బల్కనెక్కుజోదు ♦ కానికస్తి నన్ను ముం
చె నంగనామణీ! ముదానఁ ♦ జెంతఁ జేరి కౌఁగిలిం
చి సంగణింప కున్న నాదు ♦ జీవముల్ చనున్ త్వరన్

జగ:—అన్నా! అన్నా? నన్ను నీ యనుఁగు చెల్లెలిగఁ దలంతువా యా వెన్నక
న్నపట్టి నిన్నేమియు నొనర్పఁ జాలఁడు. నన్ను దయఁ జూడుము. సజ్జనుల
కెన్నునం జనుము.

ధన:—అకటా! మీనాక్షీ? మీనధ్వజుని సూనబాణములకే నీవరకె మూనివెత నొం
దుచుండ ములుకులఁబోలు పలుపలుకుల మరింత యలయింతువేల?

హిందూస్థానీ తోడిరాగము: ఏక తాళము.

సుందరీ! నీ ♦ యందనురాగము ♦ చెందియున్న న ♦ న్నుం దయఁజూడవు
మందమారుతముల ♦ కుందరము నిలునగ ♦ మందయాన ♦ తొందరను ♦
జెందక-నా-నుంగనమా-న్నవా ♦ నందమా-యిది ♦ విందుమా-ననుఁ ♦
జెందుమా

జగ:— హిందుస్థాని జంఝాటి రాగము: ఏక తాళము

ఏన్నా? తెగునా ♦ చెల్లెలిఁ గోరఁగునా ♦ మది-నాలోచింపవే-సు

గుణా? అయ్యో! నివాదంబులన్ గొల్పుచున్నా?-నాదుప్రా -ణం

బుల వినుచున్నా? నను దయఁ జూపు మన్నా? ♦ నానాశఁ

కొప్పుమన్నా ♦ వగదిగనా ♦ తగఁదగదే ♦ వగనిఁక మా ♦ నగఁదగదే

భగ:— ఇందుముఖీ? నన్నెందు కట్లు మాటిమాటికిం బిలుచుందువు?

కమాసు రాగము: రూపక తాళము.

మందగమన? నీ ♦ యందము ♦ చందము ♦ చెందము ♦ సందడి జేసెనుగా

కందర్పుని ♦ వాఁడరలకె ♦ ట్లోంపు ♦ నింపు ♦ నుండక? ॥మం॥

జగ:— నాకు నన్నవను ♦ నీకుఁ గలమూఁకిష్ట ♦ నీకు వేడ వి ♦ వేకమేదో

శ్రీకృమాంపు ♦ నాక కోర్వ ♦ శోక ♦ రాకు ♦ నాకున్నై ॥నా॥

భగ:— కోమలగాత్రి? నీ ♦ స్వామిని వేడిన ♦ నీమది కఠినగ ద ♦ దేమి

గానుకో

రామ? నీ యధ ♦ రామృత మిడి ♦ కాము ♦ బాధ ♦ దీర్పవే ॥మం॥

ఇంక నేనోర్వఁ జాల. మందుకల్పక నీ యధరసుధారస మిమ్ము [అని

మీఁదికి రాఁగను]

జగ:— [తప్పించుకొని] అన్నా! నా మాట లాలింపవా?

హిందుస్థానీ ఖ్యాల్ రాగము: ఏక తాళము.

నీ-మనమును ♦ గనుఁగొను-మా ♦ యో ♦ సుగుణ ♦ మాటే? నను ♦ నన

ను మునుపను ♦ తగునె ♦ తగవో ♦ మిగుల ♦ వగను ♦ దిగవిడి ॥మా॥

నరి పెర ♦ గరితను ♦ గరకర-బట్టెద-హా! యహో-యహో-యహో ॥మ॥

భగ:— జిరమర లేలను ♦ మరుఁడంగారములు ♦ చురుచురు-చురుకుకు బాణ

ములు-బిటుఁ-బటుపెను ॥మా॥

మీనానేత్రీ! ఈదీనుని ప్రాణములు గాపాడవా?

జగ:— ఓనా భ్రాతా! ఈమునిని మానము గాపాడవా? మానము ప్రాణము యధి

కము? నీకిది యుక్తమైనదే నీతిమాన మాగవారికన్న మగవాలి కిఁక నుదూష

ణేల?

శూ:—కఠినహృదయ! నీ మాటలు కరుణ కలిగిన వేనా?

శ్రీ బ్యాహారావళీ రాగము: ఏక తాళము.

చాలించు • జాలనే యింకేల • జాలు • చాలు నే నిఁక

పాలుసి • శోలుడు • పుణ్య శరంబులఁ

జాలముంచెను • బాల • జాలము • సేయకే • తాళు • జాలి

నగ:—అయ్యో! జెయ్యోర్వన్ వేసిన నా కార్యములు మా యాడునని తప్పు. మ

నతీసంగమము వేమ మాత్రమేని సుఖము? సున్న దానము నడుపు జేసైన నీ

భావింపుము.

శూ:—క్రోధమున నీ తోయజాండీ! నీ నా యమ్ముల నిక నాథుని ప్రాణము

కసంత రాగము: రూపక తాళము

వినుఁ • విను • విను • విను-బలిమిని-నైనను-బట్టి-గినసేవిన

నునుపున నెంత చెప్పినను • ఘన హేరికో • వినకుండిన ||౧||

నన్ను • చిన్న • యెన్ని-వేషు-కొన్న • నన్ను • నన్నులాగ

వినకుంటివి • వినకుంటివి • చనకుంటివి • మనకుంటివి ||౨||

శూ:—[విశ్చయముఁ వచ్చతో] ఈతఁడు నన్నుఁ చంపుచున్నాఁడే హా! దైవమా! ఏమన్న?

నీలాంబరి రాగము: రూపక తాళము.

నాపైనఁ గరుణ రానీగా-హా!-నా • పాప మేమియో

ఆ పరమేశ్వరుఁడైన వేగ • తోడఁ జేయఁడో 1.

[దైవము నుద్దేశించి] నే-నోపఁ జాలఁ • బాపు నా వెత • పాపనాశకా!

యీ-పాపి-చూపు • కోపులకు నన్ • బ్రాపు చేయకే 2.

కాపాడరమ్ము • కోపమార్చి • యో పరాత్పరా!

నాపాలి-దైవ-మీవె-కావె • గోపబాలకా! 3.

ఇఁక నీతనితో సామవాక్యములు పలికెడి గార్యము లేదు. నాసంకమును

జెడఁ దీయ గట్టిపట్టుపట్టి యున్నాఁడు. మానము వెడఁబాయుటకన్నఁ బ్రాణము

వెడఁబాయుటయే యుచితము. ప్రాణమును వదలితినా నాకన్నై నిల్చు నాప్రా

ణనాథుని ప్రాణములు పోఁగొట్టిన దానన గుదును. వాని ప్రాణములు నేనేల తీయ

వలయు. మున్ను రజనీచరగురుఁడగు శుక్రాచార్యులే

ఆ॥ వె॥ వారిజాక్షులందు ♦ వైవాహికములందుఁ

ప్రాణ విత్త మాన ♦ భంగములను

జకిత గోకులాగ్ర ♦ జన్మరక్షణమందు

బొంకవచ్చు నఘము ♦ వొందద" నియె

కావున నొక యసత్యము నాడి మాన ప్రాణంబులు రక్షించు కొనెదను. [ప్రకాశముగా] వైశ్యవర్యా ఏల యిట్లా గ్రహపడియెదవు! నాయందు నీకుంగల మక్కువం దెలియ నిన్ని పలికితినే కాని వేరుకాదు. నీగృహాభ్యంతరమునఁ జిక్కి యున్న నే నీకె సెందు బోఁగలను. నీకోరిక నీవరకె నెరవేర్చి యుందుఁగాని నా కొక్క యార్నెలల వ్రతముండె. దాని నెరవేర్చిన పిమ్మట నినుంగలసి సుఖించెద. క్షమింపుము. కనుమూసి యీ గడవుదినములు గడపుము. చనుము.

ధన:—ఒప్పులకుప్పా! ఇప్పటికైన నీకు నాపై కృపవొడమె నంతియే చాలు. నీ చెప్పిన చొప్పుననే వర్తింతు. (తనలో) అబ్బా! ఈయార్నెల లెట్లు పుత్తును. కానిమ్ము [అని తల యూపి చనును]



తృతీయాంకము: చతుర్థ రంగము.

[స్థలము: కల్లుపాకల సమీపము.]

[స్వామిగాఁడు త్రాగి యాడుచుఁ బాడుచు ప్రవేశించుచున్నాఁడు.]

హిందూస్థానీ బేహాగ్ రాగము: చాపు తాళము.

అరె-నాకింక్లోటేంయిటీ-మాటి ♦ నాకు లేందేంయిటీ

నాకాడ నిన్ని సంచు లుండ ♦ నాకీ నొ క్రేంయిటీ 1.

వహ్వా! యెంత డబ్బిచ్చాద్రా నాయ్నా కోమటి

బలె.ఆడబ్బపిస్తా-యింకా ♦ అన్నిగడిత్తా

ఆ-నాఁడబ్బాడ్తాత్నాక్లేని ♦ యైచ్చర్యంతో నుంటా 2.

ఐచ్చర్యంవొకటే ఆర్నా నా సాంయి ఠంగా యింక నూసొక్క-నాసోకు. నా

కొన్నాళ్లూరుకుంటూ ♦ గొప్పమేడ గట్టిత్తా
మ-రేనొన్ని మంచి రంగుల్తెప్పిం ♦ చేయించి సూత్తాంటా 3.
ఇంక-దాన్నిద్దూకొన్నా-యింటి ♦ దాన్ని దిపిత్తా
ఇహిహీ-దాన్నిద్దేన్నపడి నామీదదప్పడి ♦ తందనాలాడ్తాంటా 4.

మరి నామేద్నాసి తల్లీ సిగ్గాయ్య గొప్పోల్లూరోక్క


దాన్నిద్దేకైనై నా-మాట్లా ♦ ద్దామ నొత్తేనా
మంచి-పన్నిదున్న పబువుగార్నాలె ♦ పల్కారిం పకూరొక్కంటా 5.

మరిం కీలాగే వుంటానా? యింకీడెంకమ్మ కల్లు తాగ్తానా? అగ్గాఅండా షీ రూడాలి సిగ్గాయ అనాది జేడ్డీ తాగితే యేంయి గవ్రం యేంయారిసా అగ్గో యింక నేనూ గొప్పోన్ని గాదూ, కాబట్టి ఆగొప్పోల్ల మల్లే

మంచి బరంది తెప్పిత్తా-బలే ♦ మాంసం వండిత్తా
అరె-కొం చెంకొం చెంయాగి రొట్టెల్ ♦ ముంచుక్క తింటుంటా 6.

బల్లా యీతాప్పు డుద్దోగంలో మాతరం శాబా-శాబా-ఇన్ శాబాస్ మా మంచి గవ్రం మామంచి డబ్బు [తూలుచు కక్కుచు నడచును]

గద్యము. ఇది శ్రీమత్ సహస్ర సహస్రపత్రమిత్రప్రభాభాసమాన
శ్రీరామకరుణాకటాక్షవీక్షణాసాహాయ్యల కవితాధౌరేయ
సుకవివిధేయ పైడిపాలగోత్రోద్భవ పామర్త్యాన్వయా
ప్రదీపాబ్ధినవనీత వీరస్వామాఖ్యతనూభవ
ంగమాంబాగర్భశుక్తిముక్తాఫల బుచ్చిరా
జప్రణీతంబైన శ్రీసంగీత జగన్మో
హినీనామ నాటకంబునం దృతీ
యాంకము సంపూర్ణము





శ్రీ

శ్రీరామసహాయమస్తు.

సం. త జగన్మోహినీ నాటకము.

చతుర్థాంకము: ప్రథమరంగము.

[జగన్మోహిని కన్నుల నీరు గార ధనపాలుని మేడకై పోవుచుండును]

జంఝూటి రాగము: రూపక తాళము.

హాహా! నా బహిఃప్రాణమా నన్నీవిటు నను గనకుంటివదేమో ||హా||

సాహసా జవరాలినాకై మహాగ్నిన్ వహించితివి నా ||హా||

ఉ॥ మానుని నేయుచూచుటకు మారశరీర! గుణాకరా! స్ఫురత్
స్ఫారవిచారనేర! ఘన సారపటీరసువర్ణగాత్ర! న
న్నేర విచారవారినిధి నింతగ ముంచితివా మనోహరా!
రార కృపారసంబునను రాజిలు బారలఁ జేరఁదీయరా!

సీ॥ నిను మాని యొనలేని ఘనశోకవనిలోన
ననిశంబు మునిఁగేను మనుచునుంటి
నన్నుఁ గావఁగను లేవె విని రావె మనసీవె
చనియుంటి వనియాత్మఁ గినిసియుంటి
నిను తెల్పెదను హార్మ్యమున కేను జనహేతు
వును మార్మికను జేత నునుప నీది
యని విస్మృతను భ్రాంతిఁ గొని వచ్చితిని గాని
కన లేదికను వేరు మనము నందు

తే॥గీ॥ మనసిజాకార! యనఘ! నా యనుఁగు ఱేఁడ!
వనిత? నీవగ్నినుఁదుకుమన్నను నురికెద

మునుఁగు మన్నను నీటను ♦ మునుఁగుదు నీకె
ను నితర మెదియొనరుపుమ ♦ న్నను నొనర్తు

అయ్యో! మూర్ఛత నొందుచుంటి. దైవమే తప్పఁ జూచుచున్నప్పుడు నా నెచ్చెలి యేమెయొనరుపఁ గలఁడు. హా! వైకుంఠనాథ!

సీ॥ లలిఁ బ్రోవ నీయమా ♦ లయము వే డాయుమా
న్యాయమా శ్రేయమా ♦ మ్నాయవంశ!
తలఁపవు కూర్మి మా ♦ తొలినాటి కర్మమా
మర్మమా ధర్మమా ♦ కూర్మవర్ష్మ!
పగబట్టి సింతమా ♦ పయి నీకు పంతమా
యెంత మా యంతమా ♦ వంత పోత్రి!
నమ్మఁ బ్రోవ భారమా ♦ నావల్ల నేరమా
వైరమా యో రమా ♦ పతి నృసింహ!

తే॥గీ॥ వామఁ బ్రోవుము వామన! ♦ ప్రమదఁ బ్రోవ
రా పరశురామ! రామకై ♦ రమ్ము రామ!
కృష్ణవేణిని బ్రోవరా ♦ కృష్ణ! బ్రోవు
బుద్ధిమతిని బుద్ధ! కలికిఁ ♦ బ్రోవు కలికి!

ఉ॥ నేటికి నారుమాసములు ♦ నిండఁగ నుండెను గాని నాథుఁడీ
చ్చోటికి వచ్చుజాడ కను ♦ పింపదు కాయలు కాచె నేత్రముల్
వాటిలు మానహాని తెల ♦ వారిన వైశ్యునిచేత శ్రీహరీ
యేటికి రిత్తకోరికలిఁ ♦ కేటికి సౌఖ్యము లేటి జీవముల్

వేరొక్కరి యొక్క టకు సహాయముతోఁ బనుండె. ఏమి చేయుదును? నాకింక యే ప్రాప్తమని నా వంతులు పోనాడుదాన. అయ్యో! విధి యీ చెరసాల నంతె యుండునట్లు నానుదుట వ్రాసెఁ గాఁబోలు

కం॥ కట్టా! తెచ్చినధనమును
గుట్టుగ వెచ్చించ కేల ♦ గుట్టితి రవికన్

గుట్టికిం జో దాసను నే
కట్టెడికెం బత్కనేల ♦ కర్తృము గాదే

చెన్నరో! «బుద్ధిఃకర్మానుసారిణీ» యను నుడివి నిజము గాదే మఱియు

కం॥ పూర్వపు జన్మమున నెవరి
గర్భంబున నుసురెఱుంగక ♦ గాంచితినో
నవి యు సమముగఁ జూచెదా
సర్వేశ్వరుఁ డేల పిలుచు ♦ సాధింపక నన్

[కలాశనాన్వితమై] ఈ వణిజుఁడు నన్ను వచించి యిటుసంగొనివచ్చుటచే నీనిఁ దియగ వచించుట యొక పాపకృత్యము కాదని నాకుం దోఁచెడిని. కావున నేనీరేయి నొక నిచ్చెన నాధారంబు చేకొని యీహార్మ్యమును వీడి చనెద. ఏమ్మటి నాపాట్లెల్లున్ననట్లుగు. అకటా! యింక నామోహనాకారుని నామనోహరుని ముద్దుమోమును జూచు భాగ్యంబు నాకు లేదు. హా! జీవితేశ్వరా! మనకు నేటితో సరియా [మూర్ఛనొందును]

[ప్రవేశము: జయంతుఁడు పిలపించుచు.]

సీ॥ హా! జగన్మోహినీ! ♦ హా! జగన్మోహినీ!
హా! యిందువృదన! యెం ♦ దరిగినావె
హా! జగన్మోహినీ! ♦ హా! జగన్మోహినీ!
హా! చకోరాక్షి! యెం ♦ దరిగినావె
హా! జగన్మోహినీ! ♦ హా! జగన్మోహినీ!
హా! శుకవాణి! యెం ♦ దరిగినావె
హా! జగన్మోహినీ! ♦ హా! జగన్మోహినీ!
హా! యంచయాన! యెం ♦ దరిగినావె

తే॥గీ॥ హా! జగన్మోహినీ! మనో ♦ హారి! లతాంగి!
అకటకట! నన్ను వీడి యెం ♦ దరిగినావె
హా! జగన్మోహినీరాణి! ♦ హా! సుగాత్రి
అయ్యయో! నన్ను బాసి యెం ♦ దరిగినావె

మానినీ! నేనామిగిలిన పుష్పములు చేకొని మనోహరంబగు కాసారప్రాంతమునం జేరి నీవు కన్పడమి నీకై వెదకి వెదకి వేసారి యబలవగుటచే నీవీయూరు విడిచి యెందును బోఁజాలవనియుఁ బరుఁడెవ్వఁడో నీసుందరవదనారవిందము గని మరుబారిఁజిక్కి యేదేని ఘోరకృత్యము గావించి యుండవచ్చుననియుఁ దలంచి యీయారుమాసముల నుండియు నున్మత్తుని రీతినీ పట్టణమంతయుఁ గలయ వెదకితిని. కాని నీవు చిక్కవైతివి. ఇంక నెట్లు నా మేనఁ బ్రాణంబులు నిల్పువాఁడ. మరియు నాకతము నన్నను మరపునకు రానీని నిన్నెట్లు మరతును

తే॥గీ॥ వసుధఁ గల్హారచంపక ♦ కుసుమములును
హంసశుకపిక కేకిను ♦ లాదియైన
పక్షులును సుధాంశుండును ♦ వరలుచుండ
మిగునవనో! యెట్లు నే నిన్ను ♦ మరవఁ గలను

అయ్యయ్యో! దేవీ! నీసౌందర్యము నేనెంతని వర్ణింతును!

సీ॥ పురివిప్పియాడెడు ♦ పురులుఁగో తుమ్మెదగుంపో
విషధరమో సతి ♦ వేనలి యొకో
శశి కాలఁ దాపిన ♦ వజ్రపుతునుకలో
తారలో తరళాక్షి ♦ గోరులౌకొ
కప్రకుంభములో పూ ♦ బంతులో మేలి ల
కుచములో కోమలి ♦ కుచములౌకొ
మృణాలములో ♦ పుత్తడిబొమ్మయో
తొలుకరిమెఱుంగో తో ♦ య్యాలి యొడలౌకొ

తే॥గీ॥ గొంటు భ్రమసును గండించెడి ♦ ననలుమనముల
నొప్పుచుండును గాదె నా ♦ యునిదనిన్ను!
నా మనోహారి! నానాతి! ♦ నాచెలంది!
నా జగన్మోహినిరాజ! ♦ నా లతాంగి!

ఉ॥ మేలగు కల్పవృక్షములు ♦ మించును గాంచనమున్ బవిత్రమున్
జాలఁగఁ గూడఁ బెట్టి ధనిఁ ♦ జానను గీర్తి గడించుకొంటినే
నేలను యౌవనమున్ వనను ♦ నొప్పఁగఁ జేసియు మందబుద్ధినై
కాలమునింపఁ గష్టముల ♦ బాల్యము నుండియు వ్రాయఁ జేతు నా
ప్లాణేశు సూనసుతు నేఁటి ♦ నా వనవాసిని ధాతకియ్యగా!

(అని జగన్మోహిని యున్న మేడయరుగునకై మూర్ఛనొందును)

[జగన్మోహిని మూర్ఛనుండి లేచి]

సింహేంద్రమధ్యమ రాగము: రూపక తాళము.

ఎన్నఁడు నా-కన్నులారఁ ♦ నిన్ను జూతు-నన్ను తాంగి!
క్రిన్నన నినుఁ జూచు భాగ్య ♦ మున్నదో లేదో యెఱుంగ 1.
నా-కన్న తండ్రిఁ బాసి మన ♦ యున్నత తుల్లెల్ల బాసి
బన్నముల నొందిన నీ ♦ వన్నఁ జాలునను కొంటిని 2.
ఎన్నరాని కష్టముల ♦ నెన్నియైన నోర్చియుండు
నిన్ను నన్ను వేరుపరిచె ♦ నన్న! దైవమెట్టిలోస్తు 3.
వున్నె మెంత నోటబ్రాయెను ♦ యున్నరు లధర్మరీతి
సన్నుతచరితల నేచఁగ ♦ వెన్నుఁడైనఁ బ్రోవఁడయ్యో! 4.

ఇఁక నేనేమి చేయుదును? నేని యారుమాసముల నుండియు గడియల లెక్క-తో మ్రతమను మిషచే నా నాథునకై పరితపించుచుంటి. మఱియు నీ రెండుదినంబులలోను వాని ద్రవ్యమంతయు వ్యయపర్చి ఋణగ్రస్తుని జేసి పెక్కు-లు దానధర్మములు చేసితిని. కామాంధుండై యొడలెఱుఁగక నేఁ జేయుమన్న కార్యమెల్లను జేయుచున్న యీతఁడింక నన్ను విడమటకల్ల. నామనోనాథుని గనుఁగొనుటంతకన్నకల్ల. అకటా!

ఆ॥ వె॥ మూల్గుచున్న నక్క ♦ మూఁ బుపైఁ బాటి
పండు పడినయట్లు ♦ తలఁప మాకు
కష్టములుపడుచును ♦ గాసి నొందుచునుండఁ
గలిగె నీ వియోగ ♦ కష్టమొండు

ఆ॥వె॥ ఇనుముఁ గూడుకతన నగలుగ కొను సువర్ణ
తాడన మను సామెత వలె భువిని
నన్ను గూడను గద నా నాథ నీకిట్టి
దుఃఖ మబ్బె నేనె దుష్టురాల

[వామనేత్రం బదరు] ఆహా! శుభప్రయాణములఁ దెలియఁ జేయు నా వామనేత్రం బేటికిట్లదరుచుండె. నాథు నాకిమ్మర్తి నేనిఁ జూచుభాగ్యమబ్బునాయేమి? కట్టిది. పరులెఱుంగని కట్టడులఁ బడియున్న నన్నుఁ గరుణఁ జేసెదెట్లు? ఇఁక ప్రాణత్యాగమే మనము నిశ్చయించుకొనినదేగదా

తే॥గీ॥ మానమును గాచుకొనను హార్యమును పీడి
యడవులను జేయవలయుఁ బ్రయాణము లేక
ఏమిది? యింతలోనె నా దక్షిణనేత్రము నదర సాగె. ఇఁక నేమున్నది
అంద నేకము లిడుముల నొందెదనుచుఁ
దెలిపెడిని దక్షిణపు నేత్ర చలనమకట!

ఎట్టికష్టములైనను సరియే యనుభవించుదానఁ గాని యిట్టి కష్టిఁడియింటనుండనోప. హా! ప్రాణేశా! నాకై పరితపించుచు మీరెందేనిఁ బ్రాణాపాయవేళ మొనర్చితిరా లేక జీవములతో నుంటిరా? [చింతించును]

జయం:—[మూర్ఛ తేరి] హా! మత్ప్రియసఖీ!

మ॥ కదియన్ జంద్రుని రాహువేగుచును వే కాన్పింపనీ మోముతో
నిదియో బింబము లేక యయ్యదియెయుం చెంతో వితర్కించిన
వదనంబందుఁ గళంకమారయమిఁగా వానిన్విగ్రహింపంజనున్
ఓ రాకాశశాంకవదనా? ఆలావణ్యామృతములొలుకు
వదనంబున్గనువాఁడనే మగుడ నా భాగ్యంబు నాకబ్బునే
అయ్యయ్యో! నాయట్టిపాపునకా నీయట్టిసుగుణసౌందర్యసతీమణి లభించునట!

శా॥ ఆకీలన్ నిను పీడి రామిఁ గని కాయంబెల్ల కంపింప న
న్నేలా దొంగటఁ జేసి పోయితివి భూమీశాత్వరిన్ బ్రోవవే
"యాలస్యం బమృతం విషమ్మ"నెడు నర్థం బెంచఁ జెలంగఁగ దే

యాలింప శాసనసంతనిర్దయుఁడవే, యయ్యయ్యో! యెందేగుదం
చాలాపించితొ దూరినితోఁ పిసినితోఁ, యచ్చోటులం జూచితిఁ
జాలిం గొందికి నిన్ను సేఁడెత్తిన౯, చానా! జగన్మోహినీ!

జగ:—[ఆలకించి] హా! యేమిది? ఎవ్వరు నన్ను పిలుచుచుండిరి? నిజముగా నాకి ట్లు వినంబడెనో లేక భ్రమయుచుంటినా? అట్లు గాదేని మఱుఁగున నుండి నా వాక్యములాలించి పరిహాసమాడుచుండిరా? నిట్టి మంచికృత్యమునకు సాహసించునా? అ ట్లొనర్చుటకును నా నాయకుఁడెట్లు నేర్చును? ఆశ్చర్యకరమైన విధముగా నే నాదినమాదిగా నన్ను నవరతము వెదకుచుండె యిట్టిది నేను గ్రహించనా? ఎవ్వరైన నేమి చూచెదము [అని క్రిందికి తొంగి చూచుచున్నది]

జయం:—జగన్మోహినీ! జగన్మోహినీ! నన్ను దయతో మన్నింపుమా!

జగ:—అహా! ఇంకను సందియమేమి? నా భాగ్యవశమున నేఁడు నా ప్రాణేశుఁ డివ్వోటికేతెంచె ఇఁకనన్నుఁ బోలు ధన్యలెవ్వరు. నేనిట్టి దశనుండ నిఁకను సం భాషింపుదు? కానియిప్పుడేను నాకన్నులార చూచి యానందపరవశనైతిని. (ఒక చీటిని జయంతుని ముందుఁ బడవైచును)

జయం:—[సంభ్రమమునఁ జీటిని గాంచి] ఇదియేమి! యీ వ్రాఁతచీటి నెవ్వరు బా రవైచిరి. ఈమేడ నుండి తప్ప నొండొకచోటనుండి యిది వచ్చుటకేమియు నా ధారములు గనుపింపవు. [పైనఁ జూచి జగన్మోహినినిఁ దిలకించి] ఎవ రీవనిత? ఇందువైనను గ్రింద పసుపు వదనంబున బాష్పంబులూర నిట్టూర్పులతో ని ల్లలా గృహ ని చారించుచున్నది. చూడఁజూడ నా మనోహరవలె నే కాన్పించుచున్నదే! నిక్కమా లేక కలయా? నిరతమా మోహనాంగినే తలంచుచుఁ బరితపించుటచే నితరకుశేశయనయనయయినను నాకన్నులకిట్లు కనుపించుచుండెనేమో ఏదినిశ్చ యించుకొనను నాకుఁ దోఁచకుండె

జగ:—ప్రాణేశా! పదరానియిడుమలు మీకుఁ గల్పించిన జగన్మోహిని యియ్యదియే

జయం:—[పులకాంకితుఁడై] ప్రాణేశ్వరీ! నీవీసౌధముననుంటి వెట్లు?

జగ:—మనోహరా! మీకనుగప్పి మీరత్నాంగుళీయకముం జేఁబట్టి నాకానవాలు గాఁ జూపి యీవణిజుఁడు నన్నుఁ నవంచించె. నాఁడు మొదలు మీరాకకై వే చియుంటి నేఁడది సఫలమాయె.

జయం:—ఔరా! లోకమెంత నీచమైయున్నది!

ఉ॥ భామినులొంటిమైఁ దమకుఁ ◆ బాపవశంబునఁ గంటఁ బడచో
భూమిని, దుష్టకోరికలు ◆ పుట్టి యధర్మమటంచు నెంచ
కామశరంబులన్ వగిలి ◆ గర్వమదంబునఁ గన్ను గానకా
భామల బుక్కిటంబులగు ◆ బాధలనుంతును మాన్పుతల్లిగా!

ఇట్టినీచులు వారల వారు సుందరులగు మందియానలపాలఁ బ్రమాదంబులు విన్న,- నాకీ ఓరీ! వైశ్యా! ''అతివినయం ధూర్తలక్షణమ్మ''ను మాట నీయెడఁ బాడకత్తైనదా

జగ:— నెచ్చెలీ! గతజలసేతుబంధనమేల? ఆయువు క్షీరముగా యుండు

జయం:— [కీటికి కప్పి] తే॥గీ॥ ''నాథ! యీ నిశీధమునను ◆ సౌధమునకు
నిచ్చెనను వైచి క్రిందికి ◆ దిగుచు దాని
నెనుకలకంటను బడకయుం ◆ డునటులిచ్చి
పోవుదము సుఖప్రదమైన ◆ తావునకును
కాన మీకు తిన్నగఁ బన్నుండి యుండఁ దగ.''

చెలీ! ఇది చక్కని యుపాయము చేసినట్లు యీ ప్రదేశమునఁ బనుండెద. నీవు నీజాగ్రత్తతో నుండుము. పోమ్ము. ఏల యన

సీ॥ మనబాధలను గాంచి ◆ మనమున నెనరుంచి
యనలరశ్ములు చూపెఁ ◆ గినిసి గినిసి
కార్యంబు గానమి ◆ కటకటంబడి మొగ
మెఱ్ఱనౌపర్యంత ◆ మేడ్చి యేడ్చి
ఛాయపుంజపుబంట్ల ◆ జాబిల్లికడకు వే
మనవార్తలెఱిఁగింపఁ ◆ బనిచి పనిచి
పక్షులనాదిగాఁ ◆ బనిమాన్పి గూండ్లకుఁ
గోలాహలంబెచ్చఁ ◆ దోలి త్రోలి
తే॥గీ॥ కమలములమోదమును నీటఁ ◆ గల్పి కల్పి
చీకటిని లోకమున వ్యాప్తిఁ ◆ జేసి చేసి

సుజనుల యెదను దుఃఖంబు ♦ చొచ్చి చొచ్చి
లోక బాంధవుం డేగెను ♦ లోగి లోగి

తెరవ్రాలును.

చతుర్థాంకము: ద్వితీయరంగము.

(మేడకు నిచ్చెనవైచి జగన్మోహిని కూర్చుండును. జయం:— తెన్నెపైఁబన్నుండును)

బల్లి:—[ప్రవేశించి అరరె! యీ కొంపటోఁడెంత కొవ్వెక్కున్నాఁడోగాని అమ! అమ్మ! బంగారు చామాన్లు రెండిచామాన్లేనంట దానమిచ్చేత్తం ఇంకా యీఁ డింట్లో యెంతచామున్నదో ఎల్లా నాకరే యీగోడ ల్తడిమికన్నంవేసో యె క్కోలోనదూర్తేవుం నాతమాసా తడుమగానిచ్చెనతగుల అబ్బా! యిదేంయి ట్రా [చేతితో స్పృశించి] ఏంటిది? నిచ్చెన్లాగుందే. ఆ- చ్చినే. ఇక్కడేం ర్క్కాశారో? కొంపతీసినన్నట్టుకొంటానికేమో? ఛీఛీనన్నేపట్టుకోటం ఈల్లుగా ఁతిరుమూర్త్రలావాలి హెహె అంతే ఏదోపొరపాటూ క్కడమర్చిపోయా ను. ఇది నాను సాలాబాగుంది. [అని మెల్లఁగ నిచ్చెనకెఁ బ్రాకును]

జగ:—ఏమిది? నిచ్చెనమీదికి మనుష్యుఁడు మెల్లగనెగఁ బ్రాకు శబ్దమయె డిని. వేరెవ్వరైయుందురు? నాయాలస్యమునకోర్వ నాప్రాణనాథుఁడే యిటు చ్చు చుండెఁగాఁబోలు? (మెల్లఁగా) ప్రాణేశా?

బల్లి:—ఓరినాయెన్నా యిదేంటి? [అని నెమ్మదిగ దిగి] ఇదేంటో పామేశా అంట యినబడ్డేంటి నేనేంపామేశాను [అని యాలోచించుచు నిలచును]

జగ:—పరులు విందురని కాఁబోలు నానాథుఁడు పలుకకుండె [అని క్రిందికి దిగి వచ్చి] ప్రాణేశా! పోవుదము నడువుము

బల్లి:—అమ బాబో యిదెవత్తో కిందికి దిగొచ్చి నడుమంటదేంటి పాడేశా పాడే శా అంట కూడాను సరే నేనొకటనుకొంటే దేఁవుఁడింకొకటనుకున్నాడుఁ. పోనీ మంచి పెళ౦ దొరికిందింతేచాలు. దీన్తిస్కల్లి పెండ్లాడ్తా [అని వాఁడు ముందునడువ జగన్మోహిని వెంబడించును]

చతుర్థాంకము: తృతీయరంగము.

[స్థలము: అరణ్యము. ప్రవేశము:- బల్లిగాఁడు, జగన్మోహిని]

యదుకులకాంభోజి రాగము: ఏక తాళము.

బల్లి:—సిక్కింది, ♦ సిక్కింది, ♦ సక్కనిపిల్ల-వవ్వా ♦ సిక్కింది బలే
సిక్కింది-నాకు-దక్కింది, సిక్కింది-ఒక్క తెపిల్ల ‖సి‖

మక్కువతో ♦ నొక్కసారి ♦ సెక్కిలి ♦ నొక్కినసాలు ॥సీ॥
పొందగోరుచు మురుపుంచే ♦ వందపనకు - అయ్యో ♦ దొంగవాల - నే ♦ నుం
డాల ♦ వండలైనఁ బెట్టిదీని ♦ చంపనునే ♦ నుంచెదను ॥సీ॥
కల్కిరింపబాల నాపై ♦ యల్కనేమో - నవ్వ ♦ సెల్కనేమో - నే
ల్ - సెల్కలకొల్కి - నవ్వా - మగనిప్రాణములకి - హా హా ♦ పల్కరిం
పకున్ననరే ♦ కల్కిని నేఁగూడెదను ॥సీ॥ [అని బహువ్యాకులమనస్కుఁడై తి
రిగి తిరిగి దొంగగూర్పులు చూచుచు శిలోపరిఁ గాలుసుచు నవ్వుచున్నాఁడు]

జగ:— తెల్లవారుచున్నది గదా? ఇప్పటికే కడుదవ్వు నడచితిని. ఆయాసముచే నెంతో గాసిల్లుచున్నది. ఒక్కింతసేపిచట విశ్రమింప నా నాథువేడెద ము సోహారా! [యని పరికించి భయముచే] ఇదియేమి? వీఁడెవఁడు? అయ్యో! దైవమా! యేలయిట్టి కష్టముల పాల్జేయుచుంటివి?

తే॥గీ॥ వనిబాధలు తప్పించి ♦ ప్రాణనాథు
నప్పగించితివి కృపచే ♦ నంతెచాలు
దైవమా యని మనమునఁ ♦ దలఁచుచుండ
నన్ను ద్రోతువె యీ ప్రాణ ♦ నాశకుడకు
[ప్రకాశముగా] ఓయీ నీవెవ్వఁడవు?

బల్లి:— నేనా యిగ్గో నేనేనా యేశానుగాను అకేంటి పాడేశానుగాను

జగ:— [విచారగ్రస్తురాలై] అక్కటకటా! వీఁడెట్టి పాపపుపల్కులు పల్కుచుండె

బల్లి:— యేంయిటీ దొంగమొగమెడ్తున్నావ్? ఇగ్గో నూడు నేనూ దొంగోడ్నే నా దగ్గిర సొగుతియ్యనుకొన్నాఁవేంయి నియేసాలు?

జగ:— అయ్యో! వీఁడు దొంగనని యనుచున్నాఁడు వీని నెట్లు తప్పించుకొందు?

తే॥గీ॥ వీనిచేఁజిక్కియుంటి నే ♦ పీలు తప్పి
కానఁగా రాని కటికిచీ ♦ కటిని వీఁడు
కానకయె తెచ్చె నన్నవ ♦ మాన పరుప
మానహానికంటెను మేలు ♦ ప్రాణహాని
[ప్రకాశముగా] చోరా? నన్నిటేల కొనివచ్చితివి?

బల్లి:—ఆఁయ్ నేందీస్కొచ్చావు పాడేశానదంటే సరేదానబ్బసిగ్గోసిండబ్బెప్పుడవ్తే అప్పుడే దొరుకుద్ది పెళ్ళంయెప్పుడు దొరుకుద్దని కోరుకొన్న దాన్నిడ్చిపెట్టుం మంచిదికాదని వత్తేయిలాగంటావ్. యేంయినీ ఒగలాడి తనం

జగ:—[తనలో] హరి హరీ! మనోహరా! నీనారి నొకనీచుఁడిట్లాడ సహింతువా?

ఉ॥ నీచుని నిన్నుగాఁ దలఁచి ♦ నేనువిమోహత వెంటరాఁగ స
న్నేచుచు నుండె వీఁడిచట ♦ నీవట నిద్రనె యుంటివో కటా!
లేచితొ లేచి నన్ను గన ♦ లేమికిఁ జింతిలుచుంటివో యిఁకన్
వేచియె యుంటివో యచట ♦ వేగుచునుంటివొ రానటంచు నేన్

ఓసూర్యచంద్రాదిగ్రహంబులారా! బృందారకులారా! మీకైనఁ గరుణలేదా?

చం॥ అడలుచునున్న నన్ను గని ♦ యాత్మకరంగక యుంట పాడియే
యుడుగదు కోరుకోర్కులని ♦ యెల్లపుమన్మథు కొల్చెదన్ గదా
పుడమిని నిట్టివేళ ననుఁ ♦ బోవిడుటేటితలంపు వేగ నా
యొడయనికైన నాయునికి ♦ నొప్పుగఁ జెప్పరె ప్రోవఁ జూడరే

బల్లి:—ఆలోసనేంటీ నేనందగాడ్ని గానవా నాకన్న సక్కనోఁడీ లోకంలోఁ గాదు గందా మరే లోకంలోఁ దొర్కఁడు. ఈఆలస్సెంయెందుకు మనదలపిల్లా!

జగ:—[తనలో] హారా!

తే॥గీ॥
తానె యున్నటనెక్కుడు ♦ తమ్ముమించి
నట్టివారలు భువిలోనఁ ♦ బుట్టలేద
టంచు మంచిచేష్టలనేమి ♦ యెంచకుండ
మసలుచుందురు గాదె యీ ♦ మ్రాగతిలను

హిందూస్థానీకమాసు రాగము: ఏక తాళము.

కానుపికిలేని—గాని రానపుడు ♦ కాంతారమునకుఁ గొనితెచ్చి
ననుఁ—గాంతారమునకుఁ గొనితెచ్చి ♦ మారసుఖము
గోరమేర గిరితిను ♦ చోరానన్నిటులన్—పికి—చోరానన్నిటులన్ 1.

బల్లి:—నేన్దీస్కొచ్చానంటావేంయి? యెక్కడ్నేర్చుకొన్నావిసర్సం, బలే బలే

యదుకులకాంభోజి రాగము: ఏక తాళము

పిల్లాపిల్లా ఓ చక్కనిపిల్లా-నా-మనసులపిల్లా-పిల్లంతయుఁ
గుళ్ళయ్యెను ♦ గళ్ళవిస్సు గాంచఁగా న ♦ అల్లమురుఁసు ♦ కొల్లలుగి
ను ♦ పిల్లుపంటి ♦ జల్లబ్బూరెల ||పిల్లా||
అల్లరిసేయకు మె నాకు ♦ సల్లని సికాఁగిలిత్తే
కల్లుముంత తెచ్చిని ♦ కళ్ళయెదుటఁ బెత్తాను ||పిల్లా||

ఇద్దో యెలాగుంటుదిసెప్పన్నావ్. మరిమరి సెప్పడెందుకు [గాటుకల్ల చూసు]

జగ:—(తనలో) అకటా! శ్రీహరీ! వీఁడు నాకింత కెట్టు వెదుకుచున్నాఁడు? ఏమి సేతును? భయపెట్టిన నేమగునో చూచెద

పల్లులూడఁ బెరికించెదఁ జూడుము ♦ కళ్ళు గానకటా (నేలపడు)

బల్లి:—ఊం ఊం యేంటి? [అని మైఁ బడఁ బోవును]

జగ:—[తప్పించుకొని దూరముగాఁ దొలఁగి] హా! కృష్ణా! నందనందనా!
కళ్ళ వ్రేళ్ళబెదరించిన మానసము ♦ అల్లరిపనులకటా!

బల్లి:—పల్లుదెచ్చి యెట్టసనా ♦ పల్లుఊడ బెరికిత్తావ్

జగ:—హరి హరీ! [అని చెవులు మూసికొనును]

బల్లి:—లేక ♦ కల్లుదెచ్చి [అని మీఁదికురుక నుంకించును]

జగ:—ఛీ దురాత్మా [అని తప్పుకొనును]

బల్లి:—ఆం యింతే యిద్దో ♦ కల్లగాదు
యీడొంగోడబద్దాలాడ్తున్నాఁడనుకొంటావేమో చేతిలో చెయ్యేత్తా

జగ:—ఛీఛీ నీచా నన్ను ముట్టరాకుము దూరము పొమ్ము

బల్లి:—మరాలాగన్నావంటే యిద్దే మీద బద్దా నీకు పేమరావాలనూరొక్కన్నా
కల్లగాదు-నీకు-పల్లు ♦ కొల్లల్గాఁ దెచ్చిత్తా ||పిల్లా||
నాకు లేకుండానే నీకు పెడ్తే సరిగందా

జగ:—హా నాథా! ఇంకను నన్నుమొరాలించవా

చం|| అడవికిరమ్మని వచ్చి యిటు ♦ లక్కటా! చిక్కులు వెట్టు వీని క్రో
వ డఁచుమహాంధి నన్ను గృప ♦ నారయుమిష్టముగల్గ లేద యీ

యుడుపతికాంతిపుంజముల నక్కడగించెడుమోము చూపునే
విడచెద జీవముల్ గనిన విస్మృట నయ్యెదినైన వల్లభా!

ఇట్లిడేలుటకన్న వీనిఁ దొలఁగించుమార్గమరయవలయు [అని కొంత యాలోచించి] కానిమ్మిట్లు చేసెదను [ప్రకాశముగా] ఓరీ? మీారెందరన్నదమ్ములు

బల్లి:—ఆం యిప్పటికి నామీాద దయొచ్చింది మరిగంటే యెల్లిగాఁడొకఁడా పుల్లిగాఁడొకఁడు పెద్దెంకఁడొకఁడా సిన్నెంకఁడొకఁడు ఆపైని బల్లిగాడ్నే నొకడ్ని, యిందులో యిద్దరేంయి సెప్పను సెగసాల్లోవున్నారు మరింకంతా కల్సెంతరో నీవే నూస్కో

జగ:—సరే నీవెంట నేను వచ్చితినా వారును నాకొరకుఁబోరి నిన్నేమి సేతురో కావున నీవింటికేగి పెండ్లికివలయు పరకులను ముఖ్యమైన చుట్టములను దోడ్కొనిరమ్ము? నేనీ మఱ్ఱినీడనుందును. తరువాతనిక్కడ పెండిలి యొనర్తురు

బల్లి:—ఏంయిటీ! నీవిక్కడుంటావా? యేంనన్ను బుట్టలో బెడ్డామనే నీయెత్తు

జగ:—చోరా? నిక్కము నేనిక్కడ నుందు నీవు నమ్మకములేదేని నాపేరు జెప్పెద

బల్లి:—పేరెందుకేంటీ

జగ:— నాపేరు నీవెఱిఁగియున్న నొక వేళ నేనేగినను నీవు ననుఁగనుఁగొనఁగలవు

బల్లి:—ఆలాగా అవునవునేదీ సెప్పు ఊం-తొరగా

జగ:—జగన్మోహినీరాణి

బల్లి:—యెహె రానీ గీనీ చూడొచ్చునే ఆయెనక ముందు నీపేర్సెప్పు

జగ:—జగన్మోహిని

బల్లి:—ఏంటీ జ-జ-జ-గ-గ-జగ-జగ-ఏదీ మళ్లీ సెప్పు

జగ:—జగన్మోహిని

బల్లి:—ఆం-ఆఁ-అట్టుకోన్నా గన్మో-గన్మో-గన్మోయిన్నా గమోయిన్నా-అదేంటీ-జగ-జగన్మోయిన్నా నీవిక్కడే వుంటావ్లా

జగ:—ఆ నేనిచ్చట నేయుందు త్వరితము రమ్ము పొమ్ము

బల్లి:—[జగన్మోయిన్నా జగన్మోయిన్నా యని పిలుచుచు వెనుకకు ముందుకు నడచుచు నీవిక్కడే వుంటావ్లా యని యడుగుచు వెనుకకు జూచుచు బోవును]

జగ:—బళిరా! మంచిమాటలు చెప్పి గొ ♦ ప్పించ లేము
ఇంచుకయుఁ బ్రార్థనలచే జ ♦ యించ లేము
తే॥గీ॥ కాంచిలాతివారలనువం ♦ చించు నియమ
వంచకుల వంచనలచేత ♦ నెంచఁ గలము

ఇప్పటికి గండము గడచినది మీద దైవమున్నాఁడికఁ బోయెద [చనును]



చతుర్థాంకము: చతు రంగము.

[మేడయరుగుమీఁది జయంతుఁడు మేలుకొని కన్నులుదెరచి విస్మయమున]

జయం:—ఏమిది? భానోదయంబగుచుండె. నన్న రాత్రి లేపెదనన్న నాజగన్మోహినియేమయ్యె? అయ్యో! మానముఁ గాపాడుం న దృఢనిశ్చయురాలగు నా మానినీమణి మతి యేదైన కష్టసంద్రమును జూచ్చెనా?

ఆ॥వె॥ నిదుర లేమి లేమిఁ ♦ గదియనీ వేదికన్
నిదురపట్టె లేవ ♦ నుదయమయ్యె
మదవతి నెవఁడైన ♦ ముదమునఁ గొనినాఁడొ
మదమున గషయంగ ♦ మదిని దలఁచి

అని యాతావునరసి] ఇవిగో నాకొమ పాదము లు. ఇరెు డ మఱియు నురుచ ణములగుపడెడిని. కాన నాయూహ స యే హా! ంతిగమనా పాటలాధరీ!

హిందూస్థానీకాఫీ రాగము: చాపు తాళము.

హా! జగన్మోహిని! ♦ హా! జగన్మోహిని!
హా! జగన్మోహిని! ♦ హా! జగన్మోహిని! ॥హా॥
నా కేది తెరవకట! ♦ నా కేది దిక్కు
నాకీవు దొరకుట ♦ నాతి! హుఁళక్కి ॥హా॥
ఈమెయిఁ బ్రాణంబు ♦ లెమ్మెయినుండు
నీమృదులరూపంబు ♦ నిచ్చఁ గనకుండ ॥హా॥
అడవులఁ బడి యడలు ♦ మనిధాత నుదుటఁ
బడవ్రాయ నెట్టులు ♦ పడతిఁ బొందుట ॥హా॥ [నిష్క్రమించును]



చతుర్థాంకము: పంచమరంగము.

[లము: అడవి. పెళ్లికొడుకువేషమున బల్లిగాఁడు, మఱియుఁ జోటులు ప్రవేశము]

(థ:—ఓరీ! బల్లిబాబా? యెకస్టారికిం(డా నీకంత సక్కాని సుక్క

బల్లి:—తాతా! ఒరేయ్ కన్నానెక్కెల్లారా ఆకోంవటోడింటికి ఆపలంగానైనుండి పాడేశా అంద్రా యంటే సరేగందా అన్కొని పాడేశానే అని తీస్కొ ఇగ్గో నాపెల్లంవెంతందంగా వుంటదన్కొన్నావ్ నన్నుసూసేమందా వరే

జంఝూటి రాగము: ఏక తాళము.

నీవంటియందగాఁ ♦ డీ వసుద లేఁడు లేఁడు నిన్నే పెళ్ళాడ్తాన్రా

ఓరి బల్లిగా నిన్నే పెళ్ళాడ్తాన్రా ॥నీ॥

నిన్ను జూచినదాని ♦ కన్ను నీమీఁదెగాని ♦ యెన్నటికి పైకిబోదురా

ఓరి బల్లిగా యెన్నటికి పైకి బోదురా ॥నీ॥

పగల్నిన్ను సూస్నట్టే ♦ మగువలెల్ల రాతిరంత ♦ వగల్పొందు సుం

దురేగదా ఓరి బల్లిగా వగల్పొందు సుందురేగదా ॥నీ॥

దానికి నామీద యెంతప్రేమ యెంతందం అబ్బా అబ్బా

ఎల్లి:—ఓర్బల్లిగా? అంతబాగుంటదిరా?

బల్లి:—అరె అరె యింకా సెప్పాల్రా దాన్కి నాకే తగింది వావ్వా

శ్రీరాగము: ఏక తాళము.

మొగము సూశావంటె ♦ మూర్ఛపడి పోతావు

ఎల్లి:—ఓరాడి పెల్లఁముండా మొయ్య యెక్కడ్లే నిచ్చిత్రం మాల్లెసెప్తావేంయిరా? నీడబక్కలింకసాల్నారుకోరా

బల్లి:—అలాగేంయి మరిద్గో

జగతిలేదట్టి జవ్వని—ఓ రెల్లిగా—జగతిలేదట్టి జవ్వని

ఎల్లి:—ఒరేయ్ యిగ్గో యేమీయెరక్కపోతే మరీ సెప్తువ్ రా? ఏంయ్ నా పెల్లా నికన్నా ఎక్కువదేంయ్ నీవెగ్గుదువ్ గాదూ

బల్లి:—ఆ మావదిన్నే నెర్గనా

ఎల్లి:—మరింకేంయ్ దాన్సూస్తేమురుపొత్తదిరా పగలురాత్రీయేకంగా కల్లగట్టినట్టే వుంటదిగాద్రా దాన్తల్లీసిగ్గొయ్య

రెం:—బావా వుండ్రా అయినా సెప్పిద్దు

బల్లి:—ఏంయి సెప్పిద్దంటున్నావ్

బంగారం వైన దాని ♦ రంగూకు సర్రాదు

సింగారఁ వేంవందురా ♦ యింక దాని సింగారఁ వేంవందురా

ఎల్లి:—ఈపాల్న మ్మాల్రా నాయ్నా

బల్లి:—మరిచెప్పాతిను

పిల్లనీచూత్తేను ♦ కల్లాకు నిద్ర రాదు

ఒళ్ళల్లా పుళ్ళు బడురా-ఓరన్నయా-ఒళ్ళల్లా పుళ్ళు బడురా

రెం:—ఓర్నాయ్నా దెయ్యంవేంయిట్రో తొరగా సెప్పు

బల్లి:—యెహేః అద్దాద్రా సాలా అందంగా వుంటదంటేనీ

ఎల్లి:—సల్లే సూద్దాద్దామూ నడూ [మట్టిని సమీపించుచున్నారు]

బల్లి:—ఇద్గో నోరే మీరంతా మాత్రం అల్లర్సేయకిక్కడ కూకోండి నిచ్చబ్దంగా వుండాల్సుమీ పిల్సుకొత్తా మీరల్లరిగా స్సేకారంటే పిల్ల బెదిరిందన్న మాటె [అని మట్టిచాటున కరిగి] వలే పిల్లా యిద్గో యద్దంటేనీ మరేంటీ [అని యఖూయతో] ఛీ నీయమ్మ సిగ్గొయ్య నీపేరే నాకు రాదే. ఊఁ-అయ్యో మర్చిపొయ్యానే ఏమే యిద్గో యెక్కడున్నావ్ నాచుట్టల్ని తీస్కొచ్చా [తనలో] ఏంయిదీ న్తల్లీ సిగ్గొయా యెక్కడికన్నా దాటిందేంటీ ఆఁహో నన్ను సూసంత వగల్సేసింది మాఅందన్న పాటేరండి బేగీఅంది యిప్పుడుగంటే నన్నొదిలేత్తదీ లేదిక్కడ్నాతో ఆసికాలాడ్దామని దాగుందెక్కడో గట్టిగాకేకేత్తా బిగ్గరగా] పిల్లా పిల్లా [కోపముతో] ఓహో యిలాగైతే మర్నికూనాకూ సరి డదుసుమీ ఆ జగడఁవుత్తది అన్నట్టు జగ-జగ-ఛాయేంపేరెహేః బేగీరాదు జగ జగ-ఏదో గనో యున్నండాలే గనోమ్మయ్ని ఆఁ-ఆఁ-జగన్మొయ్ని జగనోమ్మయ్ని ఇద్గో నేనే లేత్త బయ్యంలేదు రా నేపాడాశాగ్గాను ఇద్గో నాపెళ్ళి తొగ్గారా

ఎ :—ఓట్టారా తొరగా మూర్తం దాటిపోద్ది ఆబాపనయ్య నాల్గంట్లకే అన్నాఁడు

బ :—ఇద్గోరా మీయమ్మలిని సూసి సిగ్గుపడతుంద్రా తెత్తానుండ్రా మరి [చెట్టుచాటున కరిగి] పిల్లా యిద్గో మల్లీనీపేర్మ పోయాను. రా లే మరిలాగైతే బాగా జరగదుసుమీ అత్తల మూర్తంఎల్తావుంటుంటే యింకత్తమానిదే పనేంటీ ఇలాగైతే పెళ్ళైప్పుడు ఏంయి నీగ్గాదేఁ సెప్పడం అని యచ్చోటుఁ గలయ వెదకి) ఓర్నాబోయ్ యెక్కడా కనఁబడదేమయింద్రా ఎక్కడికన్నెల్లిందేంటి అమ్మ నాయ్నా నే నేంయి సెయ్యను

ఎల్లి:—రెం:—ఓన్బల్లిగా యేంట్రలా గెతుకుతావ్ తే తొరగా ఏం? లేదేంటీ?
బల్లి:—[ఏడ్పు మొగము పెట్టి] యెక్కడికో యెల్లినట్టుంద్రా కన్బడ్డంలేదు
ప్రథ:—బాబూ సరిగ్గా సూడక్కడెక్కడో ఉంటది
బల్లి:—ఓరెక్కడా కన్బడ్డంలేదురా పాజ్జోఏన్నట్టుంద్రా [యేడువసిద్ధపడును]
రెం:—ఓరెక్కడో మొదటా కోట్సొప్పరా
బల్లి:—ఈమట్టిచెట్టుకిందుంటానంద్రా బావా!
ఎల్లి:—నీకల్లు మే మెఱుగం గా కొడకా మమ్మల్నిందాకా తెచ్చియేసమేత్తావ్
బల్లి:—ఓల్లేదురా నిజంగా నాకు కనపట్టంలేదురా [యేడ్చుచు] యిక్కడే వుంటా నంద్రాబాబూ నాకల్లలో నాకోట్లో దుమే సేసింద్రా దేవ్‌డా
రెం:—ఇందాకా నే సెప్పలేదంట్రా యీడిమాటల్లో నే తెల్సిపోయింది ఓర్బాబదే దో దె.. (వో దేవత్తో యీడ్నట్టుకు నేడ్పించి సిక్కలెత్తే మనల్ని తెచ్చా డ్రా అం గానింకేంయిలేదురా మరిమన్నెయితే యెక్కడికె ల్తది. ఉండదంట్రా
ఎల్లి:—ఓరదిగాదుండేస్ యీడేసినె త్తింకోటిరా. బాగాయేసంఏసుకొందాం యీ డ్డగ్గిరీడిదగ్గిర డబ్బులాగుదాం ఇలాగందాం పోతారనుకున్నాఁడు దానికి తగినట్టు మనంసేద్దాం అంతె వేఁ. ఓరేమర్నాపింపకపో యిప్పుడ్నీ పని [అని ఒక తన్ను సత్తువకొలదితన్ని] ,రేబావాతాతా సూత్తారేంయిరా?
బల్లి:—అన్నయ్యా ఒరే నిజంవేరా యిక్కడుంటానంద్రా నీపాదాల్నొచ్చి కొట్టకురా

ప్రథ:—ఒరే యె గా పోరా ఊర్కోరా ఆప్ని కొట్టకు కొట్టేంకార్యం
ఎల్లి:—మరేదిరా ... పంచు అని కొట్టుచున్నాఁడు)
రెం:—నాపబ్బొ దొబ్బొడ్రా మామంచెత్తేశాడ్రా యీడి-[అని చావమోదును]
బ :—బాబోయ్ బాబోయ్ ఓరే అన్నా ఒరే బావా (అని బొబ్బలుపెట్టును)
ఎ :—రెం:—అన్నా లేదూ బావా లేచు గా కొడకా యింకా-యింకా అని మరింత బాదుచు] యేడు న్నావ్ ఊం- రుత్తున్నావాపైగా (కొట్టుదురు)
బ :—ఇ మీకు దన్నం న్నం తాతా తాతా చంపేత్తున్నాఓ్రా తాతా
ప్ర :—(ల్లిగాడ్ని రెండవవానిని ఈవలకులాగి) ఒరే వూర్కోండూర్కోండ్నె సెప్తా [ఇంతలో బ గాఁడు పరుగెత్తును
ఎల్లి:—ఏంయ్ట్రా ము లోడా నీవడ్డంరాకు లం-ఓరేడ్రా-ఏడీ? అమ్మదాటా డ్రా బావా బావా రారా రా రా [బల్లిగాని నుద్దేశించి] యెక్కడి కెల్తావ్ యెందాకెల్తావ్ నీవమ్మల్లి పేనాల్తీవత్తావ్ [అని వెంటఁ బరుగెత్తుదురు]



చతుర్థాంకము: షష్ఠరంగము.

[బల్లిగాఁడు బెదరిబెదరి చూచుచుఁ దొట్రుపడుచు మరియొకయడఁపిని బ్రవేశించును]

జగ-జగ-జగన్మోయిన్నా అమ్మా! అమా ' జగన్మోయిన్నా నన్ను మోసపుచ్చావ్. అమ్మా!-నీవు టక్కుర్లంజైవన్నే నేనేఁడ్డిన్నానే. అమ్మముండా మీవాళ్లగ్గరకెల్లి మంచి మూర్తం సూసి నాకిట్టిడాన్కి నగనైనా నీవ్వాబగా యేసం పెంకొడుకేసంయేస్కాని బేగిరమ్మన్నెప్పి అమ్మ! లంజా యెంతపన్నేశావే నీవిలాత్తావని అనోఁలేదే తెల్సుంటే నిన్నిడ్సిపెడ్తానంటే ఛీనీవ్మంచిదానవు నన్ను నిజంగా పెల్లాడ్తావనుకొన్నానే ఓసిముండా నీకొఅకెంత కట్టపడ్డానే తీరానేన్నగలెట్టుకొని యేసంయేస్కానికఁడకొత్తేనుపీ లాగదాశావ్. నిన్ను నమితే నన్ను దగాసేశావ్. (దేహము తడుముకొనును) సి లండీ! యింకానిన్నింటికి స్కోల్తాను ఎన్నోఁనగలెట్టాను నాకింకలోశేంటంబలికాని పోత్తావనుకొంటే యింతపన్నేశావ్. నాకు పెద్దపెల్లిచేయించావ్. అమ్మ! ముండా? రాణీవిగావు నీపేత్రాణిగాదూ నీవింతరాణివన్నగనే నీఅందంతగలెయ్య నీవెంతకైనా తగుదువే బాబూ! జగన్మోయిన్నావో యేమోయిన్నావో గాని నిబద్దిగా నాపాలిమోయిన్నావయ్యావే నాఒల్లంతా సితగ్గొట్టూరే తొత్తా! పోనీ ఇన్నితన్నుల్దిన్నా నీవు నాపదక్కావంటే. కానీ యెక్కడికి పాఱిపోతావ్ సూడ్నిన్నుగన్క పట్టుకోలేకపోయానా యిది నామీసంవేఁగాదు అసలే నేగజదొంగను మర్నిన్నుగన్క పట్టుకోలేకపోతే నన్ను బల్లిగాడని పిలొద్దు హుం తమాసా సూస్కో [అని చనును]

ఇది చతుర్థాంకము.



శ్రీ

శ్రీరామార్పణమస్తు.

సంగీత జగన్మోహినీ నాటకము.

పంచమాంకము: ప్రథమరంగము.

(స్థలము: అరణ్యము. ఇరువురు రాజపుత్రులు కందుకము గైకొని ప్రవేశింతురు)

మో—లయగ్రాహి

ఏజికితరంబగును ♦ బాలతరమృగావళుల ♦ సొరుగణుతింపబళి

రం:—[సంభ్రమమున] ♦ జొరగనుగొంటే

మారుతరయంబునను ♦ మోరపైకె దిశ

లారయక పోవునల ♦ చాలులమొకంబున్

మో:—చాలలమొకంబు తమఁ ♦ గోరి యిటు వచ్చెనని

వేరగుచుఁ బోయెడిని ♦ నారయుము లేడుల్

రం:—అన్నా! అవి సరియే యీదిశఁ బరీక్షించుము

కోరినమృగంబులివె ♦ చేరుననిపైనెగయ

నీరములఁ బొంచినవి ♦ధీరకరివైరుల్

మత్త కో కిల

ఆకరీంద్రుని జూచియుంటివె ♦ యగ్రజా! కడుభీతిచేఁ

బోకయుంటకు నేస్గులన్ దన ♦ పొంతఁ జేరిచి పిల్లలన్

వీఁకతోడుత మధ్యనుంచి ప్ర ♦ వీణతన్ జొరవన్ బళీ

నాకహస్తియొ దిగ్గజంబో య ♦ నన్ గనంబడుచుండెఁగా

మో:—సోదరా! యాకోలాహలము గనుగొంటివా!

చం॥ గగనముమీఁదికేగెడు ఖ ♦ గంబులుకొన్ని కుజాళిమీఁదనే

నెగయుచుఁ బిల్లలన్ విడువ ♦ నేరక పక్షములన్ విదల్చుచున్

వగచుచు దవ్వుదవ్వులను ♦ ప్రాఁకుచు బిట్టుగనార్చుకొన్ని వే

ఘగపడకుండఁ జెల్లచెదరై ది ♦ లారయకేగుఁ గొన్నియున్

తమ్ముఁడా! పగటివేళనీసింహశార్దూలమృగాదులిట్లు సంచరింపఁ గతమేమి?

రం:—కారణమా? బాగుగాదృష్టి నిగిడించి నాచేయిచాయనారయుము

ఉ॥ పల్లకచంబులన్ ముడిని ♦ వైచి శిరోగ్రతలంబునందుఁ జే
విల్లును బాణతూణములు ♦ వీపునఁ బూని మృగాళిమీదికిన్
బెల్లుగఁ దోలి శ్వానముల ♦ వెన్క శరంబులనేయుచున్ సదా
యల్లరిఁ జేయు కోయవారి ♦ లయ్యెడఁ గానఁగరారె యగ్రజా

మో:—తమ్ముఁడా! చూచితిని [అని నివ్వెఱఁగున] ఏమి? యివ్వనకల్లోలంబునకేకా
రణంబో కనుఁగొనను గాఁబోలు వనలక్ష్మి మనతెరువుననె వచ్చుచున్నది.

రం:—ఔనన్నయ్యా! ఆఁగుమాఁగుమా దేవవనితకంఠనినదమును వినవచ్చెడిని

[ప్రవేశము: జగన్మోహిని దూరమున]

హిందూస్థానీ బేహాగ్ రాగము: చాపు తాళము.

జగదేకవల్లభ! ♦ అగచాట్లు పడు నీ ♦ మగువఁ గానవా
జాలి లేదా ♦ జాలమేల ♦ చాలు రాగదే
తగునా ♦ నగముల ♦ వగలఁ ♦ బొగలఁగను
బగదాననె-నా ♦ కగుపడవేల ॥జగ॥

అకటా! మనోనాథ! ఇంకనైన నీసుందరముఖారవిందదర్శనమీక్షున్న నీబొం
దినుసురులు నిలచుటకిది. అయ్యో! నాఁడు బేరి నీరతనంపుముద్దుటుంగరమానవాలో
సంగి భటులనంపనామోసపుక్క మెఱుంగనైతిఁ గదా! పోనిమ్ము పిమ్మట నిన్ను
గలియనుండనాచోరుఁడేల యుచ్చటికేతెంచె! నీకేలమెలఁకువకాదయె! ఏతెంచిన
నేమి? నీవను భ్రమచే వానివెంట నేనేల వచ్చితి! వచ్చితిఁబో భవ యగవేషణస
హకారిణియై మాతృభావమూనక పుష్పాస్త్రినాయోధనములఁ దేల్ప వాఁడేల కోరె!
కటకటా! యివియన్నియు నాపురాకృతపాపపరిపాకముననే గదా!

రం:—[ఆమెను బాగుగఁ దిలకించి] అన్నా! దేవవనితయనుకొంటిమి కాదు మానవ
వనితయే! ఆహా! యేమి యా యొయ్యారము! యేమి యా మోహనాకృతి! యేమి
యా జిగిబిగి?

జగ:—సీ॥ గిరులార! తరులార! ♦ ఝరులార! చూపరే
చంద్రునేలెడి మోము ♦ చాయవాని
హరులార! కరులార! కిరులార! చూపరే

చైత్రునందము నవ్వఁ♦జాలువాని
చిలుకలార! పెరలార!♦దొరలార! చూపరే
పుష్పకోలీముఖుఁ♦బోలువాని
సురలార! నరులార!♦హరులార! చూపరే
నలకూబరుని బోలు♦నలువుకాని

సీ॥ కీరశారికలార! మ♦యూరులార!
వారిజములార! తుమ్మెద♦లార! హంస
లార! యనలోదకములార!♦మారుతంబు
లార! చూపరే నాపతి♦మీరు గనిన

అహా! వీరెవరో రాసూనులవలెనున్నారు! వీరిసమీపించి నానాథుజాడలే మైన నెఱుంగుదురేమొ తెలిసికొనియెద [చేరంజని మోకరిల్లి కృతాంజలియై]

సీ॥ ఓ వసుధేశులార! సమ♦యోచితవిక్రమసింహులార! యో
గాననులార! పుణ్యాపర♦పాలనమూర్తిసుకీర్తులార! నన్
నైనసకేంబునన్గనమిఁ♦దల్లడమొందుచు సంచరించు నా
నాథభుజాడలీ ఘనవ♦నంబునఁ గాంచినఁ దెల్పరే కృపన్

రా:—జవ్వనీ! నీభర్త యెవ్వఁడు? అతని నామమేమి?

రా:—అతివా! యతఁడెట్లుండును? మీ వెతలకుఁ గతమేమి?

జ:—ఆదీనసోదరులగు దయామయులారా! సర్వము నెఱింగింతు నాలింపుఁడు

సీ॥ కనకంబుఁ బోలెడు♦గాత్రంబు గలవాఁడు
కంతుమామను మించు♦కాంతివాఁడు
కలువరేకులఁ బోలు♦కన్నులు గలవాఁడు
నిడుదబాహువులతో♦నెగడువాఁడు
శంఖంబుఁ బోలెడు♦కంఠంబు గలవాఁడు
వెడదవక్షంబున♦వెలయువాఁడు
కంధరనిమ్ముఁ బోలు♦కౌను గల్గినవాఁడు
పద్మరేఖలు గల♦పదమువాఁడు

తే॥గీ॥ మహిఁ దనువున వరలు నవ ♦ మన్మథుండు
రాజవరుల మించెడుఁ బరా ♦ క్రమయుతుండు
భూరికీర్తి యా పాంచాల ♦ భూమివరుఁడు
ధారుణి జయంతుఁడనెడు ను ♦ దారగుణుఁడు

కం॥ ఘనుఁడగు విక్రమసింహుని
తనయ జగన్మోహిని యను ♦ దానిన్ నన్నుం
గని పెండ్లియాడి పిమ్మట
వనములకుం దెచ్చి యతఁడు ♦ బాసెన్ విధిచేన్

మొ:—ఏమేమీ? రాజ్యచ్యుతుఁడైన విక్రమసింహుని కొమార్తెవా? నీ పేరు జగన్మోహినియా

రం:— తనలో] కీరవాణీ! పేరికిఁ దగినట్లుంటివి

జగ:—(విచారించుచు) అయ్యో! ఔను

మొ:—పాంచాలపతియగు జయంతుఁడు నిన్నుఁ బాసెను గా

ఉ॥ ఎంతటి మూర్ఖుఁడో యరయ ♦ నెంతటి క్రూరుఁడో యెంత పాపియో

రం:—ఎంతటి ద్రోహియో తలఁప ♦ నెంత విసీతుఁడో యెంత నష్టుఁడో

జగ:—కటకటా! [అని చెవులు మూసికొని నిశ్చేష్టురాలగును]

మొ:—స్వాంతమునం దలంపకిటు ♦ చానను నిన్ను గుకాననంబునన్
వంతలమున్గి తేల నెడఁ ♦ బాసి యనాథను జేసి రాఁడుగా

రం:—కాంతరో! యట్టిహీను నెటు ♦ కాంతుఁడటంచును బల్కెదింక నున్

జగ:—హరిహరీ! అన్నలారా!

కం॥ నాపూర్వపాపకృతమున
భూపుండిటు వీడి చనియెఁ ♦ బూజ్యుని వానిన్
బాపుఁడని దూఱవలదు
మాపుండిట నెక్కడైనఁ ♦ జూచిన మీరల్
లేదేని యాతని నెమకుచు నాదారిని నేఁ జనెద

మొ:—తరుణీమణీ!

సీ॥ పసిడిమెట్లుకుఁదగు ♦ పాదపల్లవములు
కఱకుఱానేలపైఁ ♦ గందనేల?

రెం:—సౌధాంతమునవుండ ♦ సరియైన నీమేను
కాంతారసీమలన్ ♦ గ్రాగనేల?

మొ:—కాంచనాంబరములన్ ♦ గట్టంగఁ దగునీవు
మలినవస్త్రముదాల్చి ♦ మనుటయేల?

రెం:—భూషణంబులువీడి ♦ భూములన్ బుట్టల
నన్వేషనా మై ♦ యరుగనేల?

మొ:—పద్మమును బోలెడు ముఖంబు ♦ వాడనేల?

రెం:—కలువ తెలిగన్నులను నీరు ♦ గారనేల?

మొ:—అళులఁ బోలెడు తురుము తూ ♦ గాడనేల?

రెం:—ఇంపుగు లెక్కుడు మేను కృ ♦ శింపనేల?

జగ:—భ్రాతలారా! యిది నాలలాటలిఖితము

మొ:—వజ్రవైడూర్యగోమేధికాంచితరాణివాసంబులఁ గాంతాళి పరివే ంప దువ్వలువలు ధరించి సౌఖ్యంబున మందిరారామంబులఁ గేలాకూళుల గొజ్జం నీటఁ గేళి సల్పిరంజిలక నీవు

చం॥ రమణిరో! వంత యేల? నగ ♦ రంబునకుర్ణా వెనువెంటరమ్ము నే

జగ:—

రమణుని గాంచుదాఁకనొక ♦ రాజ్యమునన్వసియింప నన్నలా
ర! మణిమయావరోధములు ♦ రత్నదుకూలములంగనామణుల్
రమణుని దర్శనంబుబలె ♦ రంజిలఁజేయవు పెక్కులేటికిణ్

మొ:—[రహస్యముగ రెండవవానితో] తమ్ముఁడా! ఇౕ విధములనన్నను నీచిన్నె లాడి యావన్నె కానికయియే పరితపించుచున్నది. కా ంతయు మది కలఁగినట్లు తోఁచదు

రెం:—ఔనన్నా! అయిననేమి! యింకను బరీక్షిం ము

మో:—అయ్యయ్యో! ప్రియసుందరీ! ఇంకను నీపిచ్చితలంపుపోఁగవా

మత్తకోకిలావృత్తములు:—

కాన నిన్నెడఁబాసిపోయిన ♦ కాంతుఁ జూచుతలంపెదన్

బూని సంచరణంబొనర్తువె ♦ పుల్లకంజముఖీ! యిఁకన్

జగ:—మీననేత్రకు భర్తదైవము ♦ మేదినీతలమందునన్

గాన వానిని జూపి పుణ్యము ♦ గట్టుకో మిము వేడెదన్

రం:—కొంటెవైయి నిను నొంటిగా వని ♦ గుందఁ జేసినవాఁడు బల్

కంటకుండు దరిద్రుఁడున్ మరి ♦ కాంతు వెట్లు తలోదరీ!

జగ:—అయ్యో! నేనెటింగించెద వినుమొక్క పేదయే కాఁడు

కుంటి గ్రుడ్డి కురూపి రోగి ప్ర ♦ కోపనుండవుఁగాక నా

ల్గంటి కాదనిభర్తనన్యుని ♦ గాంచఁగూడదు కంటితోన్

మో:—తారమున్నగువార లెల్లరు ♦ ధాత్రినను ని గోరరే

వారికిందునసందు నేమియొ ♦ వారిజాక్షిరో తెల్పుమా

జగ:—వారికీనగుబాటు లెన్నఁడుఁ ♦ బాయకుండుట చాలదే

వేరుగానిఁక నేమికావలెఁ ♦ బేర్కొనంగ సుధీవరా!

మో:—చక్కెరబొమ్మా! పెక్కులేల? వెక్కసంబగు నీ చక్కదనంబరయఁ జక్కగవింటిజోదు మిక్కుటంబుగ నిక్కట్లుముంపఁ జొచ్చె

రం:—(తనలో) ఆ-వీనికీయెలనాగపైవలపు జనించెనా యేమి!

జగ:—హా నా మనోహరా! [యని మూర్ఛమునిగి నేలవ్రాలును]

రం:—కం॥ నను బెండ్లియాడ నిన్నుం

దనివిసనన్ గడు ముదమునఁ ♦ దని పెద

మో:— ఆ-ఆ-[అని కోపమున] మూ...!

కనుగానకిట్లు ప్రేలితో

తనువేమరి యుంటివేమొ ♦ దండించెద నూ

ఏమేమీ!

ఉ॥ నేను వరించినట్టి యల ♦ నీరజనేత్రను కూడఁగా మదిన్
గోరితివే తలంపు నిను ♦ బోలెదునీచులహా! జగంబునన్
[illegible]ఁగనత్తెఱే కృపను ♦ గాచితి మూఢ తనన్నతోడుతన్
[illegible]నకకయ్యమేగునెద ♦ మోహము వీడి త్వరగన్ని రాశితోన్
[illegible] నగ్రజుండనియైన వివేకంబు దెచ్చుకొమ్మ

రే:—అగ్రజా! కటకటంపకొక్కింత దయాప్రవృత్తిహృదయుండవై నీచిన్నారిముద్దుతమ్ముని మనవి యాలింపుము

శా॥ అన్నా! చిన్నతనంబునుండియును న ♦ న్నత్యంతప్రేమంబుమై
నెన్నన్ జేతిరియప్పమట్లు కృపచే ♦ నెంతేనియున్ సాకి య
ట్లన్నా! నేఁడిటు దుఃఖపెట్ట సతికై ♦ న్యాయంబొకో నీవె యి
ట్లన్నన్ వాంఛలు దీర్చువాఁడవయునా ♦ కయ్యంబిటుఁ బూన్పంగదే

మో:—చం॥ అనుజున కెట్లు పెండ్లియగు ♦ నన్నకు పెండిలిగాకయుండిన
న్ననఘ యింతమాత్రమును ♦ గానవు గ్రమ్మనునీదునేత్రముల్
పలిచియె యుండినట్టి జను ♦ పాలిటికింతకుముందె య[illegible]డి
ట్లనినను జాలు మూయుమిఁక ♦ నైనను నీదగునోరు బాలిశా!

రే:—ఉ॥ దుష్టమనంబుతోడ నను ♦ దూఱుచుఁబోరఁగనుంటివంచు నే
స్పష్టమగున్ గదన్న యిఁకఁ ♦ జాలును జాలును లేద నీకెగా
యిష్టము గల్గనేని యిది ♦ యెంతటికార్యము చూఁడు నీవునన్
గష్టము నొందఁజేసి పలు ♦ కష్టములొందఁగఁగాక సోదరా!

మో:—మూఢా! నాకేమి కష్టమురా!

రెం:—అట్లనా? అన్నా! తెల్పెదవినుము నిన్ను సమరమున జయించియైన నీగమణిఁ జేఁబట్టువాఁడఁగాని ప్రాణంబులతో విడచువాఁడఁగానుసుమీ?

మో:—ఆ ఏమిరా నీసాహసము?

రెం:—పాపమింతపర్యంతము నీకు వెరచితిని [illegible] తలంచితివి కాంబోలు!

మో:—[ఉగ్రకోపమున]

శా॥ ఓరీ! యెవ్వఁడ వంచు నన్ను మదిలో • నూహించియున్నావొ మూ
ర్ఖా! రా! రమ్మిక నీబలోన్నతిని గ • ర్వంబుల్ నిమేషంబులో
నీఱున్ జేసెద నాజిరంగమున నిన్ • నిర్మూలముం జేసెదన్
నారీరత్నముఁ బెండ్లియాడఁదగు స • న్నాహంబులం జేసెదన్

సోదరుండవని క్షమింతు ననుకొంటివి కాఁబోలు? [అని కత్తి దూయును]

రం:—ఔరా! వీఁడీ భామామణికై కామాయత్తుఁడై యొడలెఱుఁగక తోక త్రొక్కిన త్రాఁచురీతి మీదనురక నుంకించుచున్నాఁడు వీనిచేవ నంతయు నేనిప్పుడే తెలిసికొందు [కినుకమైఁ కత్తిదూసి]

మ॥ మతినిన్నాబ్జ్యుఁడు పెద్దయంచుఁ దలఁప • న్మాత్సర్యమున్నాని యీ
గతిఁ బైఁబైఁ బడుచున్న వాఁడవిదె వ • క్కాణింతు నాలింపుమీ
క్షితియున్నాగరముల్ గ్రహంబులునుల • క్ష్మిభ్రాతయున్భానుఁడున్
గ్గతులస్ధప్పినఁ దప్పనిమ్ము నిను నే • ఖండింతు రారా ఖలా

సు:—[మూర్ఛ తేరి యేడ్చుచు] అయ్యయ్యో! గోరుచుట్టుపై రోకటిపోటనురీతి నేమా హతాశ్రేష్ఠా! నన్నేల యిట్లు కడగండ్ల ముంతువు! సుహృదయుండవగు నీవ యానాపగకోతుణంబులు ప్రసరింపనెంతులు నన్ను గాపాడువారెవరు! ఓ క్షీరసాగరాంతరపన్నగశయనా! పాదారవింద సేవాసక్తలక్ష్మీహృదయేశ్వరా! కరుణానిధీ! నేనంత పాపినైన నన్నొక్కసారిగ నరకమునకేల పోఁదోలరాదు? ఆహా! [నిట్టూర్పు నిడిచి] ప్రియమనోహరా! యింకను నిద్దుర వహింతువా?

క॥ ముక్కోదసనాథసగు నర
గ్రక్కునను సనాథఁ జేసి • కాపవె కరుణన్
దిక్కులు చింతల ముంపఁగ
నక్కట! నా నేరమేమి? యూరయఁ గదవే

[అని దిక్కులు పరికించి యాశ్చర్యాక్రాంతయై] అయ్యో! యేమి యీచోద్యము! నా పతియు నన్నుగన్న వారలు నయుద్ధంబునకు సన్నద్ధులై యున్నారు ఔరా!

ఉ॥ మానులు స్నిగ్ధబాంధవు[illegible] సోదరులయ్యలటం చెదన్ గృపన్
బూనక యొక్కనాతికయి • పోరుచుఁ బ్రాణము దీయఁజూతురే

సూనశరాసనవ్యథల ♦ గ్రుక్కి మదోన్నతి నింక వేరుగా
నానన మెన్నఁడారయని ♦ యన్యుల ముప్పులు చెప్ప నేటికిన్

శా॥ జారత్వంబె శరీరముద్ధనము నా ♦ శంబాటకుం బ్రోవగా
జారత్వంబునఁ బెక్కుకష్టములు నీ ♦ చత్వంబుఁ బ్రాప్తించుఁగా
జారత్వంబునఁ బ్రాణమానములకున్ ♦ నైతంబు కీడౌనుగా
అట్టులయ్యు నేకారణంబున సో
జారత్వంబును గ · శత్రువునుగాఁ ♦ జర్చింపరీ మానవుల్

వీరిరువురుఁ బోరాటమున సమయునట్లు తోఁచెడిని మందభాగ్యురాలను నా కట్టి పుణ్యమా? కావున నిట్లొనరించిన మేలు

తే॥గీ॥ రోషమధికంబగుడు వేరె ♦ ఉంగ కిట్లు
కన్ను లెఱ్ఱఁగ నొండొరుఁ ♦ గదియ నేల
చావ నేటికి నాకునై ♦ సమరమునను
గ్రక్కునను జంపుఁడీ నన్ను ♦ మ్రొక్కెదాస

మో:—ఓ విలాసినీ! నీవు చావనేల? నిన్ను నన్ను వేరుపరుపనెంచిన యీకామాంధుని ండఖండములుగఁ జీల్చివైతు (అని తమ్మునిపైకరుగఁ జూచును)

రం:—ఓ! వాచాటా! నీవా నన్ను జంపువాఁడవు! వాలుగంటీ! యీప్రేలరిని గాలుపాలిటికిప్పుడే తోలి నీపాలిటికే తెంతు వగవకుము

జగ:—రాచబిడ్డలారా! కొంచెము తాళుఁడు నావాక్యములొక్కింత సావధానులరై చెవిఁ జొరనిండు

ఇరువురు:—[సంభ్రమమున] ఇద్ధవదనా! సి ముగనున్నారము

జగ:—మీరిట్లుపోరనేల యొకరి చావొకరు కోరనేల? ఏనొక యుపాయంబు దెప్ప దనట్లొనర్చితిరా మీయిరువురకు క్షేమంబగు

ఇరువురు:—ఒప్పులకుప్పా! తప్పక యొనర్తుము

జగ:—మీకేలనున్న చెండునిట్లొసఁగుండు. నేఁ స విసరివైతు. మీమ్మొట లోఁ దొలుదొల్త దానినెవ్వరు తెచ్చి వారినే యుంతు

మో:—మేలు మేలు బాలా! యట్లయొనర్తు

రం:—అంగనామణీ! అందులకేను నంగీకరించి

ము:—ఇందుముఖీ! కందుకమిదిగో గైకొని విసరుము

[అని చేనున్న బంతినిచ్చి తనయంగీలు తీసి యందుంచును]

జగ:—(బంతి చేఁగొని తనలో) ఓలోకరక్షా! దీనజనపాలదీక్షాకంకణధరా! శార్ఙ్గపాణీ! నామనోరథసిద్ధి నడయ నీకందుకమునైనఁ గడుదవ్వునకుఁగొంపోము [బంతి విసరును రాసూనులు దాని వెంబడింతురు] భళిరా! కామరోగపీడితుడై యొకడెట్లుఁగాక సాధ్వీమణుల బాధపెట్టు గట్టిడెందము గలవారికిట్టిదే శాస్తి. అయ్యో! ఇంతటితో సంతసింపనగునా! ముందెన్ని యిడుములు ప్రాప్తించనున్నవో! కావున నేనీ వలువలుగొని పురుషాకారము దా[illegible] యీ జక్కినెక్కి నాచక్కనిచెలిని నన్వేషించుచుఁబోదు [అని వస్త్రములు గైకొని]

శంకరాభరణ రాగము: రూపక తాళము.

రక్తపక్షినా ♦ సక్తినెక్కుచు ♦ ముక్తినిచ్చెడు దేవరా!
నీ-భక్తురాలను ♦ రక్తిజూపుచు ♦ యుక్తినొసఁగుచుఁ-గావరా ॥ర॥
సుందరాంగ! ము ♦ కుంద! బ్రోవర ♦ మందహాసముతోడ నన్
డెందమునను ♦ బొందుపరచితిఁ ♦ గుందఁజేయకు ♦ మిందునన్ ॥ర॥
పన్నగతల్ప! ♦ సన్నుతాంగ! యీ ♦ పన్నురాలిని బ్రోవవా
నిన్నువినా ♦ నన్ను బ్రోవఁగ ♦ నున్నవారెవ ♦ రెన్నవా ॥ర॥

[నిష్క్రమించును]

పంచమాంకము: ద్వితీయరంగము.

[స్థలము: కాననసీమ. జయంతుని ప్రవేశము]

నాథనామక్రియ రాగము: ఏక తాళము.

ఎందు పోతివే ♦ కుందరదన! నా ♦ కుందామూస్సివే ♦ మా[illegible]
[illegible]డెందముగొందర ♦ జెందకుండనా ♦ పొందు[illegible]
మోద[illegible]న! యు ♦ మం[illegible] ♦ రంధర
[illegible]ందకున్న సుఖ ♦ [illegible] బొం[illegible] ♦ నిం[illegible]

హా! జీవితేశ్వరీ! జీవచ్ఛవంబువోలి యెన్నాళ్లీ క్రూరమృగకంటకశిలాన్విత ఘోరారణ్యమున సంచరింపుట. అకటా! పురుషుండనైన నాకే దుర్భరచింతాజనకంబై దుర్గమంబైన యీసంచారము నిన్నెంతగాసి పెట్టుచుండెనో గదా! అయ్యో! యింకను గష్టములా! భీకరకఠోరఘర్జనంబుల నిప్పులుమియుచు సంచరించెడు నీ మృగావళుల కెరగాకయుంటివా! ధీరమనంబులనైన నీఱుజేయు నీ భీషణఘోషణంబు లాలించియుఁ బ్రాణంబులు బిగఁబట్టఁగల్గితివా [ఆలోచించి] ఆహా! ఏమికతంబుననో నామనంబింకను నిన్ను జూచు పేరాసవహించియేయున్నది. మదనుండును నన్ను గాయపెట్టుచునే యుండె! సుందరీమణీ! నిన్ను జూడఁ జేరాసవహించి యీ యందిని బ్రాణంబులు నిల్పితినిగాని వేరుకాదు. కటకటా!

ఉ॥ నీముఖచంద్రుఁ జూచి తరు♦ణీమణి! యూర్నెలలాయె నేఁటికిన్
గాపుడు పుష్పబాణములఁ♦ గాకను వేయుచునుండె వానికిన్
మామనటంపుఁ జంద్రుఁడును♦ మానవుబాధలమించు పీరలన్
బాములు పెట్టవే నవులు♦ పర్చవె నావెత దీర్పవే సఖీ!

శా॥ రావే పోల్పగకున్తిమీనగణముల్♦ రాజీవముల్ లేవులున్
రావే పోల్పఁగ బింబవిద్రుమములున్♦ రత్నంబులుద్దేనెయున్
రావే పోల్పఁగ భద్రకుంభములు చ♦క్రంబుల్ నగంబుల్ సతీ
నీవా కన్నులతోఁ రదచ్ఛదముతో♦ నీకైన చన్దోయితో

శా॥ రావే స్త్రీజనరత్నమా! మరునిచే♦ రంజిల్లుపుష్పాస్త్రమా!
రావే మత్తమరాళరాజగమనా!♦ రాకేందుబింబాననా!
రావే మారుకతారధారమగువా!♦ రంభోరువా! చూడవా
నీవే దిక్కని నమ్మియున్నప్రియునిన్♦ నిర్భాగ్యునిన్ గంటివా

అయ్యయో! యింకను పలుకవుంటివా! మందగమనా! నిద్రాదేవియావరింప నీ యమము తిక్రమించిన నేచిటకిదియా సమయము. నీవురంబునుండెబు నన్నింగానేచెడు నీమారపక్షమే యవలంబించితివా!

హిందూస్థానీభైరవి రాగము ఏక తాళము.

ఓ మారా! ♦ ఓ మారా! ♦ మనే [illegible] మత్తమిఁక దెలసెను
నీమము నీసరు ♦ బాముల ♦ [illegible] 1.

ఏ రమాకు♦మార! రాకుమా♦యీ రాకుమారు♦నారినేచబిటబిట
ఏర మాకు♦మారివై రయమున♦వైరితనముజూపెద వేహరహర! 2.
ఔరా! క్రూరా! విరహవేదనాకారా!♦సారసాక్షుకృష్ణుకుమారా!
హరనేత్రాగ్నివడినశూరా! ఛీ పోరా! ఛీ పోరా! చిత్తచోరా!
మేరను మీరక మఱి మఱి   మారా! ఓ మారా! 3.

ఉ॥ ఏమనివచ్చుచుంటివిర♦యీవు మనంబున సిగ్గు లేక నా
రామను మోహసీమనభి♦రామను గెల్వఁగలేక డాగి నేఁ
డామికచేఁ గనుగ్గొలియ♦కామని జెంతను జేర్చుకొంచు నే
నే మగవాఁడనంచునిపు♦డీపనికగ్గ్వాఁడనంచునంగజా!

అబలులసహాయులై చిక్కిన వారినెకయాట యాడించి చూచుట నీచులకు నైజమే గదా! కానిమ్ము పీని నాదరిఁ జేరనీకుండ నా సారసాక్షిఁజేరెద

ఉ॥ ఆయుధమేమి లేదని జ♦వాతిశయంబును జూపుచుంటొఁ బు
ష్పాయుధుఁడీతనిన్గెలువ♦నక్కట! నావశమానె వీఁడు న
న్నాయగఁ జూతచంద్రనుమ♦పద్మమిళిందనిభాంగ భాగముల్
ప్రేయసి! చూపి కన్బొమల♦వింట్లను జూపుల తూపులేయుమా

ఓరీ! మదనా! దుర్మద! నాయెడ నీపదనాయుధములీవిధమునఁ బొడుగుచుంటివేరా! శిరీషపుష్పకోమలాంగియగు నా మాధవతీశిరోమణితోఁ బోరవేరా! ఐననేమి

శా॥ ఏనున్నూచెదలేర! మార! కలహం♦బెన్నాళ్ళో గెల్పేరికౌ
కాకీ నీవిప్రుచేచినన్గననేకో♦కాలంబు నే వెండి యీ
కోకస్పంచరణాంబుజాక్షి యిడుమల్♦గానంతయుందల్పకే
మీనాక్షింజతనుంచి చూడనుకో సీ♦మీసాలలో సఖ్యలన్

(అని తన మొగ్గ బురకిప్పయూహా నెమలింగని)

ఇదిగో నిప్పుడు నీకీ రమో [illegible] నాకసంబున ముగపుడె నీకలిపాటుగ బురవిప్పియాడుచున్నది. దీని [illegible] యురాలివార్త తెలియఁగనిఁ దెలిసికొనియెద [చేరంజని]

కం॥ చిత్రపువర్ణంబులతో
నేత్రానందకరమైన ♦ నెమ్మీ! బలు తా
పత్రయమునఁబడు శోభన
గాత్రిం ఘనవేణిసిందుఁ ♦ గంటివె చెపుమా

అయ్యో! నానుడులాలింపకయే యిది కేకరించుచున్నది. ఛీ!

మ॥ పురివిప్పంగను సాహసించితివి నా ♦ పూబోణి లేదంచ చే
పురుడింపంగఁ దలంతువా విషధరం ♦ బున్ నీవు గన్గొంటివా
గరువం బెంతలొ నెత్తికెక్కెనహహా! ♦ కానీ యిదేన్నా... నా
కరియానన్ ఘననీలవేణిఁగని నేఁ ♦ గాంతున్ శిఖండీ! నిన్నుఁ

[అని నడచి యొక కొలను గని] ఆహా! యీసరోవరము నాసరసిజాక్షిని దాగుపర్చినది. ఇవిగోఁ గచనితంబములు. ఇఁక సందేహమేల? అలఁతిపోలికలం గనుగొని నంత మాత్రముననఁ జోరునెఱుంగనౌను గదా

కాంభోజి రాగము: రూపక తాళము.

పద్మశుక్తిశంఖములతో ♦ భాసిల్లుపద్మాకరమా!
పద్మముఖిని మరుఁగు ♦ పరచితె చెపుమా 1.
నాకంజనేత్ర ♦ సైకతశ్రోణి-నీకడనున్నది ♦ కాకను బెట్టకు 2.

అయ్యో! యియ్యది బదులిడునా? అవిగో నామూలసంచరించురాయంచలనడిగెద

హిందూస్థానీ బేహాగ్ రాగము: రూపక తాళము.

మరాళరాజమ! ♦ మందగామిని యీ
సరస్సు చెంతనున్న ♦ జాగేల తెల్పుమ ॥మ॥

కట్టా! ఇదియును బదులిడదయ్యె. కానిమ్మి కాసారవారిజములలోని మకరందమాని యాని మత్తిల్లి ఝుంకృతులతో నేత్రపర్వమొనర్చుచుఁ జనుచున్న యీ కొదమతేటులు నా మదవతి నెఱుంగకయున్నె. ఓమధువ్రతములారా!

హిందూస్థానీతోడి రాగము: [illegible]పక తాళము.

జాలి పూని తెల్పవేడెద [illegible] స్థలములఁ
బోలికలఁ దెల [illegible] మీ [illegible] కున్న వారు ॥జాలి॥

కటకటా! మలిముచులు సంగతులఁ దెలుప నేనాఁడైనఁ గంటిమా! పోనిమ్మీ తరువులను దరువులపైన బిల్లిగనల్లాడుముద్దుపలుకుల నొలికించెడినీ చమవులపులుఁగులను బ్రార్థించెద

హిందూస్థానీముఖారి రాగము: రూపక తాళము.

కలికినిందు ♦ కంటిరె యో ♦ చిలుకలార! ♦ చెప్పుఁడీ

పలుకరేమి ♦ పాపమీ ♦ యలుకమీకు ♦ న్యాయమే ॥కలి॥

తరుణిజాడ ♦ లెఱిఁగింపరె ♦ తరువులార! కరుణతోడఁ

గరము మనము ♦ కలఁచెడి నా ♦ మరునిబాధ ♦ మాన్పరే ॥కలి॥

హాహా! మారువల్కరా? ఇది యేమి? [చెవి యొగ్గి] ఆ లేమావిగున్నమ్రలమధ్యఁజేరియున్న పరభృతము కాఁబోలు నన్ను పిలచుచున్నది. ఆహా! ఇది గదా సత్కృప! [అని యొ రసాలసాలము దరికరిగి]

హిందూస్థానీతోడి రాగము: ఏక తాళము.

కలికిని జూపవే ♦ కనినఁ ♦ గానఁ గోకిలా! ♦ కమకృపతో

జాల ♦ మేల ♦ తాళఁ ♦ జాల ॥కలి॥

తగురా! ఇది యెంతో యుపకారి యని తలఁచితి నే! నాకలకంఠిలేదని కాఁబోలుఁ దన లేస్వగమును బ్రకటించుచున్నది. ఛీ! మదోన్మత్తతనోడలైలియకప్రేలు దీనితోఁ బనియేమున్నది? అల్లదుగో నాపూపాదమాటున నేదియో కదలుచున్నట్లున్నది. [ఆలోచించి] ఆ-వేరెవ్వరు నామనోహారియే. కురంగాక్షీ! యింకను నన్నేల డాయకుంటివి? నేఁ గనుగొందునో లేదో యనియా మాటుననుండి డాగుడుమూతలాడఁ జొచ్చితివి? రమ్మురమ్మరసితిని [అని చెంతకరిగి] అయ్యో! యెంత భ్రాంతి జెందితిని! ఇది మెల్లమెల్లనఁ జివురుజొంపములు మేయుచు సంచరించు హరిణముకాని వంతనంత మొందించు నా యింతికాదు ఐననేమి? యిది నా చంచలాక్షిజాడ లెఱుఁగకుండునా తెలసికొనియెద

తే॥గీ॥ వెడదనేత్రంబులను గల్గి ♦ బెదరి బెదరి

నీవలెనె చూచు [illegible]చల నే తనిందు

కాంచియుంటివే [illegible]

కష్టముల నంత[illegible] నా [illegible]!

జౌరా! ఇదియుఁ బ్రత్యుత్తరంబియ్యదయ్యె! ఛీ! నాకెంతబుద్ధిమాంద్యము పచ్చవిల్తునకు బాసటయై వచ్చుపవనుని వాహనంబైనయిదిపల్కునా? పల్కకున్న మానెఁ గాక మలయపవనునిచేఁ బీడించి నాకపకారియయ్యెఁగదా!

ఆహాహా! గంధవహా! నీవుసైతము నాపైఁ జలమూనితివా?

ఉ॥ అండజయాన దండవిడ ♦ కల్లనఁ గ్రమ్మరుచుండ నాకుఁ గ
స్పందమువోనర్పఁ జన్నుగవ ♦ పైఁ గల పయ్యెదబాపి ముంగురుల్
నిండుగ ఫాలభాగమున ♦ నృత్యమొనర్పఁగ మై చలింప నా
యండమరింతఁ జేర్చి బిగి ♦ యారుకవుంగిటఁ గూర్పవే సతిన్

అట్టివాఁడ విట్టి కట్టిఁడి తనంబునకొడిగట్టి వైరిపక్షుంబెట్టులంగీకరించితివో యెఱుంగ!

చం॥ వనమున వీడినట్టి సుమ ♦ పంక్తులలోననె యున్న మేలివా
సనలను నల్గడల్ బరపిఁ ♦ జయ్యన ఘ్రాణములందుఁ జొన్పి నా
మనము కలంగఁజేసి నను ♦ మాటికి మాటికి నెంతువేల నీ
పనులిఁకఁ దెల్లమయ్యెఁ గద ♦ వక్రతమానుము వేతొలంగుమా

ఓరీ! నీ తులువతనంబు లేరికి సహింపనగును! నీవింత చెనటివగుటనే

చం॥ నలువ సృజించెఁబట్టి నిను ♦ నాశమొనర్పఁగ గూఢపాత్తులన్
సిలుగులఁ బెట్ట దాననవి ♦ జింకను గొంచు గృహాంతరంబుల
న్నిలువవె భీరువా!

పరుగెత్తినంతమాత్రమున నిన్నువిడిచెనా? నీ పొలుపోతుతనమె వెల్లడి జేసికొంటివి. అట్లు విడువమి మఱియొక తెరవెఱుఁగమినే కదా

పడియ ♦ నీటిని బచ్చికఁ గ్రోలునట్టి యి
క్షులకు భుజంగమంబుల వి ♦ రోధులఁ జేసితివోర మారుతా!

లేనిచో జంతుహింస చేయనొల్లని పిటికి మెక ... ల హరులఁ బొరిగొనును? నీకు వాహనమైయుండుటంజే నీ ... నడపి నట్టు... మచుండె. [అని దిక్కులను భూమ్యాకాశంబులను గ... వే జగ... ంతయు నీ చరితమునసె నిండి యుండినరీతిఁ బొడక... లయను ...

సీ॥ నీకీర్తి దిక్కుల ♦ నిండించి హంసుండు
పశ్చిమాంబుధిఁ జొరఁ ♦ బాఱుచుండు
రవి క్రుంక నీకీర్తి ♦ రవములఁ దెల్పుచుఁ
బక్షులు గూండ్లకుఁ ♦ బాఱుచుండుఁ
బక్షులేగఁగ క్రేవలు ♦ పాడుచు నీకీర్తి
నాలమందలతోడ ♦ నడుగుచుండ్రు
క్రేవలు పోయిన వెన్క ♦ రేణ్గులు స్వేచ్ఛగా
నీకీర్తి దిశలను ♦ నించుచుండు
తే॥గీ॥ భయము పుట్టించుచుండెను ♦ పాపతతికి
సంతసము గూర్చు సామాన్య ♦ జంతుతతికి
సుఖమొసంగుచునుండెను ♦ సుజనతతికి
భళిర! నీకీర్తిఁ బొగడనా ♦ బ్రహ్మవశమా

కాని శీతభానుఁడయ్యు నిదియేమి శశాంకుఁడు వేడికిరణములఁ బ్రసరించుచుండె. ద్విజరాజా! పయోముఖవిషకుంభమువా! డాను తండ్రికి భంగములు కలిగించుటయుఁ జెల్లెలియిల్లు చెఱచుటయు నీకే చెల్లినది

సీ॥ సన్మార్గవర్తన ♦ సల్పుచుందువు గదా
సన్మార్గమేదిరా ♦ చందమామ!
కువలయపతివిగా ♦ కువలయపతులను
గుందింతువేమిరా ♦ చందమామ!
రాజువయ్యును రాజ ♦ రాపుపెట్టెదు రాజ
చందమా యిది యోగ్య ♦ చందమామ!
తమము వారించు నే ♦ త! మము తమమున నే
చంద [illegible] యోగ్య ♦ చందమామ!
ఆ॥వె॥ యమృతకరుఁడవు [illegible] తు [illegible] సరిం
చను సిరియోగజ [illegible]

చాలు వేయి యేల? ♦ జగమెల్లెఱుగు నీవు
విషభవుండవగుట ♦ విదితమయ్యె

మఱియును నో మఱుమామా! నా సరసాంగి సౌందర్యమునకు సరియౌదునను గ
ర్వంబునఁ బార్థినుని నీ మురువెల్ల జూపి సరిగాక గర్వంబు తెలుగ నరిగియరిగి కొ
న్ని నాళ్ళు జనములకనులఁ బడకయయుండి తిరిగి నానమాని నామానిని యానము
నకు సమానముగుదునను తలఁపూని క్రమక్రమంబునఁ గళల నెచ్చించుచు వచ్చి వచ్చి
భంగంబునొందియు మచ్చగంబు మాసని మానవంతుఁడవు గురుద్రోహివి నిశాచరుఁ
డవు నీతో నాకేమిరా!

కటకటా! ఈమారాదిహతకులు నను నిలువనియ్యరు. అండజయానా! నా
యండలేమినీ దుండగీఁడులు నిన్నును గుదురుగనుండనిత్తురా

ఇసీ! యిచ్చోటు వీడి నా చంద్రానన నరయుచు నొండెడకేగెద

కం॥ మదనుఁడు కదనమునకు స
మ్మదమునఁ గదియంగఁ బెదరు ♦ మదవతిఁ గనిసన్
బదులిడి ముదమొనరింపుఁడు
పొదలారా! పెదురులార! ♦ పుష్పములారా!

కం॥ వడివడిగ నడున నడుగులు
తడబడె బడలికను నెడలు ♦ తడిఁ దడిచెనిటుల్
గమనిదుమలు పడి యడలెడు
జడునెడయు నడవి విడతువె ♦ ప దవేణీ!

కమాసు రాగము: రూపక తా ము.

హా! నుతాంగి! ♦ కాననమునఁ ♦ గానుపించవే
కోననుంటివో యెఱుంగ ♦ మీనలోచనా!-హా!-హా!- ॥హా!॥
అడవిఁ దిరు ♦ గాడి యోడి ♦ బడలియుంటినే-హా!-హా!- ॥హా!॥
ప్రాణసఖి! ♦ ప్రాణములిఁక ♦ మేన నిలువవు-హా!-హా!- ॥హా!॥
కలికి! నాయెడఁ ♦ జల్లము మేల ♦ హ . లోకో-హా!-హా!- ॥హా!॥

పంచమాంకము: తృతీయరంగము.

[స్థలము: మతియొక యడవి. ప్రవేశము: పురుషవేషమున జగన్మోహిని]

జంజూటి రాగము: ఏక తాళము.

నుడువం జాలం ♦ బుడమిపాల-నేం ♦ బడు బాముల ॥ను॥

అడవిన్ ♦ గడువన్ ♦ నడువన్ ♦ వడినేన్ ♦ బడు బాముల ॥ను॥

అడుగా ♦ మడగా ♦ నిడం గా ♦ న్వడుంగా-నేం ♦ బడు బాముల ॥ను॥

చం॥ కనికరమూని తెల్పుండిట ♦ కంతుజయంతవసంతజిత్స్వ కా
శుని గరుణాగుణాకరుని ♦ శూరశిఖామణి సర్వతేజునిన్
బౌనరుసుధీమణింబ్రియుని ♦ బూరుషసింహునుదారమానసున్
గనిన [illegible] నేంద్రవా ప్రముఖగ ♦ కానసజంతువులార! సత్కృపన్

అకటా! యివి మారువల్కకూరకుండె. పోనిండు నానాథుం జూపకున్న న
న్నైన నంత మొనరింపుండు. అయ్యో!

ను॥ అలుకన్ వన్యమృగాళి గుండెవిడున ♦ ప్లార్భాటము ల్సేయనీ
బలు కానన్ దిరుగంగ నేర్తునెటులన్ ♦ ప్రాణేశ! నన్ బ్రోవవే
చలమున్ బూనంగ న్యాయమే పలుకవే ♦ జాగేల రక్షింపవే
కలనైనం దలంపోయలేదిటు వియో ♦ గంబీదనానంచు నేన్

మ॥ అడవిన్ గాచిన వెన్నెలయ్యెంగద యా ♦ హా! నాథ! నాజీవితం
బెడవాసీయని దుఃఖభంగములలో ♦ సీదంగన [illegible] ంగదా
పుడమిన్ భాగ్యముభోగ్యముందలంపనీ ♦ ప్రేమోలందగన్నిల్వంగాం
చెడు భాగ్యంబును బొందంగల్గితినయా ♦ సింపన్నరొండెద్దియున్

హరిహరీ! యెలుంగెత్తి యేడ్చుటకైన శక్తిలేదయ్యో. అవును మనమా!

సీ॥ ఇనుండున్నచోం గదా [illegible] ందు బింబప్రకాశ
[illegible]
యినుం [illegible] కల్గు
రాజున్నచోం గదా [illegible] లు [illegible]

రాజు లేకున్న చో ♦ రాణ యున్నె
రాక గాంచినఁ దిమి ♦ రవిచార మెడఁ బాయు
రాక లేకయె యున్న ♦ క్రాలునె విను
మాధవుఁడున్న కొ ♦ మ్మసొబగు కనుమాధ
వుండు లేనితఱిసొం ♦ పుండునే మొ

ఆ॥వె॥ మిత్రుఁడుండినఁ గద ♦ మెరయు రాజీవముల్
మిత్రుఁడుండక యవి ♦ మెరయుచున్నె
యుర్విఁ బరమసుఖము ♦ నొసఁగఁ జాలిన నాథుఁ
డుండ కున్న మోద ♦ ముండు టెట్లు

[అని నడచుచు రెండు గువ్వలఁ గనుఁగొని]

కష్టా! మున్నొకతఱి సంచారమున నిట్టి జంటపిట్టలనరసి "ప్రియా!

ఉ॥ జవ్వనమంకురింపఁగనె ♦ జంటనువీడక సంచరించునీ
గువ్వలపొందికల్ నడత ♦ కూర్చు ముదంబ"ని తెల్పఁ బ్రేమమై
"జవ్వని! రాష్ట్ర మున్ ధనముఁ ♦ జంచలమెల్లపుడున్నె కష్టముల్
గవ్వకునైనఁ గావుసుమి ♦ కాంతయుఁ గాంతుఁడు వేఱుగానిచో
మఱియు

మ॥ ధనముల్భాగ్యములున్ననన్నమయసౌ ♦ ధంబుల్ బలంబుల్ సఖీ
జనముల్బంగరుతూగుటుయ్యాలలు వి ♦ స్తారంబుగానుండియున్
గనరే సౌఖ్యము దంపతుల్సతి! వియో ♦ గానన్ భువిన్బీదలై
ననుగానన్దిరుగాడుదంపతులె యె ♦ న్నన్ సౌఖ్య మున్ గాంత్రుగా"

అని నన్నాదరమునఁ బల్కిన ప్రాణేశుఁడా విధివశంబున నన్ను గానకెన్నెన్నిదు స్థరావ లంజికెక్కెనో కదా! హా! నరహరీ! పెకు...లిక్కట్టుల పాలుచేసి కంటకశిలావృ క్రూరమృగసంకులస్థలమైన యిమ్మహారణ్య ... న నీరాహారంబులిడక యలయించి, సొలయించి, పొలి... వే ... న ... డుఁ గాని యేమహాభాగునిపాద పద్మంబులు పూజించి ... న ... సుందరవదనారవిందు బిగికౌఁ

గిటఁ జిక్కి దుర్భరచింతాసాగరమీదనుంటినో, యే సుగుణరత్నాకరుచెలిమిచేఁ బ్రఖ్యాతిగాంచనుంటినో, యట్టి నామోహనాకారు, నామనోధవు, నాజీవితేశు నెడఁబాపనెట్లోర్తు ఇంక నాకేదితెరవు. అయ్యో! మున్ను నేనెంతఘోరపాపాత్మురాలను గాకున్నచో నర్థిజనకల్పకద్రుమసమధికసమర్థుని కటాక్షవీక్షణములిప్పటికైన నాపైఁ బ్రసరింపకుండునా

తే॥గీ॥ నీరజాసనురాణి! యో ♦ నీలవేణి!
సైకతశ్రోణి! యో వాణి! ♦ జలజపాణి!
చక్రపాణికోడల! గిరి ♦ జసఖి! యో స
రస్వతీమనోహరి! యను ♦ రాగమిదియె

చం॥ జననము గాంచినంత దమునఁ ♦ జక్రిని బెండిలి యాడి మీదనా
యనహృదయప్రదేశమున ♦ నాభరణంబయి యుంటివీవు పీ
డను మనమొప్పమింగద వి ♦ లంబనమేలను నన్ను నన్లో భ
ర్తను గనజాలిబూనఁగదె ♦ తామరసాంఘ్రి! భుజంగవేణి! శ్రీ!

ఉ॥ ఓ యగరాజపుత్రి! యయ ♦ యో! గుణభూషణ! యోసుమంగళీ!
యో యలివేణి! యోరమణి! ♦ యోశశిభూషణురాణి! యంబ! కా
త్యాయని! కాళి! యీకరణి ♦ వ్యాకులపెట్టదె నాపుఁజూపు దా
క్షాయణి! పద్మపాణి! హిత ♦ కారిణి! భాసురవాణి! భైరవీ!

అకటకటా! జగజ్జననులారా! ఏలపలుకకున్నవారు? పుట్టిననాటనుండి మీపాదపల్లవంబులే నేమఱక కొల్వనా!

ఉ॥ కన్నడ సేయఁగాఁ దగునె ♦ కావరె నన్ను గృపాంతరంగులై
క్రన్ననఁ బ్రాణనాయకుని ♦ గన్పడఁ జేయరె మాతలారా! హా!
యెన్నఁగ మీకుఁ బోలెపతి ♦ యీశుఁడు కావున వానిపిడి యిం
యన్నులమిన్నలుండుటెటు ♦ లారసిచూడరె నెమ్మనంబునన్

ఇసీ! ఎంత తప్పొనరించుచ [illegible] వేశంబు [illegible] పాకారంబు ధరించిన చందంబు మరచి యిట్లడలఁజెల్లు [illegible] పలు [illegible] నిదిగదా సుమ సుమ. లేనిచోఁ గార్యహాని ఘటిల్లుట [illegible] బుద్ధి [illegible] గటయు సంధరించు.


కానవెట్టులైన గోడు మాని యుంటయే సర్వశ్రేయము. కార్యనిర్విఘ్నమునకై శేష
శాయి నొకమారు స్మరియించి వీడ్కొనియెద. (ముకుళహస్తయై)

దండకము:—శ్రీమానసాంభోజమాధుర్యచోరా! శుభాకార! వీరాధివీరా! మురా
రీ! హరీ! సారసాక్షా! సురారాతిశిక్షా! యనాథాళిపక్షా! ననుంబ్రోవకున్నాఁడవా
వేదముల్దెచ్చియా బ్రహ్మకర్పింప మత్స్యంబవై సోమకుంజంప వారాసి సంచారమున్
జేయుచున్నాఁడవా! లేక కూర్మంబవై మందరాద్రిన్ దగన్మోయుచున్నాఁడవా!
కాక సంద్రంబునన్మగ్గి యున్నట్టి భూదేవినిన్దొమ్ముపై నిల్పఁగాఁ జెన్వరాహం
బవై య నున్నాఁడవా! యట్లుగాదేని ప్రహ్లాదునేఁడీ హరింజూపరా యంచు దై
త్యుండు దండించుచుండన్ నృసింహంబవై లోనికంబంబునందుద్భవంబందియున్నాఁ
డవా! గుజ్జురూపంబు వే తాల్చి దీనంపువాఁడవై మూడుపాదంబులే మోపఁ
గాఁ జాలు భూమిన్ బలిన్ గోరి పాతాళలోకేశుగాఁ జేయుచున్నాఁడవా! జామ
దగ్న్యుండవై నీకుఠారాహతిన్ రాజమార్తాండులన్ నాశమౌనట్లుగాఁ జేయుచు
న్నాఁడవా! కౌశికుం గూడి ఘోరాటవిన్ దైత్యులం జంపుచున్నాఁడవా! లేక
సీతాసమేతుండవై లక్ష్మణుండుండఁగాఁ బర్ణశాలాంతరాళంబునన్ వాసమున్నాఁడ
వా! లేక మారీచమాయాకురంగంబు వెన్నాడి చక్కాడుచున్నాఁడవా! యట్లుకా
కున్న సౌమిత్రితో దండకారణ్యసంచారమున్ జానకిం గాంచనై చేయుచున్నాఁడ
వా! కానిచో వీరు సుగ్రీవు సఖ్యంబునన్ భూమిపుత్రీసమాచారమాలించి యాపి
మ్మటన్వానరుల్గూల్వ వారాసి బంధించి లంకన్ బ్రవేశించి క్రూరాధమున్ రావణు
న్ ద్రుంచుచున్నాఁడవా! రామకృష్ణుండవై పూతనన్ మున్నుగాఁ గల్గు ప్రచ్ఛన్న
రాకాసులన్ దున్మచున్నాఁడవా మన్నుదిన్నాఁడఁట లేదులేదంచు లోకంబులన్
దల్లికిన్ నోటఁ జూపించుచున్నాఁడవా! లేక కాలాగ్నికీడౌ విషంబున్న తోయం
బులన్నాళియున్ బద్ధి గల్గన్ శిరోరంగదేశంబునన్ దాండవంబాడి నొప్పించుచు
న్నాఁడవా! యర్ధరాత్రిన్ మహాభీకరంబైన దావాగ్నిలోఁ జచ్చుచున్నారమో
కృష్ణ! కృష్ణా! కృపాళూ! తరన్ బ్రోవవేయన్న మీరల్లమల్లామ్రయుండే నార్పె
దన్ దానినంచున్ భుజింపంగనున్నాఁడవా! గోపికల్ స్నానమాడంగఁ జేలంబుల
న్వీడి నీరంబులన్జొచ్చి కేళిన్మునుంగన్ బరీక్షింపను ంబుల్మనా రివస్త్రింబుల సి భూ
జంబుపైనెక్కియున్నా [illegible]! యంబరంబుల్ [illegible] పక్ [illegible] గ్గ వోనాడ వ్వంగదే
యంచుఁ బ్రా [illegible] సంబునన్ నర్మవాక్యంబులం బ
ల్కుచున్నాఁ [illegible]వా! [illegible] ప పత్రంబుపై శైలరాజంబు

లేహస్తపద్మంబులనాల్చియున్నాఁడవా! మాతులుండైనకంసుంజలంబూని పీచంబ డంగించుచున్నాఁ వా! రుక్మిణీదేవిసందేశమాలించి కాత్యాయనీమందిరప్రాంతవృక్షంబులన్దాగియున్నాఁడవా! క్రీడి దాయాదులన్గెల్వ సారథ్యముం జేయుచున్నాఁడవా! బుద్ధరూపంబునన్ ధర్మమార్గంబులన్వీడి పాషండులైయుఁ దైతేయులన్ న్యాయమార్గంబులన్ ద్రిప్ప యత్నించుచున్నాఁడవా! కల్కివై దుపాదారవిందంబులన్గొల్వకే శూన్యసంశీలురై యున్నవిప్రాళినిన్ శూద్రభూపాలురన్ వెండి సన్మార్గులంజేయుచున్నాఁడవా! కారణంబేమి నన్ బ్రోవకున్నాఁడవో దేవదేవా! ముకుందా! విచారాంధకారంబునన్ జ్ఞానశూన్యంబునం బ్రేలెదన్గాక నీకుంబరాకేదియో యార్తరక్షామణీ! ద్రౌపదీమానమున్ గుంభిజంభారిప్రాణంబులన్గావలేదా కుచేలార్తిఁ బోఁద్రోలలేదా పనుల్గల్గియున్నం బ్రపంచంబునన్నీకు మాటేది నాగోడుమాన్పన్ గదే నాథుఁ గూర్పన్ గదే సర్వభూతాత్మకా! దివ్యమూర్తీ! దయాళూ! నమస్తే నమస్తే నమః (నిష్క్రమించును.)

తెర వ్రాలును.

ఇది పంచమాంకము.



శ్రీ

శ్రీరామార్పణమస్తు.

సంగీత జగన్మోహినీ నాటకము.

షష్ఠాంకము: ప్రథమరంగము.

[స్థలము: ఉద్యానవనము. గుణవతి శోకతప్తయై పాడుచుఁ బ్రవేశించును]

నవరసకన్నడ రాగము: ఏక తాళము.

హా! జనకా ♦ హా! జనక నన్ను విడిచితివే ♦ నీజవ్వ దవ్వ జేసితివే ॥హా॥

కౌమరితపై ♦ కౌమరితపై ♦ మమత తొలంగెనే ♦ యమరులఁ గూ ♦

డిమనుచునుంటివె ♦ మనుచునుంటివే ॥హా॥

హా! నాయన నినువినా నయనములువే రొకనిఁ గననేర నేర

వునను గననిమ్ము నన్ను గననిమ్ము నన్ను గననిమ్ము ॥హా॥

ఒడ్రీ! తండ్రీ! నీకొక్క పూరుషకిశోరము జనింపమిఁ గదా యొరులనపేక్షిం పనయ్యె అయ్యదివోనిము. నావివాహానంతరంబైనఁ గొంపోక యాకతినవి నిన్నింతటనె యంత మొనరింపవ నా! కట్టా! యార్నెల గడువొసంగి "రాజపుత్రీ నీ యిచ్ఛవచ్చినరాకొమరు నీవు పెండ్లియాడుము. లేనిచోఁ బిమ ట నిన్నెక్షత్రియకుల జునకైనసిచ్చి యుద్వాహంబు గావించి యాతని రాజ్యాభిషిక్తుఁ జేసెదన"ని వాక్రుచ్చి యున్నాఁడే యీ మంత్రివరుఁడు నేనేమి సేతు! ఎల్లి యొక్క నరపతిసుతుని జంటఁ గొంటి నా కంఠమున కురిత్రాడు వోయింతురు కాఁబోలు. అయ్యో!

చం॥ మనసున కెక్కినట్టినవ ♦ మన్మథునుత్తముఁ బెండ్లియాడ

జనములు కోరి తెచ్చిన ద్వి ♦ జన్ముని నే వరియించు టెట్లు

ఇసీ! నాకేది యొనర్చుటకునుపాయాంతరము లేదయ్యె. నానుదులాలించు వారైనలేరైరి

కా

వున జనకుఁ [illegible] వేఁ [illegible] నాత డు పోయినట్టిపో

కను జనులే [illegible] గను [illegible] మట చుఁ దోచెడిఁ

అక్కటా! ఈనవీనలతాభవనంబుల సంచరించుటకిది కడసారి యాటచేఁ బ్రేమాతిశయంబున నే వద్ధిపొందించిన వీరలకు నాయుదంతం బెఱిఁగింతు

సీ॥ పూలగుత్తులఁ డఁ♦బొలుపు వహించిన
మల్లియా! నీపూలు♦గిల్లఁ బోను
బంగారమును బోలి♦రంగారుచేమంతి!
జడనింక నీననల్♦ముడువఁ బోను

అయ్యో! తణశూల్యశతపత్రికలారా! సౌందర్యమదాతిశయోల్లాసంబున ము నింగి మీకుఁ బ పరి ధములఁ బరితాపము గలుగఁ జేసినను నన్నాదరించు మీ మేలిగుణములత్యంతప్రశంస నీయములు గదా!

లేపర్ణములు బైటఁ♦జూపుచూతములార!
సలిలంబులింక మీకుఁ♦జల్లఁ బోను
ఆహా! [అని నిట్టూర్పు విడచి కొంత తాళి]
కల్వతామరలున్న♦కాసారమా! నీదు
జలముల నింకఁ గ్రీడ♦సలుపఁ బోను

[అని దీర్ఘాలోచనపరురాలై నిలచును. జగన్మోహిని దుఃఖించుచుఁ బ్రవేశించును]

సీ॥ ఎన్నఁడు నాకు నీ♦పున్నమచంద్రుడు హ
సించు మోము గని వ♦సించుటబ్బు
నెన్నఁడు నాకు నీ♦యింపైనగాత్రంబు
కౌఁగిటఁ జేర్చెడు♦కాలమబ్బు
నెన్నఁడు నాకు నీ♦వన్నియ చెక్కిళ్ళ
ముద్దులు గొనియెడు♦మోదమబ్బు
నెన్నఁడు నాకు నీ♦హేమపదంబులు
పూజలొనర్చెడు♦పుణ్యమబ్బు
తే॥గీ॥ నెన్నఁడైనను నిన్ను నా♦కన్నులారఁ
జూచు భాగ ం [illegible] ఁక♦నో [illegible]
దానసే నే ఋన [illegible] చ
జీవితేశ్వర కా [illegible] ఇభుఁ [illegible]

గుణ:—తే॥గీ॥ కటకటా! యిఁక నెవ్వారు ♦ కలయఁ దిరిగి
మేలిపూసువాసనలను ♦ గ్రోలి క్రోలి
చాయల నెకింత సేపు వి ♦ శ్రాంతి జెంది
జలములానఁగి సాకెదరో యో ♦ చారువనము!

ఈజన్మమున నీకనే యుపచారములఁ జేయ. జనకా! నిన్ను గలయఁ జనుచున్న నీ పుత్రికామణిం జేరఁదీయుము హా! [అని మూర్ఛనొందును]

జగ:—ఇదియేమి? ఈసమీపమున నొక యార్తధ్వని వినవచ్చెడిని. అది నా నెచ్చెలిది కాదుగదా! పోయిపరీక్షింతు [సమీపించుచున్నది]

గుణ:—[లేచి] హా! తండ్రీ! కాలాతీతంబగుచుండెఁ గాఁబోలు. ఇదుగో వచ్చుచుంటి (అని సరస్సునకరుగుచు మార్గమధ్యమున జగ:—నిగాంచి తెలతెలబోవును)

జగ:—ఔరా! యీ కన్నెలమిన్న యెవ్వరో విన్నఁదనమున నున్నయట్లీపెవదనము తెలిపెడిని. ఈపట్టణమేదియో యిందలి వైచిత్ర్యములేమియో యీపెనడిగి తెలిసికొనియెద. [అని సమీపింపఁ బోయి] అయ్యో! పురుషరూపంబుననున్న నేనీమెకడనుఁ జనిన ముప్పువాటిలునేమో? కావున్నను నావచనంబులకీ పుష్పిణి ప్రత్యుత్తరంబిడునా? కానిమే మైనసరే నేనీపె డగ్గరి మాటలాడింతు [దగ్గరకుఁ బోయి] మానినీతిలకమా!

గుణ:—[భయసంభ్రమాశ్చర్యంబులాదుకొనఁ గ్రేఁగంటిచూపులు ప్రసరించుచుఁ దనలో] ఆహాహా! యేమి యీశృంగారా తి! కన్నులు చెదర దేదీప్యమానమై ప్రకాశించు నీపురుషుఁడెవ్వఁడో! మనమా కలత వడకుము [అని చనఁ బోవును]

జగ:—చెలియా! నిలువుము. అని తనలో] ఈమెకింతలోననె ముఖంబున నొక విధంబగు మార్పు జనించెనే? మునుపటివలెఁ గాక

చం॥ మొగమను చంద్రుఁడౌర! నగు ♦ పున్నమ వెన్నెల కాయనందు పైఁ
బొగలను నేత్రముల్ విడువ ♦ దొంగలవోలెను డాగియుండె యీ
సొగసగు ఘ్రాణచంపకము ♦ చూచుచుఁ జూడ్కులు తేంట్లు బాఱఁగా
పగనెడఁ బాసి [illegible] కన ♦ వచ్చెడి [illegible] హేతువేమియో

[ప్రకాశముగా] [illegible] వే [illegible] మ [illegible] మమేది? ఈపట్టణవిచిత్రము
లేమి? నీకే నేమియుఁ గీడొక [illegible] విస్తారముగా నెఱిఁగింపుము.
నీవు నా సోదరివి సుమీ [illegible]

గుణ:—(తనలో) అయ్యయ్యో! ములుకులఁ బోలు పలుకులాడఁ జొచ్చెనే [ప్రకాశముగా] పుణ్యపురుషా! నేనీ యూరి రాజుకొమార్తను. నాపేరు గుణవతి. నాపితృమరణానంతరమునుండియు నీ పట్టణమరాజకమయి యుండె.

జగ:—కష్టా! నీకెట్టి యాపద ఘటిల్లెను! నీ తండ్రికి పుత్రసంతానములేదా?

గుణ:—శూరాగ్రేసరా! సూనులు సున్నయౌటనే నాకు మఱింత చేటువాటిల్లె

జగ:—అది యేమి?

గుణ:—జనకుఁడు చనిన యనంతరము మంత్రిసత్తముఁడు నన్నుఁ జేరఁజీరి "రమణీ! నీకార్నెలల గడువొసఁగితి. నీయిచ్ఛవచ్చిన రాకుమారుఁ బెండ్లి యాడుము. లేనిచోఁ బిమ్మట నిన్నే తన్మపాలబాలకునకైన నిచ్చి యుద్వాహంబొనర్చి యాతనికిఁ బట్టము గట్టెదము"నియె. ఆ యవధి దివసములు నేటితో సరి. నాకేమియుఁ దోఁచకుండె [ఏడ్చును]

జగ:—ఏడువకు కలవాణీ! ఏడువకు

గుణ:—నవమన్మధాకారా! మీరేవంశజులు? ఎందుకై యిటులేతెంచితిరి?

జగ:—చం॥ నేనొక రాచబిడ్డను వ ♦ సింజ రాఁ బాసితిమిత్రుఁగూడియా
మానధనుండు వీడినను ♦ మాయము కానెటొ నేను వానికై
కానలఁ బట్టణంబులను ♦ గాంచుచునుంటిని గాని నేటికిన్
గానఁగ రాఁడు నిక్క మెయిఁ ♦ గన్ సఖుఁడుండెడుచోటదేది యో

గుణ:—[తనలో] బళిరే! నాతండ్రికీర్తినిలుప నాకిట్టి యుత్తమపురుషుఁడు లభించె. కాలయాపనమేల? [ప్రకాశముగా మనోహరా!

జగ:—(భయవినయముల) తాళుము తాళుము మాని—

గుణ:—రమణా! వెన్నియన్నను సరే నీయండనుండ నే నిశ్చయించితి

జగ:—(తనలో) కటకటా! పద్మనాభా! మరల నాకిదియొకటి నూర్చితివా!

ఉ॥ ఏమిదియొనర్చుదాన నిఁక ♦ నేదియొమార్గము తప్పుకొంటకున్
గామిని కేను పూరుషుఁడఁ ♦ గానని తెల్పనె—యట్లు తెల్ప నా
పేమివిపత్తునూడునో—య ♦ దేటికి ఘోరమనంబు తోడనో
భామిని! నన్ను [illegible] [illegible] [illegible]యునో బాధపెట్టునో

అయ్యో! నాకెయ్యది [illegible] జూతుఁ గాక తొలుత నీకిది తగదని ప్రా[illegible] [illegible] ద్రాన[illegible] కష్టాంబుధి మొలలాడు నన్నిట్టి కోర్కెక [illegible] నగునా! [illegible] ంపుము.

గుణ:—రాజా! దుఃఖతిమిరముఁ బోఁదోల సమర్థుఁడవైననీవే యిట్లున్న నాగతి యేమగునో తలంపుము. అదియుఁగాక నాచరిత్రము కడముట్ట వినుము. నియమిత కాలంబు నేటితోఁ జెల్లనుండుటచే మంత్రివరుఁడో సఁగువరుని వెట్టఁబట్టనిచ్ఛ జనింపమిచే నేనీ యుద్యానవనవననిలయమునఁ బడి దివికేగఁ దలంచితి. ఇంతలో నీదివ్యసుందరవిగ్రహము కంటఁ బడ విచారాంధకారమెడఁబాసి మాగ్రహం బు సీడింపఁ జొచ్చె

హిందూస్థానీతోడి రాగము: ఏక తాళము.

ఆరయుమా ♦ ఆరయుమా—నావెత ♦ మాంద సుందరాకారా! ధీరా

మారు ♦ క్రూర ♦ నారాచపరంపర ♦ బారికినే నోర్వఁగలేరా

ఆరసినావెతలన్ ♦ గారవమింపారన్ ♦ జేరఁ దీసెదనుచున్ ♦ గోరి

యుంటినేనిన్ ॥ఆ॥

జగ:—తగవగునే ♦ తగవగునే—తలఁపక ♦ తరుణిరో! నన్ గోరన్

బాగు ♦ బాగు ♦ వేగిరపడి ♦ వే గుదిగాకుము శ్రీసుతకపాకిలకు

మగువరో నన్గోరన్ ♦ జగమునిన్ను గనినన్ ♦

అగడుపర్చుఁగానన్ ♦ వగనుమానుమింకన్ ॥త॥

గుణ:—నీమనసు కరఁగదా!

హిందూస్థా భైరవి రాగము: ఏక తాళము.

రార ♦ మార సుకుమార! ♦ రార ♦ మార

మార ♦ క్రూరు ♦ బారికినే నోర్వఁ జాలఁ ద్వరఁ గాంచుమింగ ॥రా॥

జగ:—గోర ♦ మేర—నారి! నను ♦ గోర ♦ మేర

మార ♦ క్రూరు ♦ బారికినీవోర లేక నగ్గవయుఁగ ॥గో॥

గుణ:—మృగయుభంగి ♦ రగులు ♦ వగను ♦ నెగడ—నోర్చెదె ♦ మగువ ♦

మింగుల ♦ వగలఁ [illegible] సుల ♦ నగడున [illegible] దే॥సుకుమార—రార మార॥

జగ:—ముగుద! నీవే వగ[illegible]వ్[illegible] [illegible]వుఁ దెల్పితి

నగవె ♦ జగన [illegible]గుల ♦ [illegible] [illegible]ల నేటికి ॥నారి నను గో॥

గుణ:—సుగుణమా [illegible] గు నిన్ను [illegible] [illegible]ను నగుబాటులు!

గుణ: —క్షీరవారాశీ! సులలితవరియు ఉపాయములు బాగుగ నాలోచించిమరికోరవలయునుగదా

గుణ: —రాజవరా! నీ సౌందర్యమునకు సాటి నీవే గాని వేరొండులు తపమొనర్చినను సంతోషకరిడవు గాదు. వయసునన్నా పిన్నవు. "ముంజేతి కంకణమునకు అద్దమేటికి" యనట్లు గుణములకా ప్రాణసఖుడవు గాన్పించుచు శృంగారములందు పరియి ంచుచున్నావు నీ ప్రేమ తప్పులు చాలవా! కులమున క్షత్రియుండవు.

హిందూస్తానీ తోడి రాగము: ఏక తాళము.

సుందరసుందరా! ♦ కోరియుంటిరా ♦ నారినేచనీకు ♦ మేరగాదు రా ॥సుం॥

మారునిశరములు ♦ బారికోర్వకనే ♦ నోరితిరా మారు ♦ దారిజూపవేర

జగ: —ఏమనందును ♦ భామిని నీవిట్లు ♦ కామమునన ♦ న్యాయములు పెట్టగ నినుపేదనైపాదచాయుడనగు నన్ను గోరుట న్యాయమైపోదికాదా రాగాదిలఫ్రము

గుణ: —గుణములు గాని ధనధాన్యములు గావు దేహికి గావలసినవి

హిందూస్తానీ భైరవి రాగము: ఏక తాళము.

జాల ♦ మేలరా! ♦ తాళ ♦ జాల ♦ మేలరా! జాలి లేదా కో ॥తాళ-జాల॥

జగ: —మేల ♦ మేలాకో ♦ బాల ♦ మేల ♦ మేలాకో ♦ బాలిమేలాకో ॥మే॥

గుణ: —చూడనోనొకో-బళిర! ♦ చూడనోనొకో ♦ వేడిన చెలిని ♦ గూడ ని యొకి ♦ మీదను ♦ రేడుజగములందున ♦ బాడినోనొకో ॥బళిర-చూ॥

జగ: —మోసమయె గా-రాణి ♦ మోసమయ్యెగా ♦ గాసిపెట్ట నెంచె దవు ♦ భాసురాంగి! లంపకుండు ♦ నీస్వామినను ॥గాక-మో॥

గుణ: —సుగుణవర్యా! నెమ దిని బాగ నాలోచించి చేసిన పనియేసుమా?

జగ: —కరియానా! నేన .. లంపను. తోలుత సౌందర్యమునకు పలచి యనకలం బశ్చాత్తాపపడువారెందరుకేదు?

గుణ: —భూరమణా! నావిచారమును బాలిందోలగల నీవీకతినవాక్కులచేతోలి నిలు గులకసు దోషుగా నా యలుగుకిల్లుకోల్లలం ద్రోయుచుంటివి

యదుకులకాంభోజి రాగము: రూపక తాళము

మానినీనవమదనా!-యా ♦ నూనసారుని ♦ గ్లాసిని దీర్పుము ॥మా॥

కన్నులు ♦ గలిగినందులకు ♦ గాంచవలసి [illegible] గ్యము నీ

గాత్రమును ♦ గాంచి ♦ [illegible] ॥మా॥

కాయము ♦ గలిగినంద [illegible] కసిగ [illegible] సచ్చి

కంతుని బలు ♦ పంత [illegible] సర్పంచి [illegible] చితి ॥మా॥

జగ:—వామాక్షీ! నామనోదుఃఖమారయక నన్నిట్టియుత్కృష్టమైనకోరికఁ దీర్పు మనుచుంటివి. నీకోరినప్రియుఁడు దొరకమిఁ బ్రాణపరిత్యాగమొనర్ప నిశ్చయిం చిన నీవంత యెంతయో నాప్రియుఁడు కానఁబడమిఁ గల్గుదుఃఖము నాకునంత యేగదా? అయ్యో! నాకన్న నీకింకను సౌఖ్యమే. ఏలయన నీవంతఃపురోద్యా నవనంబుల సంచరించుచు నిష్టపదార్థంబులనారగించుచు చీనిచీనాంబరంబులఁ గట్టి మెలఁగుచుంటివి. నీకుఁ బ్రియుఁడు దొరకఁడను చింతయేకాని నావలెఁ బ్రాణమిత్రుఁడెడఁబాసి కనఁబడఁడను వంతలేదు. మఱియు నేఁ దిరుగరాని దే శంబులు తిరిగి పొందరాని కష్టంబుల నొందుచుంటిని.

గుణ:—కష్టములకెడమగునుపాయములనే కదా నేనుడివితి. ఔరా! సిరిరామో కాల్తన్నువాని నిన్నొక్కనిఁ గంటిని [తనలో] ఈతఁడేనెన్నియన్న వినకుండె. ఇఁకవీనిఁ గెలువనుపాయమేది! (ఆలోచించి) నేనిసుమంతకఠినముగ సంభాషింతు నప్పటికైన వీనిపట్టువీడకుండునా [ప్రకాశముగా]

హిందూస్థానీతోడి రాగము: రూపక తాళము

కరఁగకుండెనా? క్రూరా! నీ యెద ॥క॥

ఆరయుము ♦ నారిని నన్ ♦ మార ♦ క్రూరు ♦ బారిఁ జేర్పక ॥క॥

అన్న! నీయెదక్రూరచిత్తా! ♦ యెన్న వజ్రమో లోహమొ కా

కున్న చోఁ ♦ గన్నీరునించు ♦ నన్ను జూచి జాలి గొనవు ॥క॥

నీతులు నీటను గల్పనా ♦ ఖ్యాతి మంటఁబెట్టి కాల్పనా ♦ నాతియు

స్సురన్న నేరా! ♦ పాతకంబు కాదటరా! ॥క॥

జగ:—[తలపంకించుచు] మగువా! యిది నీకుఁ దగదు అని యాలోచించును]

గుణ:—కాతరతను ♦ నాతి వీడెదె ♦ చేతఁగానివానివలె ♦ కూతలఁగూ

సెద వేరా! ♦ కైతవమును వీడవేరా ॥క॥

జగ:—(తనలో కట్టా! నేనేమిసేయుదు

గుణ:—వేయి ...న్న నిన్నువిడచుటసున్న. రమ్మకౌఁగిలిమ్మ [అని మీదికరుగును]

జగ:—[చేయి యడ్డుపెట్టి తప్పుకొనుచు

ము[illegible] రాగము: [illegible] శజా ఏక తాళము

తాళు ♦ తాళు [illegible] రా [illegible] నీకు ♦ మేలొకో

గుణ:—చాలు ♦ చా[illegible] తు[illegible] వేలఁ బోకుమింకఁ

దాళఁ ♦ జాల [illegible] ♦ మే [illegible] వేమిరా

సుకుమారమారశరీరా! నీమూర్ఖతనింకను వదలకుంటివా నిన్ను పట్టి బంధించి యాయినఁ జనెదను.

జగ:—[లోలోన] అయ్యయ్యో! యీపె గట్టిపట్టుపట్టినదే! కానిమ్ము రాజాధిరాజ్ఞనై రత్నపీఠికననుష్ఠించి యిడుములకెడమై నాజీవితేశుఁగను గొను నుపాయము లనొనర్తు. [ప్రకాశముగా] ఒప్పులకుప్పా! నేఁ జెప్పినట్లెల్లపనులకీ వొప్పుకొన్నచో నీకోరిక నెరవేర్తు. లేద నేనిట్టుల నే నామిత్రు నెమకుచుఁ బోదు

గుణ:—[సంతోషవదనారవిందయై] ప్రియా! మీయాజ్ఞలకెల్ల బద్ధురాలనే. నేనెట్టి కృత్యమైనను శిరసావహింతు. నాముద్దుచెల్లింపుము [కౌఁగిలింపఁ బోవును]

జగ:—ఆఁగుము గుణవతీ! యింత వేగిరపాటేల? నావచనంబులన్నియు వినుము

చం॥ వనరుహనేత్రరో! వినుము ♦ పట్టితి నొక్క వ్రతంబు నార్నెలల్
జనినయనంతరంబదియుఁ ♦ జక్కన నేగును దానిదీక్షతో
డను నెరవేర్ప నెంచితిని ♦ డంబుగ లట్టిచరిత్రు నాప్తమి
త్రు నుతపవిత్రగాత్రుఁ గన ♦ స్తోత్రమొనర్ప ముగాఁదినంతలోన్

ఆ॥వె॥ ఆరునెలలలోన ♦ నాతఁడు రాకున్న
నపుడు చూచుకొంద ♦ మంతె కాని
కోర్కె తీర్పుమనుచుఁ ♦ గోరిన నీలోనఁ
దీర్పఁ జాల నిపుడె ♦ తెల్పుచుంటి

ఇది నీకు సమ్మతమేనా చెప్పుము

గుణ:—[కొంత యాగి] నీవు చెప్పిన చొప్పుననే వర్తింతునని నేనీవరకె యంటి

జగ:—మఱియొకమాట. ఈపట్టణముబయలున నొక సత్రము గట్టించి దానిగోడలపై నలుదిక్కుల నేనొసఁగు చిత్తరువుల నిర్మింప నొక చిత్రకారకు నియోగించి దానిఁగని దుఃఖించువారిని, దూషణ భూషణము లొనర్చువారిని, బట్టి నాకొప్పగించునట్లు కొందరుభటులనచ్చోనిల్ప మీప్రె డతో నుగ్గడింపుము

గుణ:—ఈరాష్ట్రిమంతయుఁ బాలింప మీయ నము[illegible] కానుండ వేరె వారి వీరిఁ గోరనేల? మీ యిష్టప్రకా[illegible]డదు

జగ:—అట్లొనర్చిన ప్రత్యేం[illegible] ంపనవసరముండదు ప్రస్తుతము నేరాజ్యభారము[illegible]స నిన[illegible] గ్రహింపని సంగతియు నెల్లరకు నెఱింగింపుము

గుణ:—చి మట్లనే యొనర్తు. తడవేల? యంతఃపురమునకరుగుదమురండు.
జగ:—చెలీ మార్గమును జూపుము. నడువుము [ఇరువురు నిష్క్రమించుచున్నారు. తెరపడును.]

షష్ఠాంకము: ద్వితీయరంగము.

[స్థలము: ఊరవెలుపలిసత్రము. ఇరువురు సేవకులు మాటలాడియుందురు]

మొ:—ఏమిరా! మననూతనప్రభువు గుణవతీదేవిగారియెడ నిష్ఠురదృష్టిగానైననుండడేమి?

రెం:—సరిలే. ఇష్టగోష్ఠిగానున్నంత మాత్రమున నేమగు. మనోరథమీడేరినా యేమి? ఇంకను నుపేక్షించుచునేయుండె. అదేమిరో కాని యాతని చరిత్ర మెల్లరకు సంశయముగానే యుండె.

మొ:—కారణమేమి?

రెం:—ఏమో రాజైనవానికి సత్రమేమి? యుండ్రై నీయుందర స్త్రీప్రేమేమి? యీకట్టడి యేమి! ఇవి యన్నియుం జూచినన్—

మొ:—సరి సరిరా! యింతమాత్రమునకేనా! ఈకాంచనాంగినింగాంచినంగాని యా క్షితిపతి రాఁడనుకొని యీ పన్నుగడ పన్నెనేమో?

రెం:—ఓరీ! పిచ్చివాఁడా! నీవింకను జవదారివే యుంటివిరా! కొంచెము ఆలోచించుము? అ పులనాకలములుతిని మను జవదారులైనను మనగుణవతీదేవిగారి నొక్కకంట క్షణమాత్రమగపడినఁ జాలును దహోభాగ్యులరై యాపాదసేవసేయని చ్ఛగింతురే? అటువంటిది యీ రాజు—

మొ:—ఉండుముండుమేదియో ధ్వనియయ్యెడిని.

[ప్రవేశము: ధనపాలుఁడు]

హిందూస్థానీతోడి రాగము: రూపక తాళము.

ఏరీతిసైరింతునె ♦ వ్వారిని వేఁడుదును
మారసుఖము దీర్చు ♦ నారి యహా! ♦ పాఱిపోయె ॥నేరీ॥
ఆదరింపనిటు రాఁగదే ♦ వేదనలు బాపఁగదే
పాదచారుఁడనై యెన్నా ♦ ళ్ళీదనోర్తు దుఃఖాంబుధి ॥నేరీ॥
అప్పగిదిని వ్రతమ [illegible] ♦ నొప్పులకు [illegible] నునన్ని
య [illegible] ల మునిం? వే [illegible] తి ॥నేరీ॥
చేసికొన్న భార్య [illegible] ♦ [illegible] కొన్న
హీనమైననెంచక [illegible] ॥నేరీ॥

హా! జగన్మోహినీ! నన్నింతవరకుఁ దెచ్చితివి! నమి ంచి నమి ంచి నా గొం తుఁ గోసితివా? బాగుగా బు జెప్పితివి మరలశరమైన నె_శంఁడఁ సితివి. "ధన మూలమిదంజగత్తు" ననుడిపి మ్మగునా ఇష్టమృష్టాన్నము భుజించునాకు గంజినైత ము లేకుండఁ జేసితివి. ఇంతవంతఁ బెట్టినను కాంతా! నాస్వాంతము నీచెంతనుండనే పంతము వహించినది. అయ్యయ్యో! యీతుదబాధకెట్లోర్తును. ఇదిగో నిదియొక స త్రమువలె నున్నది. దీనిఁ జొచ్చి యెవ్వరినైన నడిగి నాయాఁకలిఁ బోకార్చెద.

రెం:—వీఁడెవఁడో భిక్షుకుఁడు వలెనున్నాఁడు

ధన:—[లోనికరుగుచు ద్వారముననున్న జగన్మోహినీప్రతిమనుగని] ఆహాహా! యేమినాభాగ్యము! ఇదిగో నాకబ్బెను నాబిబ్బోకవతిపునఃదర్శనము [అని కౌఁగిలించి రాతిబొమ్మగాఁ దెలిసి "హా" యని మూర్ఛమునుఁగును]

ము:—ఓహోహో! ఇతఁడీప్రతిమఁగని తెలివిదప్పె రమ్మాతని సమీపింతము

ధన:—(లేచి) హా! జగన్మోహినీ! దంతిగమనా! ఇదియేమి? నిర్భాగ్యుఁడనైనను నీపాదసేవకై కొనయూపిరినున్న నాకా భాగ్యము లేకుండఁ జేసితివా!

రెం:—ఏమోయీ! యెవఁడవు నీవు?

ధన:—(వినకయే) నన్ను గూడ నీలోఁ గలుపుకొమ్ము

ము:—ఒరే! వీనికి వెఱ్ఱిపట్టినట్లున్నది. మనరాజునాజ్ఞప్రకారము వీనిఁ గొనిపోవు దము [చెరియొకరెక్క పట్టుకొని తీసికొనిపోవుదురు]

[బల్లిగాఁడు పాడుచుఁ బ్రవేశించును]

హిందూస్థానీతోడి రాగము: ఏక తాళము.

అమ్మా! యెంతపని సేశావె లమ్మిడీ-దొంగిలమ్మిడీ-ఖాసిలమ్మిడీ-నొట్టలమ్మిడీ-నీ యెంతపనిసేశావె లమ్మిడీ

సానిదానాల్లనల్లపిల్లుకొత్తలమ్మిడి-నీ-పిల్లాంగదాటానలమ్మిడీ - నీవింతప న్కు-తీస్కూచ్చావే పదిరా-నీ-పెల్లమన్నా-హొల్లింతా సితగ్గొట్టాక్ లమ్మిడీ-లమ్మిడీ-లమ్మిడీ-లమ్మిడీ ॥యెం॥

లంజా కొక్కేత్తా-ము [illegible] క్కేత్తా- [illegible] సుక్కేత్తా-నీపు- దొ ర్కు-పో-దొర్కు-పో-[illegible] క్కపు లమ్మిడీ ॥అమ్మ॥

అయ్యయ్యయ్యయ్యో [illegible] న్న [illegible] నూ్మయ్యా [అని పల్లు కొఱుకుచు]. లంజా! న[illegible]! శ[illegible] నాకెక్కడదొర్కావే!

నిన్ను తగలెయ్య తిండీగిండీ లేకుండా యెన్నాళ్ళ నుండి తిరుగుతున్నానే. బయ్యం లేకుండా తిరుగుదామంటే యేతోత్తుకొడుకు సూ దొంగోడని తన్నాడో అనాడో౦ కల్నాట్నుం చీపుట్టిలాట్నుంచి తక్కితక్కి నక్కినక్కొత్తే నావొళ్ళంతా కొట్టుకుపోయిందే. దేశాంత్రె౦చిక్కడ కొచ్చానే [సత్రమును గని] యిదిగో యియ్యాల కిక్కడుండి సాయంత్రంవైన తరోత పోవాలిగాని యిప్పుడూళ్లకెళ్తే మనపని మట్టం. [పోయి ప్రతిమఁ గని ఆఁ-ఆఁ-యిద్గో. అమ ! నీయిల్లొల్లకాడుగాను. అమ ! నిన్ను కోసెయ్య! యిక్కడున్నావంటే లంజా యింకదొర్కావ్ లే యిప్పుడె క్కడికెళ్తావ్. నేకనుక్కోలేననే దాకున్నావేంయ్ రా యింకా నన్ను బుట్టిలో పెడ్దామనే నీయెత్తు. నే సూశాలే

[ప్రవేశము: బంట్రోతులు]

మొ:—ఓరీ! వీనినెందుననో కొట్టులో వేయించె

రెం:—అదేమో. కాని మరల మరియొక్కడిక్కడ సి మయ్యె. చూడుము.

మొ:— చూచి] ఓహో! త రగా రమ్మ అని దొం ను సమీపింతురు]

బల్లి:— వారలఁ జూడకయే ఇద్గో లండీ చీల్తా! చంపేత్తా తన్తా యేంయింకా నాద ర పడ్తాయనుకున్నావే నీ యేసాలు అని తన్ని భయమున గుండెలు కొట్టుకొనుచు) అయ్యో! యిదేంయిటిదేంయిటి రాయిలాగుందే [అని పట్టుకొని చూచి] అయ్యబాబో! నేనింకేంయి సెయ్యను! నాపెల్లం రాయయ్ పోయింద్రా దేవ్డా (యేడ్చును)

రెం:—ఓరిది మరియు నాశ్చర ముగా నున్నదే. ఓరీ! నీవెవఁడవు! రమ్మ రమ్మ మారాజుగారి యాజ్ఞయైన .

బల్లి:—అయ్యొ బాబో! నే దొంగ్గాను నేనిక్కడ పడుక్కుందామనొచ్చాను. నన్నొదిలెయ్యండి నాయెన్న నే పోతా

రెం:—ఓరీ నిన్ను విడచుటకు వీలులేదు

బ :—అయ్యో బాబో! నేనేం సెయ్యండే నన్నెందుకు —

రెం :—ఒరే నోరెత్తకరమ్మ [బల్లి:—బాబోయ్ బాబోయ్ యని యేడ్చుచుండఁగనె బలవంతముగ లాగికొని పోదురు]

రాకొమరుల రాక.

హిందూస్థానీ తోడి రాగము: ఏక తాళము.

మొ:—మన్మోంతమాయ జేసి వె♦మదమాతంగయానా!

కమ్మవిల్తుశ♦రమ్ము [illegible] ము♦ [illegible] సి పె [illegible] చితే ॥మ॥

ఎన్నెలాడీ!♦ ఎ [illegible] వే [illegible] వింతుమో ॥మ॥

రెం:—దేశ దేశముల [illegible] క్లేశ [illegible]

మాశక్తోద్ధ-స్థ [illegible] ♦ నా [illegible] గో! ॥దే॥

ఈశరీరం బీశ! నేని దే శరుండనై వీడెదన్ ||దే||

మో:—హా! జగన్మోహినీ! జగన్మోహిని! నీవెంత మాయదానవే! నీవు ద్రికఠ్య [illegible] విపో నా యంగిల దొంగిలితివే నేనెట్లు పురమునకుఁ దిరిగి యరిగెదను! [illegible] యింటనున్న వృ జననీజనకులు స్వర్గస్థులై యుండిరో దుఃఖార్తులై యుండిరో

రం:—పుండరీకాక్షీ ఎండకొండలంబడి కసుగాయలు భక్షించి నేటికీపురంబు నొంటిప్రాణంబునఁ జేరితిమి. నీజాడ యొక్కింత యైనఁ గానరాదు. ఊపిరి యుండునో లేదో యెఱుఁగము.

మో:—తమ్ముఁడా! యిదియొక రాజసత్రమువలెఁ బొడకట్టెడిని. లోనికేగి యింత విశ్రాంతి నొందుదము రమ్ము.

రం:—అగ్రజా! అట్లే యొనర్తము [నడతురు. ప్రవేశము సేవకులు]

మొ|| సే||:—వీనిని జెరసాలయందుంచె

రం|| సే||:—నే వచింపనా దీనికంతయు నేదో కారణము కలదని

మొ|| సే||:—నిజమే. కాని యా వచ్చువారి నాకయుము. ఎవరో భూపాలతన యుల వలెఁ గన్పడుదురు. వీరిరాకకేమి కారణమో

మో:—[సత్రమును సమీపించి] సోదరా! సోదరా! ఇటు చూడుము మిట్టిటు జగ న్మోహిని జగన్మోహిని [అని చూపుచున్నాఁడు]

రం:— ఏమి? జగన్మోహినియా? మన జగన్మోహిని నిజమేనా? [అని తొందర నుఁ బోము నరసి] ఔనన్నా! యీనాతి నీకఁ బోనియ్యఁ గూడదు సుమీ?

మో:—(ఆశ్చర్యమున) ఔరా!

ఉ|| ఎంతటికైనఁ జాలుదువె యింతిరో! మెచ్చఁగ వచ్చు నిన్ను

రం: బళిరా! యెంతటిమా న్యాయశీలవలెనే

నే

బంతసినైతు నాసిఁ గొసి వచ్చిన నినిఁ గూడు దానసం

నెంతయుఁ బల్కె.

మో:— [illegible] ల. కేగఁగ [illegible] ావల్ హరించి యీ

చెంతకుఁ బొజే వ [illegible] !గ

రం:— [illegible] చే దే ది యేటిధర్మమే

మో:—కమ్మఁడా! యీ వగలాడిఁ జూడు మేమియు చేరని దానివలెనే యున్నది. మాయలాడీ! యెంత వంగనాచివే!

ఉ॥ కన్నుల నీరు నించుచు ముఖంబున వెల్లదనంబు తోఁప నా
చిన్నెలవన్నెలాడి తన చేలము పట్టుక జోత సేయుచున్
మిన్నక రెప్ప వాల్పక యె మిన్నున జూపు నిగిడ్చెఁ జూడుమా

రెం:—అన్నగా! మోసపుచ్చుటకు నాత్మఁదలంచెడినే మొయింక నున్

ఈ యేన్నటి మా వివాహ ప్రయత్నంబులెల్లఁ బనికి రావని యెఱుంగదు కాఁబోలు. కళాహీనము ... సఖ్యమున మన మిరువురము వివాహమాడ నెంచితిమని యెఱుఁగఁ జాలదు. మత్తకాశినీ! చాలునిఁక రమ్మ

మో॥ సే॥:— [ఱెంగున నదియంతయు నాలించి] అయ్యా! మీరు తేజంబున నా జగ ... ం పునీతుఁజేయుచు నిలాపాలు బాలురఁ బోడకట్టుచుంటిరే బుద్ధిమంతులయ్యు మి- చిత్రప్రతిమఁ గని మాటలాడఁ జొచ్చితిరేమి?

రెం:—ఏమి? యిది ప్రతిమయా?

మో:—అచేతనమైన బొమ్మయా? జీవయుతంబగు రాజీవాక్షి కాదా?

రెం॥ సే॥:—అయ్యలారా! మేము వేరుగఁ జెప్పనేల పరికించుఁడు ప్రాణంబులున్న పడఁతి కాదు (రాజపుత్రులు "హా" యని మైమరతురు)

మో॥ సే॥:—అయ్యయ్యో! యిది కడు వింతగా నున్నది!

రెం॥ సే॥:—వీరు మూర్ఛ మునిఁగి యున్నారే కాని చనుట యెట్లు?

[రాకుమారులు "హా! కనకాంగీ!" యని మూర్ఛ తేరుదురు]

మో॥ సే॥:—అయ్యా! మీరిట్లు తల్లడిల్లు టుచితము గాదు. ఈ పట్టణప్రభువారికడకు విచ్చేయుఁడు

రాజపుత్రులు:—భటులారా! మేమేల యచ్చోటకు రావలయును. హా! జగన్మోహినీ! నీకెట్టి పాటుప్పతిల్లెనే!


పుత్త్రికంగని త ... డు వారింగానివచ్చి మూయుంగల
... మ ...
నేఁగు ...
[అని ... గుచున్నారు]

[ప్రవేశము: బిట్టిదేలును జయంతుఁడు]

హిందూస్థానీ బేహాగ్ రాగము: రూపక తాళము.

హా! జగన్మోహినీ! ♦ హా! జగన్మోహినీ! ♦ యేఁ జూడఁ గల్గునా
యే జన్మమునన్నైన ♦ నాజాయన్ వే ♦ రేజేసితివే ♦ యో జలజా
సనా!–తిగునా ||హా!||
ఈ వియోగమే ♦ నేవిధి నైనేనో ♦ హా! విధి! నను వే ♦ చావఁగఁ
జేయవే ||హా!

ఆ॥ వె॥ కనులు పచ్చబారెఁ ♦ కడుదగ యుగుచు...
శిరము భారమగుచుఁ ♦ దిరుగుచుండెఁ
గాయమెల్ల మిగుల ♦ కంపమొందు మనుజేశ
గాళ్లు తొట్రుపడెడిఁ ♦ గలువకంటి!



నిలుచుటకైన శక్తిలేదు. హా! యన్నమిన్న! నిన్నీజన్మమునఁ జూచుట లేఁ సున్న!

తే॥గీ॥ అకట! మృగతృష్ణనీటికై ♦ యరుగురీతి
నాకమునకు నిచ్చెన వైచి ♦ ప్రాకురీతి
కలను గను వస్తువులు ♦ గాంచఁ దలఁచురీతి
తిరుగ నిను జూడఁ దలఁచెడి ♦ దీక్ష నాది!

హా! జీవితేశ్వరీ! నాప్రాణము లేక నిలుచునట్లు కాన్పింపవు. శైలవా! అని సోలఁ బడి లేచి] చందనగంధీ! ఏ భవమున నయిన సరే నిన్ను దక్కనే నొరులఁ బాణిగ్రహణమొనర్ప. ఇయ్యవియే నాకడసారి వాక్యములు శ్రద్ధానుబద్ధవై యాలింపుము. అకటా! జీవములు మాత్రమిా బొందిని బోవిడకున్నవి. మిట్టమధ్యాహ్నమగుటచేఁ జిత్రభానుఁడు తేజోవంతుఁడై హనగూర్పున కిరణసంతపగలఁ బఱపుచుండె. ఇయ్యెడనుండఁ జాల. ఈసత్రశాలఁ జొరఁబాఱిన్నున నా యలసటఁ దీర్చుకొందు. [పోవుచు ద్వారమునఁ బ్రతి... గాంచి] హా! జగ... హినీ! జగన్మోహినీ! పోను న్న ప్రాణములు నిలుప నేఁటి... దై... ! ...ఁగిలించి ఊయుఁగా నె ఱిఁగి) ఇది యేమి? లావణ్య... తివ... మూర్ఛపడి లేచి] కల కంఠీ! ఇంతకును దనివితీర... సుధారస... లాలుకై నీపల్కు లాలింప

సోమవనా! ఉడురాజ వదనా! ముద్దులమూటగట్టు నీ వదనవిధుఁడు చంద్రికల వెద చల్లమాని వెలవెల బాఱఁ జొచ్చెనా! చకోరనేత్రా! దివిదిక్కు మొగమై నీయిందిందిరేక్షణల మిషత ము వహించెనా! భాసురాంగీ! అన్నిటికన్న నెక్కుడగు నీచెక్కిలిబింబ ష్ఠములు కళదగ్గి మోటువారి యుండెనా! హా! గంధగజేంద్రయానా! మక్కువమయి నొక్కసారి నిన్నక్కునఁ జేర్చి నీచెక్కిలిబింబోష్ఠములు మిక్కిలిగ ముద్దాడి నినుగలయఁ జనుదెంచువాఁడ. హా! (యని మరల మై మరచిలేచి) నేనా ప్రతిమను నిక్కముగఁ గనుగొంటినా! నమ్మఁ జాల నమ్మఁ జాల మరల చూచెద [అని పరీక్షించి బొమ్మగా నెఱిఁగి] ఇందు కేమందును

[భటుల ప్రవేశము.]

రెం:—అయ్యయ్యో! అన్నె మెఱుఁగక వాడివత్తలై యున్న యీ మన్నుతేని తనయులను జెరసాల నిడియె నే

మో:—అది యటులుండనీ. అటు చూచి నడువుము [అని జయంతుని సమీపింతురు]

జయం:—కం॥ ఏమునికోపంబైనన్

గామిని! నిన్నిట్లు ప్రతిమఁగా మార్చెనొకో!

అట్లొనర్ప నీయందుఁ దప్పిద మేమి? నీగుణగణములు నేఁ గని విని యుండ నా?

ఏమంచిశిల్పి యైనన్


నీమహిమన్ దెలియఁ జేయ సృష్టించెనొకో!

ఏది యెట్లైనను

శా॥ నీచంద్రాస్యము నీదు నీలకచముల్ నీమోవి నీతావి యా
నీచాంచేయకనాసమాయలకలా నీనేత్రముల్ శ్రోత్రముల్
నీచాతుర్యపువాక్కులా సొగసులా నీపిక్కలా పొక్కలే
నాచంద్రార్కముమర్వఁగాఁగలనెయయ్యయ్యో! జగన్మోహినీ!

నిశ్చేష్టుఁడై [illegible] ను]

రెం:—ఆహా! యిది [illegible] వె [illegible] యనను నడపించుక పోదము రమ్ము. అయ్యో! [illegible] చిత్ర [illegible] పడువారిని మాసమ్ముఖమ్మున కుఁ గొనిరండని [illegible] వలభుని [illegible]



జయం:— కింకరులారా! నన్నేల యచ్చోటికిం గొం[illegible] లరై యిమ్మెడనే యంత మొనరింపుఁడు.

మొ:— హరి హరీ! స్వామీ! మేమంత కఠినులము గాము. [illegible] మా కనుల్లంఘ్యమే గదా?

జయం:— జీవచ్ఛవమువోలి యున్న నన్నేమి చేసినను కేయుండు. మీ రెట్లు నడపిన నట్లు నడచెద

రెం:— మహాప్రసాద మీ కెగవునరంచు [అని మువ్వురను గూడుదురు]

[ప్రవేశము: సుబ్బావధాని, వెంకావధాని.]

సుబ్బా:— ఉస్ రామచంద్రా! కాళ్ళకడుబొబ్బలెక్కి యొక్కయడుగైన నిడలేను

వెం:— సుబ్బావధానీ! మన ప్రయత్నములన్నియు నిష్ఫలములు

సుబ్బా:— అయ్యో! మన రాజ్యమిఁక నేన్రూరు చేతఁ జిక్కునో కదా? మనకు జయంతజగన్మోహినీలలో నొక్కరగుపడినను బాగగును

వెం:— ఓరీ మాటలకేమి చీకటిపడి మిన్ను మన్ను గానరాకుండె. ఈ రాత్రి యీ సత్రమున నిదురించి యుదయమున నీపట్టణముఁ గలయఁ దిరుగుదము

సుబ్బా:— ఇఁక మన మొనరింప వలసిన దంతయే [యని లోనికరుగుదురు]

[ప్రవేశము: భటులు

రెం:— ఓరీ! కనుగొంటివా! యీ యార్నెలల నుండి యు సుఖించిన సుఖమంతయు నేఁడగపడుచుండె. అబ్బా! యిసుకపాతరవలె నొక్క నివెంటనొక్కఁడు దెంచెడిని

మొ:— అవునురా! సుఖించి సుఖించి కష్టపడుటకన్న కష్టపడి కష్టపడి సుఖించుట మంచిదనువారు బుద్ధిహీనులా? దాని కేమి మనము కొనిచనిన వారి నెల్లనం గారాగృహమునుంచి యొకడవానిఁ గౌరవింప నేమి కారణము?

రెం:— నే మొదటినుండియు మొత్తుకొనుచునే యుంటి దీనికేదియో హేతువున్నదని హేతువులేనిది తీతువు కూయునా? చీకటియైనది. మనము మన గృహములకేగుదమునడు. ఇఁక మీరు కావలియుండ నవసరములేదని దేవర సెలవైనది గదా [అని నిష్క్రమింతురు. తెర వ్రాలును]

షష్ఠాంకము: తృతీయరంగము.

[స్థలము: రాజాంతః[illegible] జగన్మోహిని[illegible]తుఁడు చేరియొక సింహాసనమున నుందురు. మంత్రి పీఠ[illegible], దొంగ, రాజపుత్రులు, సేవకుఁడు నొక మూల నిల[illegible]

జగ:— [తనలో] మనమ[illegible]

ఉ॥ వల్లభుఁ డంత హీనదశ • వ_్రిల నెట్టులు గాంతునంచు వే
తల్లడ మొందుచున్ బురుష • ధైర్యము వీడను కార్యహాని సం
ధిల్లును—

ఆహా! యింకను కార్యహానియా! యీధీరసాహసపురుషాకారములు వహింపఁ గారణ మీ నా మనోహరు నీక్షింపనే కదా? అట్టి యెదనోర్పు వహింపనేల యని యందువేమో నేఁ దెల్పెద వినుమిన్ని నాళ్ళిడఁ గాసి యుంటివి కాన

సీ సువర్తన సు • నీమణులెల్లగు మెచ్చు నట్లుగా
కల్లడి చేసి యావెనుక • నీని మనంబెఱుఁగన్ బ్రశస్థమా.

[ప్రకాశము] అమాత్యశేఖరా! ఆ పణ్యాజీవుని నైక్యముదలయొసఁగుము
మంత్రి:—దేవరా! రప్పింతు. సేవకా! యా వైశ్యుని తీసికొని రమ్ము
సేవ:—ప్రభునాజ్ఞ [ధనపాలునితో] అయ్యా! యా బోనులోనికి నడువుఁడు
ధన:—హా! యీశ్వరా!

ఉ॥ చెప్పఁగరాని యాపదలు • చెంది కృశించు కృశించి యెట్టులో
యప్పులవార లేడువఁగ • నర్థనిశన్ గనుగప్పి వచ్చినన్
ముప్పులు తప్పవాకట! • ముప్పుల కేమి జనాళిలోనికే
నిప్పగిదిన్ విచారణకు • నీడువఁగాఁ బడినాఁడ నక్కటా!

ఛీ! యివి యన్నియుఁ గామమూలముననే కదా! (బోనిలోని కరిగి నిలుచును)
జగ:—వైశ్యప్రముఖా! నీవా సాలభంజికను గని యేడువనేల?
ధన:—(తనలో) అఃటా! నాగుట్టంతయు నీ పరదేశీయులకు బయల్పుచ్చవలసి వచ్చె. [ప్రకాశముగా] వసుమతీపతీ! మున్నొకనాఁడా సింహాసనమునధిష్ఠించిన (అని జయంతుఁ జూపి) ధరాధ్యక్షుఁ గికురించి మర్మముల నెఱిఁగి యాతని యుంగరముఁ జేఁబట్టి యాతని సతీమణిని నాయవరోధమునకుఁ దెప్పించితి. పి [illegible] [అని యూరకుండును]

డింపుము [illegible] పుము
[illegible] లిన నంగీకరింపక—

జయం:—హా! జగన్మోహినీ! [యని నిట్టూర్పు విడిచి మొగము వ్రేలవైచును]

జగ:—[తనలో] హా! నాథా! నేనెంతకఠినురాలను [ప్రకాశముగా] తరువాత

ధన:—నాకార్నెలలవ్రతముండె. దానిఁ దీర్చి పిదప నీకోర్కి దీర్చెదననియె

జగ:—ఏమి వ్రతమనియెనా? మంత్రీ! యిది నాచరిత్రవలెనున్నదే! సరియే యట్లు వ్రతమనినంతమాత్రమున ససాహాయ్యనై యొంటరిగ నీయింటఁ జిక్కిన యా వాల్గంటి నంటకయే యుంటివా?

ధన:—రామ! రామ! [అని చెవులు మూసికొని మహాప్రభూ! సమీపించిన నేమి శపించునో యని వెఱపంది పిమ్మట నైన ఫలీకృతమనోరథుఁడనౌదుఁ గదా యని సౌధమునఁ బె... చని గ యలు లెక్కిడుచు నుంటి. అంత నా యా రుమాసముల కిఁక ... సములు గడవుఁడ వ్రతసమాప్తికై

ఉ॥ హేమపథా మ... ప్రజల ♦ కీవిగనీవలెనన్న రొక్కమున్
భూములనిం... మెడ ♦ పుస్తెను గూడ వ్యయంబొనర్చి యా
తామరసాక్షి కోరి వి ♦ ధమ్మునఁ గూర్చితి నెంచకుండఁగా
నామది నాపెయు న్వ్రతమొ ♦ నర్చి యొనర్చెను నన్ను నిర్ధనున్

దివసద్వయంబేగ ననంతరము నేనా ధర్మహర్మ్యమునకేగ

చం॥ చిలుక చనంగ మున్నుగల ♦ చెన్ను గఁ ంచిన గూడువోలెఁ జెం
గలువలు లేక శోభ చెడి ♦ కానఁగవచ్చు సరస్సు మాడ్కి వె
న్నెలపతి లేమిఁ జీకటిని ♦ నిండినలోకమురీతి మేడ హా!
చెలువము తగ్గి యుండెఁ బ్రభు ♦ శేఖర! నాదగు కన్నుదోయికిన్

అంత నా యంతరంగంబెరియ నొక్కపెట్టున నేలఁ గూలి ఋణబాధలకో ర్వక య రాత్రిననుఁగుభార్యను గొనబుతనయులను జనపదముపాలు చేసి యీ లీల నరుదేర ప్రతిమ నాకన్నులఁ బడియె. నేనేడ్చితి. ఇంతకు మించి నేనేమియు నేర

మంత్రి:—ఇంతకన్న నీకు నేమి కావలయు!

జగ:—సరే నీవటుతొలఁగుము. సేవకా! దొంగవాని బోనెక్కింపుము

సేవ:—జగత్ప్రభువునాజ్ఞ (దొంగతో) ఓరీ బోనిలోనికి పొమ్ము

[బల్లిగాఁ ...నెక్కి వణఁకుచు ...లచును]

జగ:—ఓరీ యసురస్వరూప... గ్రహముఁ గని యేడ్వ నేల?

బల్లి:—[తనలో] అయ్యబా... ...శముగా] అదేమోగాని మా రాజా! దాన్ని న... ...న్నది.

జగ:—చోరా! నిక్కము వక్కాణింపవేని కఠినదండనమొనరించెదను సుమీ? వేగ ము నీచరితము వినఁ బరవుము [బల్లిగాఁడు మాట్లాడక యూరకుండును]

సేవ:—ప్రభువువారి ప్రశ్నలకు సమాధానమియ్యి. లేద చూడు నిన్నేమి చేసెదనో

బల్లి:—[చేతులు పిసికికొనుచుఁ దనలో] అయ్యో నాయ్నో నాకీఁడెక్కడ దాప రించాడ్రా యెంవులోఁడులాగ [ప్రకాశముగా] మాప్రబో! మనవి సేస్తా నేను కనాడుండి ఆ కోంవటోడిం—కాదండి ఆ కోంవటింటికండి కన్నానికెల్లావండి ఎత్తే అక్కడండి నాకోనిచ్చిక్తగిలిందండి కాలికి. మరిగత్తే దాన్నెక్కాడండి యెక్కితే సైనుంచండి మంచిబాగుందండి ఒకత్తొచ్చి పాడేశా నడండండి. నే నాపలంగా దానొ ్కడివిలోకి మావూర్దగ్గిరికి తీసుకొచ్చానండి

జయం:—హా! ప్రేయ! నేననుకొని వీని వెంబడించి పదలపాలైతివా!

బల్లి:—[తనలో] అయ్యబాబో! యీఁడేడుత్తున్నా ... డు యీఁడు దాని మొగుఁ డేంటి నన్ను సంపేత్తాడ్రా దేంవుఁడా [అని లోలోన నేడ్చును]

జగ:—రాజబిడౌజా! శాంతింపుఁడు శాంతింపుఁడు. [తనలో] అకటా! సమీపము ననుండియు నాసారసాక్షు విచారమునసింప సపర్యలొనర్పక సహింపవలసివచ్చె. మనమా! యుహలా గ్రకాలము తాళిమి వహింపుము [ప్రకాశముగా] పిమ్మట?

బల్లి:—అయ్యా! ఆసైనండి

జంఝూటి రాగము: ఏక తాళము.

ని—కాల్లకు మొక్కుతాను ♦ కల్లు తెచ్చి యిత్తాను ♦ పల్లు తెచ్చి యిత్తాను ♦ పెల్లాడమన్నానండి [అని వికృతముగాఁ బాడ మొదలిడును]

జగ:—ఛీ! మూఢా! నీ యాటపాటలు కట్టిపెట్టి సంగతి నెఱిఁగింపుము

సేవ:—ఓరి విధవా! సరిగాఁ జెప్పరా?

బల్లి:—లేదండి లేదండి బాబూ! సరీగ్గానె సెప్తానండి సరీగ్గానె సెప్తానండి

మంత్రి:—జాగు సేయక తెల్పుము

బల్లి:—[తనలో] అబ్బబ్బా! నాకిల్లంతా యెక్కడ దొరకాడ్రా! [ప్రకాశముగా] బాబూ! యెంతైన సెప్పానండి ల—[అని నోరు మూసుకొని] లచ్చ పెట్టిందేనండి

... నే లేదా?

... ండి ... సిందండి

... ... రతారమున నేకాంతమునఁ జి

... పడతు ... డుచుంటివి

బల్లి:—ఇదిగోనండి మాపరబో! నేనెటువంటోడినైనా సరేనండి సమయంవొచ్చిందంటే అబద్ధాలుమాత్రం ఆడనండి. నాసత్తెప్పెమాటకంగా సెప్తానమ్మండి. అంటే యీలాటి కసీరీలెక్క మంచి పెద్దపెగోళ్లే అబద్ధాలాడ్తారు యీఁడు సరీగ్గాసెప్తాడా అనుకున్నారేమో ఆలాగ్గాదం సెప్పినా మావంటోళ్లే నిజం సెప్తారండి మీ పాదాల్నాచ్చండి

జగ:—ఓరీ! యది యటులుండనిమ్ము నీవా పడతినేల విడచితివి? ఇంతలో విరాగుఁడవైతివా?

బల్లి:—ఏంటండి బాబూ

మంత్రి:—ఇంతలోనసే నీ[illegible]మరెలెనా యని యనుచున్నారు

బల్లి:—సిత్తం సిత్తం బుద్ది[illegible]న్నా అంటారాండి. అయ్యనాయ్నా మంచితెల్సి నోరు గొప్పోరే యె[illegible]క్కల్పడి పాట్లుపడి చాటుచాట్నియ్యన్నీ సేత్తారండి అటువంటిది మాయంటి దున్నపోతులాక్కత్తే దొర్కితే వూరుకుంటారాండి

జగ:—ఓరీ! నీప్రలాపములు చాలించి పిమ్మట నేమి జరగెనో తెల్పుము

జయం:—హా! కనకాంగీ! జగన్మోహినీ! యెన్ని యిడుమల పాలైతివే!

బల్లి:—ఏలానైతేనండి సరే నిన్ను పెల్లాడ్తాన రి—ఆఁ—కాదు కాదండి నీకన్నలమ్మలెందరంటే అయిదుగురన్నానండి. అత్తే యింటికొత్తే ఆల్లంతా నాకోసం దెబ్బలాడి నిన్ను సంపేత్తారేమో నీవింటి కెల్లి సెల్లికొడుకోసం బాగా యేస్కాని నగలెట్టుకొని నీచుట్టల్ని తీస్కురా మనంపిక్కడ పెల్లాడ్దామని తన పేర్సెప్పి నన్ను తోలేసిందండి. తర్వాత నేనూ నాఓల్లూఅంతా యెల్లాంవండి. యెుత్తే సెల్లికూతురేదండి అవతలికి నడిసిందండి. ఆల్లంతా యిక్కడి కొట్టినే మమ్మల్నెచ్చావ్ లంజకొడ్కా అని నన్ను సావఁదన్నారండి. ఇప్పటికీ ఆదెబ్బలు గేపకం వొత్తే యేడొత్తదండి [యేడ్చును]

జగ:—[నవ్వుచు] సరే యనంతరము?

బల్లి:—తర్వాత నేనెమస్కుంటొచ్చానండి యిక్కనె కన్పిచ్చిందండి. నేనేడుస్తున్నానండి ఆల్లట్టుకొన్నారండి. మావుదండం [illegible] నన్నొదిలెయ్యండి

జయం:—నన్ను తొంగి! మంచిర[illegible] బట్టిప్పి

జగ:—సరే నీవిఁక యావలికిఁ [illegible] రా [illegible] నిటు రమ్మనుము

సేవ:—దేవా! చిత్తము. అయ[illegible] కేగె

[రాజ[illegible] కరుగుచు[illegible]

సు:— సం॥ కలయిక లేనిచోఁ గలుగు ♦ కష్టములివ్వియె ముద్దుతమ్ముఁడా

రం:— కలయికయున్న చోఁ బొలుతి ♦ కాంతను నీవుటు మన్నహంపు [illegible]న్

సలుగులు సంభవించుట వి ♦ శేషముగా నిటు వచ్చెలెక్కటుల్

గెలుగునె యగ్రజా! దిగినఁ ♦ గాదొకొ లోతు నెఱుంగ నీనిలన్

కుం:— ఆహజా! నీపలుకుల నిక్కము మున్ముట్టికి నిక్కము.

రం:— సరే యిప్పుడీ సభా లిని సత్యము వెల్లడింపక తప్పదు వశాప్రము.

సు:— పద్మాసనుఁడు ఫాల [illegible] మా [illegible] బంధుల [illegible] ప్రాయఁ దప్పింప నెవ [illegible] రము!

[ఇ [illegible] బోనులోని కదుగుడుగు]

జగ:— [illegible] పుత్రకులారా? [illegible] ప్రతినఁ గని [illegible] లుగు గాఁ గతించెను? వా [illegible] వెల్ల విశదీకరింపుఁడు

సు:— [illegible]! మాతాపితల నాసు సౌశల్యంబులను జెరుప బాట్టిన [illegible] [ప్రకా శముగా] రాజసంగ్రమా! ఒక్కనాఁడు

శా॥ సంతోషాతిశయంబు వెల్లివిరియన్ ♦ శౌర్యంబు స్వాంతంబునం

[illegible] యుట్టిపడంగి నాయుధములం ♦ తేఁ దాల్చి యశ్వాళిపైఁ

గాంతారంబున కేగి క్రూరమృగవ ♦ ర్గంబు న్వధింపంగ; నా

చెంతన్ మజ్జకిఁ గట్టివేసితిమి తే ♦ జీలన్ విహారా ర్థమై

రం:— ఆనంతరము కొంత దవ్వేగి రౌరా ప్రభువరా!

ఉ॥ ముందుగ వేడ్కతోడ నట ♦ భూజపుదట్టపు నీడయందునన్

గందుక క్రీడలం దగిలి ♦ కాలము పుచ్చఁగ నూహసేయఁగా

నందున నేకతంబున సు ♦ రాంగనలన్ హసియించునట్టి యా

మందగజేంద్రయానజగి ♦ మైయొరపుల్లననయె నత్తరిన్

పదఁపడి యాశ్చర్యాంబుధి నోలలాడు మన్మనాక్షంబు సమీపించి తన ప్రాణనాయకువార్తలడుగ

చం॥ వనరుహనేత్ర! [illegible] భుఁడె ♦ వండత [illegible] నేకతంబునన్ నినున్

వనముల వీడి వే [illegible] జేసె నెఱుంగఁ బల్కు [illegible]

న్న నతనిరూ [illegible] ర ♦ [illegible] దిగఁ దెల్పి యాతఁడిం

దునఁ గననై [illegible] నాదు [illegible] పఁగఁజూపఁ రేయానన్

కోరికలీరికలెత్తు మే మాతని బలుతెరఁగులఁ దూలనాడ సహింపనోపక తన మార్గంబు పట్టి సమకట్టుచుండె.

మో:—ఇఁక నిట్టులైనఁ బ్రయోజనమేమని నాయంతరంగముఁ బయల్పెట్టితి

జయం:—హా! రాకాశశాంకవదనా! ఈ రాహుకేతుగ్రహముల పాల్బడితివా!

మో:—అంతనాపె తననాథునామంబు దలంచుచు మూలచ్ఛేదమొందిన లతామతల్లికంబోలి నేల గుభాలునఁ గూల ననుంబెండ్లియాడుమని యీ నాసోదరుఁడు పలుకఁ గంటగించి కలహంబునకుఁ గాలు దువ్వితి. ఆతండును వెనుదీయక సమరంబునకు సన్నద్ధుండయ్యె. ఇట్లు

చం॥ ఇరువుర మొం[illegible] సన్ గదిసి ♦ యీర్ష్యమనంబులనాక్రమింపఁగా
నలుకకొనం[illegible]ు నెడ ♦ నాతి ఘనార్తిమునింగి యేడ్చు మన్
సరగునమము[illegible]ననుఁ ♦ జంపుఁడు మీరలు చావనేల" యం
చెడిముడిఁ బల్కునాపి కల ♦ హంబు విరాకుననుంటిమంతటన్

"మీకేలనున్న చెండిట్లిండు. నేదానినీసేన నాదినెవ్వరు గొనివచ్చినవారిని వరింతు" నన నాకట్టు పుట్టంబ లందుఁ బెట్టి పోమిరువురము బంతి వెంటఁ బోతిమి

కం:—ఉ॥ ఏమిమహాత్వమో యెఱుఁగ ♦ మింతని చెప్పఁగఁజాలమయ్యె వేన్
భూమిపరేణ్య! యా యబల ♦ పుచ్చినకందుక మంతకంతకున్
భూమిని నిల్వకే యెగిరి ♦ పోయెను గుప్పెలు చెట్లు దాటుచున్
మేమును వెంబడించితిమి ♦ మిక్కుటమైన జవంబుతోడుతన్

మాదుగవస్థలా నలువచిలువలకేనియు వివరింపఁదగము కాదు. కట్టా! ఎట్టకేలకా చెండు చేకొని వచ్చుసరికి

ఉ॥ ఆ పికవాంబుజానన యెు ♦ యింద్రి మిత్రాది కసంది నేడి హా!
యేమి మిదగ్రజాంబరములు

మో:—
♦ ఎంతటి మోసము చేసనో యం
చావనికంతయున్ వెదకి ♦ యొంటి కో[illegible]గలేక మేము వా
పోవుచు నెల్లెడం [illegible] [illegible]గ [illegible]టిమిందాసక్
ఆ [illegible]ంగని మమ్ము [illegible] నివచ్చి[illegible] యని తలపోయుచుంటిమి

జగ:—మంత్రివరా! వీరి పల్కు[illegible] [illegible]ములా[illegible]

మంత్రి:—ధీవరా! సత్యము వెల్లడించిరనియే యనుకొనెద

జగ:—[జయంతునితో] రాజవరా! ఆయబలనడవడి విచారణీయమే కదా? ఏల యన వీరు సౌందర్యాభినవమోహననవవయస్కులు కాని వికతాకారులు కారు. ఏమి? తిరస్కారాభిప్రాయము వీరియెడఁ జూపుచుంటివి

జయం:—గుణమణీ! ఏకతంబుననో నీసుధారసాంచితవాక్యధారాపాతంబునఁ దరంగములవలె తరలి తరలి పొరలి పొరలి యంతరంగంబు వెలువడు దుఃఖంబింత యుపశమించి యొక్కింత పలుకాడ నవకాశంబు వొడమె. ఆహా!

ఉ॥ నాసుకృతంపు కల్పకము ♦ నావెలిప్రాణమ్ము నానిధానమా
నాసుగుణంపుమోహలత ♦ నాసతి నా[illegible]ంపులేమయా
వాసియు వన్నెయుందఱుగ ♦ వర్తిల్లు[illegible]వి రాజు సత్తవా
రాసులు క్రిందు మీఁదయిన ♦ రాష్ట్ర[illegible]న్నయు నేటమున్గినట్

జగ:—[తనలో] అయ్యో! నాపతి యెంతదృఢచిత్తానురాగుఁడై పరితపించుచుండె. [ప్రకాశముగా] నరనాథా! మీవిచారమునకుఁ గల కారణముఁగరుణాయత్తచిత్తులరై యీసభాస్థలి వెల్లడింతురా? ఆ మగువ మీకేమగు

జయం:—హా! నాదౌర్భాగ్యమా నేనేమని వినిపింతు [ప్రకాశముగా] శతపత్రనేత్రా! యా పవిత్రచరిత్ర నాకళత్రమే!

జగ:—ఆపె మీవల్లభయా! ఇచ్చమై మీరామెను మగుడ గ్రహింతురా?

జయం:—[ఆత్రమున లేచి] ఏమి? వెండి గ్రహింతురా యనియా? ఇంతకన్నా? ఓ సౌందర్యరాశీ!

ఉ॥ చూపుము వేగ నాయబల ♦ సోయగ మీదుష్కృతంపుదృష్టికిన్
బాపుము నామనోవ్యథను ♦ బాలశశాంకుని బోలు ఫాలముం
జూపి కృపానిధీ! కరుణ ♦ జూపుము నాయెడఁ బ్రాణదాతవీ
వే పెఱవారలాప్తులిఁక ♦ నెవ్వరు నాకిల నీవె నెచ్చెలీ!

ఇంకను జాగేల? యీమాటేల? నీయంతరంగంబేల జాలి వహింపదు? నన్ను నీకరుణాకటాక్షవీక్షణంబుఁ బరమమిత్రుగా నేల చూడకుంటివి? నాకాదివ్యసుందరవిగ్రహమును గనుబరపుమ[illegible]

జగ:—భూపవతంసమా! [illegible]వె న[illegible] [illegible]నడిగితిఁ గాక వేరుతలంపునఁ గాదు. నాతప్పుక్షమి[illegible] న్ను[illegible]తు

జయం:—అయ్యయ్యో! [illegible]న్మోహినీ! [illegible]!

శా॥ బాలా కౌఁగిటఁ దన్నిసత్వరమునా ♦ ప్రాణంబు రక్షింతువో
ఆలాపంబున మారబాణములన ♦ న్నంతంబు నొందింతువో
ఆలోకింపుము నీదెఖారము క్షణం ♦ బై సంగటా నిల్వనే
లోలాక్షీ! యమరాజతేజముఖి! కో ♦ ల్పోదే జగన్మోహినీ!
హా! [యని వివశుఁడగును]

జగ:— తొందరపడి] అయ్యయ్యో! యింకేమని యోర్తును! దుర్భరము! దుర్భరము! మంత్రీ ! యే నొక్క మనమటు వోచు [అని లోనికరిగి స్వరూపమునఁ దత్తరి లుచుఁ బయిగిడివచ్చి ... బడి]

శా॥ హా నామో[illegible] ప హారమణ హా ♦ హా స్వామనోనాయకా
హా నాభాగ్య[illegible] గుణాకరప్రియా ♦ హా మానసంరక్షకా
హా నానిక్కపుదైవమా వసుధనా హా ప్రాణేశా యేర్పికై
యా నాతిఁ గతినాత్మరాలిఁ గనే ల ♦ మ్మాకంట నొక్కింతహా
(సభవారెల్లరు నివ్వెరపోదురు. ధనపాలుఁడు, రాజపుత్రులు "ఆహా! ముఖము గనియు మాటుధ్వని వినియు గుర్తింపనేరమైతిమి" యందురు)

బల్లి:—[తనలో] అమ్మ! అమ్మ! అదే యిదిరో! నాయెన్నా!

జయం:—[లేచి జగన్మోహినిం జూచి] ఇది యేమిది యేమి నా —

జగ:— తే॥గీ॥ జీవితేశ! బహిప్రాణ ♦ మా! వగను మి
గులఁ బరితపించి కడగండ్లఁ ♦ గుందఁ జేసి
న కలుషమతి జగన్మోహి ♦ ని కరుణాత్మ
మ్రొక్కుచున్నది పదపద్మ ♦ ములకుఁ బ్రోవు (చరణముల వ్రాలును)

జయం:— హా! సతీమణీ! యెన్నాళ్ళకుఁ జూడఁ గల్గితిని [అని లేవనెత్తి కౌఁగిలించి ముద్దిడి యానందబాష్పములు విడుచుచు]

ఉ॥ మారపిశాచమావహిల ♦ మంకుతనంబున నంట వైశ్యుఁడుగ్
గ్రూరమృగోరగావళ్ళి [illegible] కుఁ సదన [illegible] యొప్పు కానలోఁ
జోరుఁడు రాజపుత్రుఁ[illegible] ము [illegible] డు వాక్కులాడఁగా
నారయనట్టి ఘోరక[illegible] డ మ[illegible]డ మందగామినీ!

ఉ॥ నీదరినిల్చి నానవిడి ♦ నీదువిచారఘనాళిచేత సం
ఛాదితమై కనుంగొనెడు ♦ సజ్జనదృష్టులకెక్కుడైన యా
హ్లాదమొసంగు కాంతిగము ♦ లన్బడఁ బాసిన మోముసోము శా
తోదరి! చూచువాఁడనెటు ♦ లో యిఁకనెట్టులు పల్కరింతునో

జగ:—ప్రాణేశా! యిట్లనఁ జెల్లునా! వెక్కలిక్కట్లనొందినను మగుడ మిమ్ముఁజూడఁ గల్గు భాగ్యమబ్బెనంతయే చాలును పలుపలుకులేల? మంత్రివరా! మనగుణవతీదేవి నిటురా వర్తమానమంపుము.

మంత్రి:—సేవకా? ఇట జాగిసేసి [illegible] చిత్రమొల్ల నెతిఁగించి [illegible] రాకొమరితనీ సభకుఁ దోడ్తెమ్ము [సే [illegible] "చిత్తము" అని చనును]

జగ:—ప్రాణప్రియా! నామనవి నొక్కటివినంగి [illegible] పురుషాకారంబున నేనీయూరియుద్యానవనంబు జొరనీపట్టణరాజేంద్రుని పుత్రీలలామనన్ను "నన్ను బరిణయమాడుము"ని నిర్బంధించె. నేనట్లు లె నీమనోరథము నార్నెల కీడేర్తునని మాకువల్కి రాజ్యపరిపాలనాధురీణనైతి. కావున నాసత్యము గాపాడ నా గమణిని మీరు చేఁ దీయవలయు

జయం:—కోమలాంగీ! నీమాట జవదాట కాని యీ యెమ్మెలాడి నెమ్మనం బెటులుండునో

జగ:—నాథా. యీ తరుణి మనంబెఱుఁగకుండ వర్తింతుమా?

గుణ:—[వింత పడుచుఁ బ్రవేశించి

ఉ॥ మాసములారునిండె నను ♦ మన్నన నేలెడినంచు నెంచుచే
రాసనశింపఁ జేసి జను ♦ లక్కజమొందిరి పితాను చెందఁగా
భాసురగాత్రియయ్యెనఁట ♦ పల్కులు నమ్మఁగవచ్చునే యెటులో
భాసురగాత్రియయ్యెడిని ♦ బ [illegible] మేలెకు రాజమరాళి హా!

అని జయంతుని విలోకించి) అయ్యో! నూతనసుందరాకారుఁడెవ్వఁడో యుండెనే [అని సిగ్గుచే [illegible] నకేఁగుచున్నది]

జగ:—[గుణవతికడకేగి] [illegible] సోన మాని [illegible] నవ్వుగాని నీపీనులఁ బోనిమ్ము. నాసంగతినంతయు [illegible] మూలమున [illegible] దివర వినియుందువు. నీ నామనస్తాపములఁ జల్లార్ప సమ [illegible] నాప్రి [illegible] ను ప్రాణసఖుఁడును నితఁడే. నాయం

డనుండదనాత్మఁ దలఁతువేని దీనిఁ బరిణయమాడుము నాకవాంఛయుఁ బ్రేమయక్కసెల్లెండ్ర
వలె నాయెడ నీ దీనినుపచారములొనర్చుచుందును

గుణ:—[తలవంచి బొటనవ్రేలు నేల వ్రాయును]

జగ:—సోదరీ! ప్రత్యుత్తరమియ్య వేకనుకూలము కాదా?

గుణ:—(మెల్లన) నేను నీకు స్వాధీననైతి నీయిచ్చవచ్చినట్లొనర్పుము

జగ:—అట్లయిన నా సత్యవచోభంగము నాసించి నీకొరకిందాక నెరవేర్తు నిటు
రమ్ము. (చేఁ బట్టి కొనివచ్చి జయంతుని [illegible] మున నా సెహాస్తమిడి) ప్రాణేశా!
నన్నువలె నాయను[illegible] సోదరిని బా[illegible] గాతమని నా ప్రార్థన

మంత్రి:—వహ్వా పురుష[illegible]! మీవలన నే[illegible] రాజ్యరమయు రాజపుత్రీలలా
మయు సనాథలైరి. [illegible] సంతసము!

జగ:—మనోహరా! భవ[illegible]మహీశునకు ద్రోహాచింతనమొనరఁ గావించినను
సర్కారులు మీకు శిక్షాపాత్రులు

జయం:—దేవీ! కాముకపీడితులై నీయెడ హాని చే నెంచినను గొండొక విధమున నీప
వ్యాజీవుని బాధనుండి తప్పించిన యీ చోరుఁడను బరులెఱుఁగకుండఁ బురుషా
కారమున గూటుపడ వస్త్రిసహాయభూతులైన యీ రాకొమరులును నీకు మేలె
యొనర్చిరి. వీరలకు మనోవేదనలొనఁ గూర్చి గృధ్రకాకోలములు నీరని కీకా
రణ్యభూములఁ దిరుగాడించిన శాస్తియే చాలు. ఇఁకనీ వర్తకునేమి చేయవల
యునో నాకుఁ దోఁపమిఁ గష్టసమితిఁ బొకార్చిన నీకే విడనయ్యె.

ధన:—హా! యీశ్వరా! "వినాశకాలే విపరీతబుద్ధిః" యనునట్లు

మ॥ ధనధాన్యంబులు నేనకానవళియు సౌ♦ధంబుల్ నశించెంగదా
జనులన్ బంధువులన్ సతీసుతుల ల♦జ్జన్ వీడవయ్యెంగదా
ఘనులౌ సజ్జనులీసడింప సభలోఁ♦గాన్పింపనయ్యెంగదా
చెనటిన్ మూర్ఖుఁడ నాదియొక్క బ్రదుకే♦ఛీ చచ్చుటే మేలగున్

కటకటా! ఇంతింతనరాని వంతలమునుంగఁ జేసి, కీర్తిసమయించి, జనాపవా
దంబునకులోఁ బరచి, రౌరవాదినరకకూపంబులంబ[illegible]ద్రోసి క్షుద్రజన్మంబొడఁగూ
ర్చు పరసతీసంగమాపేక్షకన్న నెక్కుడైన నురికి ప్రా[illegible]లు వోనాడు టుచితము
పరమసుఖము.

జగ:—ప్రియవల్లభా! ధనధాన్యాదుల[illegible]ల్పుచ్చి పరస్త్రీ[illegible]పజీవిగాఁ జేసిన దం
డనయే వీనికిఁ జాలునని నాతలం[illegible] మఱియు [illegible] చెతి నున్న వారనెల్లర

బోవిడిచి వీని నొక్కని దండించు జేల? భగవత్పరముగ వీనిని విడిచిపెట్టుదము. మీయూహయేమి?

జయం:—అయ్యారే! తే॥గీ॥దుస్సహంపుకష్టంబులఁ ద్రోసిపుచ్చి
యున్న ఖలులు చేఁజిక్కిన నుగ్రదండ
నమొనరింపకే విడతురు నగవుతోడ
మదవతుల హృదయము లెంత మృదువుగార

నెచ్చెలీ! నీయిష్టమెట్లో య... యొనరింపుము

జగ:—ఓ వైశ్య చోరరాసూ ... ...కమైన బ... ...లిగి యుండుఁడు. సేవ
కా! యక్కడనున్న యంగీలను రాచబిడ్డకిచ్చి య...

సేవ:—అయ్యా! అట్లనే [వొంగ, రామానుజ... ...ఁడు, నిష్క్రమింతురు]

ధన:— పోవుచు]

మ॥ ధనమున్గోరక మానసన్దొలగకే ధాత్రిం బ్రవర్తిల్లు చ
క్కనినాతిన్ జనకన్ దలంచియిటులిక్కట్లన్ గమన్ జెందితిన్

ఓ వేశ్యాప్రియులారా! విటపురుషులారా!

ఘనకాంక్షన్ దమమానముందొలగి కై దండిచ్చెడుంగోతులన్
బనిగాఁ గూడెదు మీరాయవ లనిఁకన్ బాటింప శక్యంబొకో

అయ్యో! నేనింతయుఁ జెప్పుటయే కాని

ఉ॥ నాయము తంపువాక ములు నాటనెలంజగ హంబులెంతయున్
రోయుఁ - నుబ్రన్నవ నల రోగములన్ బ పోక ధర్మమున్
బాయక ధర్మపత్నులను బాముల ముంపక యుండుఁడన్న హా!
హేయము నెక్కుకుక్కలకు నేగతి నేయి రుచించునారయన్

హిందూస్థానీశీల్వా రాగము: ఏక తాళము.

ఇఁకఁజాలుఁ జాలుఁ జాలుఁ జాలుఁ దెలసెను జాలు
పరనారిఁ గోరువా... ...డెడిపాట్లిఁక ॥జాలు॥
సతియు మ తనుఁ మతి గలి గి తనిని
సతి పతు లతి వెత తతి మునుఁగఁ బనిచి ॥జాలు॥

[ని పాడుచు ని(ష్క్ర)మింతురు)

సేవ:—[ప్రవేశించి] భూపాలచంద్రమా! పాంచాలదేశపుబ్రాహ్మణులిద్దరు యిరువురు లోనికిరాఁ దమసెలవునపేక్షించి యున్నారు.

జయం:—ఏమి! పాంచాలమునుండియా? సేవకా? వారినతిత్వరితముగ లోనికిఁ దోడ్కొని రమ్ము [సేవకుఁడు పోవును]

జగ:—ప్రాణనాయకా! మన పాంచాలమునుండియా ఆహా! యేటికో నాదక్షిణ నేత్రము చలించుచుండె.

[ప్రవేశము: సుబ్బావధాని, వెంకావధాని]

జయం:—భూమీసురుల [illegible] వందన[illegible]రకు క్షేమంబె

బ్రాహ్మణులు:—ఆఁ [illegible]మి మా[illegible]జయంతజగన్మోహినీలేనా! దీర్ఘాయురస్తు. (అని [illegible]గురొప్పడుచు) ఆహాహా! సతీపతులారా! యెన్నాళ్ళకీ పాపి నేత్రంబుల[illegible] జూడఁ గంటిమి!

జగ:—ద్విజన్ములారా! నమస్కారములు నాజనకునకు క్షేమంబే?

సుబ్బా:—దీర్ఘసుమంగలీభవ తల్లీ జగన్మోహినీ (అని వెనుదుఃఖమున)

ఉ॥ ఏమి వచింతుమమ్మ! పలు • కేదియుఁ జెప్పఁగ నోరురాదు హా!

జగ:—(యులుంగురాల్పడ) అయ్యయ్యో! మీరిట్లేల తల్లడిల్లెదరు!

ఓ మహనీయులార! మన • మోర్పు వహింపకయుండఁ జెల్పరే

సుబ్బా:—ఛీ! యీపాడునోటిని నేనేమని వచింతును (అని యూరకుండును)

జయం:—ఊరకుంటిరేల! ఓ బ్రాహ్మణోత్తములారా!

మామకస్వాంతరంగునకు • మంగళమే వచియింపుఁడయ్య!

వెం:—(తనలో)ఎట్లైటో యీవార్తవీరి చెవినిడవలె. [ప్రకాశముగా] ఓ జయంత మహారాజా! ఓ జగన్మోహినీ! యేమి తెల్పుమంటరు

యీ

భామినిని, నిన్ను, పుత్రిమణి, • భూజనులన్ మము—వీడె—

జగ:— హా! పితా! (అని నేలఁగూలి మూర్ఛవోవును)

గుణ:—అక్కా! శాంతిల్లుము శాంతిల్లుము [illegible] అని చేతులఁ బొదవును]

జయం:—[నిర్ఘాతపడి] శ్రీహరీ! మామగారు స్వర్గస్థులైరా హా! శశురా!

వెం:—ధారుణీవరా! మామగారొక్కరేకారు మిము పుట్టినదా ప్రేమంబునఁ బెంచిన సుబు యనాతనితోడఁ జనె

జయం:—అయో ! మంత్రిసత్తముండునగినా! హా! స్వర్ణాదత్నాకరులారా!

ఉ॥ కోపము చూపఁబోరు గుణ ♦ కోవిదులార్యులు మెచ్చ నెప్పుడున్
శాపము చెంతఁబోరు గరు ♦ వం బెదనుంచరు కార్యహాని, చూ
పోపమి, మాయ, మచ్చరము, కు ♦ యుక్తు లెఱుంగరు మిమ్ముఁబీడి మే
మేపగిదిన్ జరించి భరి ♦ యింతుము దుఃఖదవానలంబు హా!

వెం:—సారసశోణిశాలాక్షా! యూరడిల్లుఁ డూరడిల్లుఁడు

జగ:—[మూర్ఛ తేరి]

చం॥ నను విడనాడ వెన్నఁడు [illegible] మునరిసున నే [illegible]ము లేగియుంటివో
తనయ యటంచుఁ [illegible] ♦ తం [illegible] ఁడెటు పిల్వకుంటివో
యనయము సౌఖ్య మిచ్చితివి ♦ యం[illegible] ఁడెటు దుఃఖ పెట్టెదో
యనుఁగుకొమార్తె నిట్లు జన ♦ కా దివిసే [illegible]ములందుచున్ గటా!

సీ॥ అమ్మ! రమ్మంచు న ♦ న్నాదరమ్మునఁ జీరి
పంచభక్ష్యములన్ను ♦ వార లెవరు?
కూతురా! యంచు నన్ ♦ గోమరారఁగాఁ బిల్చి
కోరుకోర్కులఁ దీర్చు ♦ వార లెవరు?
కన్నతల్లీ! యంచు ♦ నన్ను డగ్గరఁ జేర్చి
పరగ నీతులు చెప్పు ♦ వార లెవరు?
చిన్నబిడ్డా! యంచు ♦ శిరము మూర్కొని పాట
పాడుమని యనుగు ♦ వార లె రు?

తే॥ ॥ కష్టములు వేయి పడుచు నన్ ♦ గనులఁ గాంచి
వానినెల్లను మరచి నా ♦ ప్రాపు సుఖము
భాగ ము సమస్తమీవె యగా ♦ వార లెవరు?
తండ్రి నీవునన్ వీడిన ♦ ధరణి నింక

సీ॥ జనుము గటా! తొలి [illegible] చనిపోవనించుక
యెంచక ప్రేమించి ♦ పెంచె నెవరు
సౌఖ్యంబులఁ దోడ్పఁగూర్చు ♦ వగ్తి భావనించుక

యెంచక ప్రేమించి ♦ పెంచె నెవరు
సవతితల్లి యదేమి ♦ సల్పునో నన్నని
మారుపెండిలి యాడ ♦ మానె నెవరు
తల్లికొఱంత రవం ♦ తయు నాకు లేకుండ
మించు ప్రేమంబునఁ ♦ బెంచె నెవరు

తే॥గీ॥ చింత యావంత నాచెంతఁ ♦ [illegible]
7గాంచి యతుల[illegible]మ [illegible]దెవ్వ
రట్టి నాకూర్మి [illegible] ♦ [illegible]
రల కనులఁ జూ[illegible]నఁ ♦ గలుగు వాఁడె

[illegible]:—అక్కా! జననీజనకులకై మన మిరువుర [illegible] నోమె నోచితిమి. వి చారించినఁ గార మేమి! సర్వము నీవె యందు నీ సారసాక్షుచారుపాదార విందములకు సప ర్యలొనర్చుచుందము

[illegible]:—ఔనమ్మా జగన్మోహినీ! హరిపురగమునకరిగిన జననున్నకై ♦ నీవహోరాత్ర ములడలి బడలిన రవంతయుఁ గార్యములేదు

[illegible]:—భూపతిలకా! మీవంతనంతయు నంతమొందించి మూడుమాసములనుండియు ననాథయైయున్న మీపాంచాలమును, మీమామగారిఁ బొఱఁదోలి యాక్రమముగా నాక్రమించి తమ్ముఁగష్టమ్ముల ముంపనోర్వక జనులెల్లరా జనవిభుని జముని నిల యమున కనిపి మారాజును మాకనుగ్రహమునని డరే యనుచునడుగుచు వచ్చిన సింధుప్రజలఁ గరుణించి సింధుదేశమును, మిమ్మె పట్టమ్ము గట్టుకొమ్మని ప్రా ం చెదునీ నేపాళప్రజలవాక్యానుసారముగనీ నేపాళమ్మును బ్రజానురంజన గ నేల మీకనకసింహాసనారూఢలౌటకు మిమ్ము వేగిరింప వలసి వచ్చె. లెండు. “శుభస్యశీఘ్రము ”ని వేగిరము కదలి రండు

:—మండలేశ్వరా! ఈ మహనీయులతలంపట్లు పట్టాభిషిక్తులరు గండు. మా కనులపండువిండు. మీదుఃఖమును మరవుండు

చంద్రమతీహరిశ్చంద్రులు సిలుగులు
చెందరే గాధేయు ♦ చేతనడవి
భూపుత్రిరాముఁడు ♦ మునుఁగరే దుఃఖానఁ

గైక సంపదఁ గారు ♦ కాననముల
నలదమయంతులు ♦ నలుగులు నడలేదె
కలిపన్ను గడలచేఁ ♦ గాననముల
ధర్మరాజాదులు ♦ ద్రౌపది ధార్తరా
ష్ట్రు లు పంపఁ బడలేదె ♦ శోకమడవి
తే॥గీ॥ మఱియు ద్వేషానల ... తాంగి ♦ సురుచి పంప
నంగదలఁ బాల ... ♦ రంగ ... డు
ధ్రువుఁడు ... కా ♦ ... రథ!
మున్ను నిను ... లియున్న ... వారు.
తల్లీ జగన్మోహినీ ... ర్ధిజనకల్పవ ! నీవును విచారింపఁ బనిలేదు
సీ॥ చందనగంధిరో! ♦ చందనమరుగఁ దీ
య తావి నల్లడ ♦ లలము కోనునె
నారీశిరోరత్న ♦ మా! రత్నముల్ సానఁ
బట్టక యున్నచోఁ ♦ బ్రజ్వరిలునె
కనకగాత్రి ! గభీర ♦ ఖనుల దిగకయె పూ
జితపుసువర్ణము ♦ జిక్కునొక్కొ
లావణ్యవతి! దుఃఖ ♦ లవణోదధి ♦ మునుంగ
కే కీర్తిముక్తలు ♦ జేకురునె య
తే॥గీ॥ నుచుఁ దలంచియే ధాత నీ ♦ నుదుట వాసె
సిలుగులను బహుమని నిను ♦ కలువకంటి!
యంతియే కాని యీ కాని ♦ వంతలిడుట
తులువత ... నఁ గాదని ♦ తలఁతు మదిని
మఱియు నో యువతీరత్నములారా!
మ॥ మఁనుముల్లోకములందు ధర్మము ముద ♦ మ్మున్నిల్పి పాలించి
ర్తినజేయుండయినట్టి విష్ణువునవ ♦ ష్ణా దగన్చోఁలుసాం

పున రాజిల్లెడు పీనిఁ జేరి సతమా ♦ భూదేవిశ్రీ దేవి కీ
ర్తిని నీ భూపతిపాదపద్మములు భ ♦ క్తిన్ ముక్తికై కొల్వ్వకే
మానవాధీశా! మానవతీమణులారా! ఇఁక మీకుఁ గావలసినదెద్ది

జయం:—విశారదా!

సీ॥ భూపాలవరులిఁక ♦ భూమిని సుఖానఁ
బడి చింతిలక యుండు ♦ వారుగాత

గుణ:—కల కాలు మెల్లరుఁ ♦ దలిదండ్రులను గల్గి
...తలే... ♦ వారుగాత

జగ:—తెగవలుత... తివ... గల్గి
...సౌఖ్యముల... ♦ వారుగాత


జయం:—క్షోణిపా... రా ♦ ష్ట ము... గల్గి సొం
పారఁగాఁ బ్రజసు... ♦ వారుగాత

గుణ:—తే॥గీ॥ ఈతిబాధల కెడమం... ♦ యింపునింపు
పైరుపంటలతో ధర ♦ వరలు గాత

జగ:— సత్యసౌచాదిసద్గుణ ♦ సమితితో ...
బ్రజలు వసుధఁ బ వర్ధిల్లు ♦ వారుగాత

మంత్రి, బ్రాహ్మణులు.— తథా! [అని చింతురు.]

గద్యము. ఇది శ్రీమత్ స ...స సహస్రపత్రమిత్రప్రఖ్యాప్రఖ్యా సమాన
శ్రీ రామకరుణాకటాక్షవీక్షణసాహాయ్యలబ్ధకవితాధారేయ
సుకవివిధేయ పైడిపాలగోత్రోద్భవ పామర్తాన్వయా
బ్ధిప్రదీపాబ్ధినవనీత వీరస్వామ్యాఖ్యతనూభవ
రంగమాంబాగర్భశుక్తిముక్తాఫల బుచ్చినా
...ప్రణీతంబైన శ్రీసంగీత జగన్మో
హినీనామనాటకంబు నందు
షష్ఠాంకము స...ప్తము.



సదయాంతరంగులారా!

ఇందునచ్చటచ్చట సవరింపవలసిన యచ్చుతప్పుల నెల్ల నొప్పులుగ మార్చి యింకను నరసున్న లోపములు మున్నగాఁ గలవాని నెల్ల నాటకసమాజికుల కంతగా నాటంకములుగఁ జేయవనెడి తలఁపునన ట్లేయుంచినాఁడ. ఇయ్యవి రెండవ కూర్పున దిద్దువాఁడనని యిందునఁ దెలియఁజేయుచున్నాఁడ. కార్యావసరంబులం బట్టి యిట్లొనర్చిన నా యీ తప్పులను దప్పులఁగా గణియింపకుందురు గాక.

తప్పొప్పుల పట్టిక.

పుట	పంక్తి	[illegible]	ఒప్పు
2	8	[నా[illegible]	[నూరకుండును]
6	10	కొ[illegible]	కొంద
24	12	ఛీ[illegible]	చీ
27	18	తలఁప[illegible]న్న	తలఁపనున్న
25	22	కాంచును కాంచును	గాంచును గాం
		కాంతు	చును గాంతు
28	4	ద్రోటుడు	ద్రోటుపడు
30	19	బుణ్యు నెంచెదన్	సన్నుతించెదన్
50	20	తగునో	దగును
56	8	వచించి	వంచించి
56	9	,,	,,
6	16	యిందువృదన	యిందువదన
8	24	తాటిపండు	తాళఫలము
61	8	నాథ	సఖుఁడ
	20	ఛీఛీ	చీచీ
	10	న్న[illegible]	న్న న్నా
120	22	హిందూస్థానీఫీల్వా	హిందూస్థానీముఖారి

చాలు చాలు నుసి యిసు నే ♦ సందియము నొందిగ పలుకుదంచుము

నటి:—ఛీ! ఛీ!

మేలమాడుటకు సస్బల ది ♦ మాన్న దొంగు మానది వల

సూత్ర:—మేలమాడుటకును గాను ♦ నాలత నిన్ను టకుం బిలచుటా

నటి:—పిలసన్ను టకుం బిలచితివ [illegible]

సూత్ర:—తాళితాళు దెల్పెదనో దాను

నటి:—జాలమేల తెల్పుము వేగ దా

సూత్ర:—బాల నేల తెల్పెద నిదిగో [అని సందస్మితముఖ నాగరితో నాడు]

నటి:—[భ్రుకుటిఘటితముఖముఁ బరికించి] [illegible] నా కెఱుఁగింపక

మెలుమేలు తెల నెవ్వాలుతె నినాడు ♦ మేలమాడుటకుఁ బిలచితివని

[అని ముఖము త్రిప్పుకొని పోవుచుండును]

సూత్ర:—చెలీ! త్వరపడకుము [అని చెంగుపట్టి పట్టును]

నటి:—ఊఁ చాలును మీ సరసము నన్ను విడువుఁడు [అని చెంగును విడిపించుకొనఁ బోవును]

సూత్ర:—ప్రియసఖీ! ఇంత తొందర పాటేల?

మేలి నాటకము నాడఁ దలఁచి ♦ మేలతనిన్ను టకుఁ బిలచితి

నటి:—[చిరునగవున] ఈ వాక్యము తొలుత నే వచింపరాదా?

సూత్ర:—ప్రమదామణీ! మీ యాడువారి యోర్పెంతియో చూతమనియిట్లొనరించితి.

నటి:—అవునవును ప్రత్యక్షప్రమాణమైకనఁబడు మీ పురుషు తాళిమి యెఱుఁగుట మా స్త్రీ జాతికిమ నెఱుంగనెంచితిరి కాఁబోలు?

సూత్ర:—నటీ! నీవింతకు నెఱజాణవు గదా? నీవచించిన తెఱంగున నీసఖ్యలోపము వహింపమియే నీసహాయమపేక్షించితి.

నటి:—ఓర్పుగల్గిన మగవారికి మా మగనాలి తోడేల?

సూత్ర:—మాటలకేమిలే కర్తవ్యమాలోచింపుము

నటి:—కర్తవ్యమేమి?

సూత్ర:— అప్పుడే మరచితివా? కాదు కాదు నాచే మఱల చెప్పింపఁదలఁచితివి కాఁబోలు, అయినఁ దప్పేమి మఱల తెల్పెద వీనులొగ్గి వినుము, నేఁడీ